RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



21 జూన్ 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:19

## అభివృద్ధికి కొత్త నిర్వచనం తెలంగాణ

### సామాజిక న్యాయం పునాదిపై ఆర్థిక అభివృద్ధి.. కాంగ్రెస్ సిద్ధాంతం

### పెట్టుబడులకు సరైన వేదిక హైదరాబాద్

### అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




ఆర్థిక అభివృద్ధి తో పాటు మానవీయ కోణాన్ని జోడిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ఓ కొత్త నిర్వచనాన్ని రచిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాదులోని "ప్త్రవ షవర్అఖ, ఎఅఅంజుఖుఎవ లో అసోచామ్ సదరన్ జూ= ఒంబర్ఖుఅఖుఎఅశ్రీఈఎ కౌన్సిల్ సదస్సు, అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక, పర్యావరణ బాధ్యత లతో కూడిన తెలంగాణను నిర్మించేందుకు యావత్ క్యాబినెట్ కట్టుబడి పని చేస్తుంది అన్నారు. మనం ఇప్పుడు అపార వనరులు ఉన్నా కానీ అసమానతలు ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నాం అన్నారు. ' ' ట్రికిల్ డౌన్' ఆర్థిక వ్యవస్థలు పనిచేయలేవని స్పష్టం అయ్యింది, ఇప్పుడు కేవలం ' లిఫ్ట్ ఆల్' అందరినీ అభివృద్ధి చేయాలన్నది అనివార్యం అన్నారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం పునాదిపై నిలవాలని కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఆసిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తుంది అన్నారు. పారిశ్రామికవేత్తల చర్యలు దానం కోసం కాకుండా బాధ్యత కోసం కావాలి, మీ పని ప్రశంసల కోసం కాదు సామాజిక మార్పు కోసం అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మనందరి ప్రయత్నం సంస్థల నిర్మాణం కోసం మాత్రమే కాకుండా సమాజాల శ్రేయస్సు కోసం కూడా పనిచేయాలని డిప్యూటీ సీఎం ఉద్బోధించారు. కార్పొరేట్ సంస్థలు %జూ=% (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు ఖర్చు చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక ఈ సందర్భంగా భట్టి అన్నారు. ఈ రాష్ట్రంలో మీరు అనుకున్న లక్ష్యాలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే కాదు, ప్రతి పైసాను పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో %జూ=% నిధులు ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం అనువైన ప్రాంతం అన్నారు. ఇక్కడ అనుకూలమైన అందరికీ సరిపోయే వాతావరణం, భాషా సమస్య లేదు, శాంతిభద్రతలు, తక్కువ





ధరకు పుష్కలంగా లభించే మానవ వనరులు, అన్నిటికీ మించి ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఇక్కడ ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని రాష్ట్రాలతో కాదు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతుంది అన్నారు. హెల్త్, ఫార్మా, ఐటీ, ఫుడ్ గ్రైన్స్ వంటి రంగాల్లో తెలంగాణ ది తిరుగులేని ప్రస్థానం అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో పేద విద్యార్థులకు విద్యను అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఒక్కో పాఠశాలను 25 ఎకరాల క్యాంపస్లో, ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం అన్నారు. మొదటి దశలో నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున 100 పాఠశాలలు మంజూరు చేసాం అన్నారు. స్కూల్స్ నిర్మించడం కాదు వాటిని నిర్వహించడమే సమస్య అని ఓ మిత్రుడు సూచించారు. ఈ నేపథ్యంలో నిర్వాణ కోసం కార్పొరేట్ కంపెనీలను సంప్రదించగా గొప్ప స్పందన కనిపించింది ఆ పాఠశాలలన్నిటిని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని కార్పొరేట్ కంపెనీలు 15 రోజుల వ్యవధిలోనే హామీ ఇవ్వడం గమనార్హం అన్నారు. గతంలో నిర్మించిన 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నాం, ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చాయని డిప్యూటీ సీఎం తెలిపారు. జూ= అంటే లాభాల్లో రెండు శాతం ప్రజాహిత కార్యక్రమాలకు కేటాయించడానికి చట్టపరమైన బాధ్యతగా చూస్తాం, కానీ నేను ఒక భిన్నమైన దృష్టి కొనాన్ని సమావేశానికి హాజరైన వారితో పంచుకోవాలని కోరుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజాన్ని పరిగణలోకి తీసుకోని అభివృద్ధి సరైనది కాదు, ప్రయోజనం లేని లాభం శూన్యమే అన్నారు. సుస్థిరత అనేది పర్యావరణానికి మాత్రమే పరిమితం కాదు అది మానవ గౌరవాన్ని కూడా కలిగి ఉండాలన్నారు, అభివృద్ధి ఫలితాలు కేవలం కార్పొరేట్ ఆఫీసులకే పరిమితం కాకూడదు అవి ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు, ఇబ్బందుల్లో ఉన్న రైతులకు, అంతరించిపోతున్న గ్రామీణ కళాకారులకు చేరాలి అన్నారు. ఉపాధి కల్పించే పరిశ్రమలను మేము ప్రభుత్వానికి విరాళాలు ఇచ్చే సంస్థలు గా కాకుండా భాగస్వాములుగా చూస్తున్నాం అన్నారు. పల్లెల్లో యువతకు గ్రీన్ స్కిల్ స్ లో శిక్షణ, మహిళా సంఘాలకు కేవలం నిధులు మాత్రమే కాకుండా యంత్రాలు, శిక్షణ, మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని ఒకేసారి నిధులు కేటాయించడం కాదు దీర్ఘకాలిక అభివృద్ధికి మార్గదర్శకులుగా మారుద్దాం అని డిప్యూటీ సీఎం అన్నారు. మీరు పని చేసే ప్రాంతాల్లో ప్రజల జీవన అనుభవాలను తెలుసుకోవాలని, స్థానిక ప్రజా సంస్థలతో కలిసి పని చేయాలని సూచించారు. నిర్మించిన భవనాలు పాతవి అవుతాయి కానీ ప్రజల నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వం వంటి అంశాలు నిరంతరం ప్రభావాన్ని చూపుతాయి అన్నారు. ప్రతి జూ= పథకం ప్రజలు తమ కాళ్ళ మీద నిలబడేలా చేయాలి, చేతులు చాచేలా కాదు, స్వరాజ్య స్ఫూర్తితో స్వయం విశ్వాసంతో నడవాలి అని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, నిర్వాహకులు సురేష్ చుక్కపల్లి, బారుల్ ఇస్లాం, అభిషేక రంజన్, కృష్ణ ఏదుల తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నికాళ్ల దగ్గర పెడతారా..

## మేము హృదయంలో ఉంచుకుంటాం..

## లాలుకు మోడీ కౌంటర్



పాట్నా, జూన్ 20, న్యూస్ పల్స్) మరో ఆరు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న బీహార్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోకస్ పెంచారు. సివాన్‌లో భారీ సభకు హాజరయ్యారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పాట్నా-గోరఖ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి తరపున ప్రచారం చేస్తున్నారు మోదీ. ఈ సభకు బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పాల్గొన్నారు. దాదాపు రూ. 10 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమిపై నిప్పులు చెరిగారు ప్రధాని నరేంద్ర మోదీ. హస్తం పార్టీ , లాంతర్ పార్టీ కలిసి బీహార్‌లో అధికారం లోకి వచ్చి రాష్ట్రాన్ని మరోసారి సర్వనాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఆర్జేడీ అంబేద్కర్‌ను అవమానించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కలిసి బీహార్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని మండిపడ్డారు. ఆర్జేడీ , కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ ఫోటోను తమ కాళ్ల దగ్గర పెట్టుకున్నారని, కాని అంబేద్కర్ తన హృదయంలో ఉన్నారని అన్నారు. వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు ఈ వేదిక నుంచి పునాది రాయి వేశామని ప్రధాని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులన్నీ బీహార్‌ను ఉజ్వల భవిష్యత్తు వైపు తీసుకెళ్తాయన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రతి సమాజ జీవితాన్ని సులభతరం చేస్తాయి. అలాగే, పేదరికాన్ని తగ్గించవచ్చని, ప్రపంచ బ్యాంకు కూడా భారతదేశానికి అభిమానిగా మారిందని ప్రధాని అన్నారు. వైరల్ అవుతున్న ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ చిత్రంపై ప్రధాని మోదీ తొలిసారిగా స్పందించారు. ఆర్జేడీ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను తన పాదాల వద్ద ఉంచుకుంటుందని ఆయన అన్నారు. మోదీ ఆయనను తన హృదయంలో ఉంచుకుంటారని అన్నారు. బాబాసాహెబ్ అవమానాన్ని బీహార్ సహించదన్నారు. "నేను నిన్ననే విదేశాల నుండి తిరిగి వచ్చాను. ఈ పర్యటన సందర్భంగా చాలా మంది నాయకులతో మాట్లాడాను, అందరు నాయకులు భారతదేశ అభివృద్ధిని చూసి చాలా ఆకట్టుకున్నారు. భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారుతుందని వారు చూస్తున్నారు. ఇందులో బీహార్ చాలా పెద్ద పాత్ర పోషించబోతోంది" అని ప్రధానమంత్రి అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలను లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోదీ ఘాటు విమర్శలు చేశారు. చెయ్యి, లాంతరు వ్యక్తులు కలిసి బీహార్ గౌరవాన్ని దెబ్బతీశారని ప్రధాని అన్నారు. ఈ వ్యక్తులు కలిసి దోపిడీకి పాల్పడ్డారని, పేదరికం బీహార్ దురదృష్టకరంగా మారిందని అన్నారు. అనేక సవాళ్లను అధిగమించిన తర్వాత, సీఎం నితీష్ నాయకత్వంలో బీహార్‌ను తిరిగి అభివృద్ధి బాటలోకి తీసుకువచ్చామని అన్నారు. "బీహార్ ప్రజలకు విశ్వాసం కలిగించడానికి వచ్చాను, మేము చాలా చేసి ఉండవచ్చు, చేస్తున్నాము, చేస్తూనే ఉంటాము, కానీ దీని తర్వాత మౌనంగా ఉండే వ్యక్తి మోదీ కాదు. బీహార్ కోసం ఇంకా చాలా చేయాలి. గత 10 సంవత్సరాలలో, బీహార్‌లో 55 వేల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు నిర్మించడం జరిగింది. 1.5 కోట్లకు పైగా ఇళ్లకు విద్యుత్ సరఫరాతోపాటు 1.5 కోట్ల మందికి నీటి కనెక్షన్ ఇవ్వడం జరిగింది" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. "మన దేశం గరీబీ హఠావో నినాదాలను చాలాసార్లు విన్నదని ప్రధానమంత్రి అన్నారు. కానీ మీరు మాకు అవకాశం ఇచ్చినప్పుడు, పేదరికాన్ని కూడా తగ్గించవచ్చని ఎన్డీఏ ప్రభుత్వం చూపించింది. గత దశాబ్దంలో, రికార్డు స్థాయిలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికాన్ని ఓడించారు. ప్రపంచ బ్యాంకు వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు భారతదేశం సాధించిన ఈ గొప్ప విజయాన్ని ప్రశంసిస్తున్నాయి. కాంగ్రెస్-ఆర్జేడీ పాలనలో, పేదలకు ఇళ్ళు రాలేదు.

చికిత్స లేదు, విద్య లేదు, విద్యుత్ లేదు, గ్యాస్ కనెక్షన్ లేదు, ఉద్యోగం లేదు. పేదరిక నిర్మూలన కలను వారికి చూపించడం ద్వారా, వారి స్వంత కుటుంబాలు లక్షాధికారులు అయ్యాయి" అని ప్రధాని మోదీ అన్నారు. ఇప్పటివరకు 4 కోట్ల మందికి శాశ్వత గృహాలు లభించాయని ప్రధాని అన్నారు. సివాన్‌లో 1 లక్ష మందికి పైగా శాశ్వత గృహాలు లభించాయని అన్నారు. మా ప్రభుత్వం ఉచిత రేషన్, విద్యుత్, నీటి సౌకర్యాలను కూడా అందిస్తోందని తెలిపారు. ఆర్జేడీ-కాంగ్రెస్ చర్యలు బీహార్ వ్యతిరేకమని ప్రధాని అన్నారు. ఈ వ్యక్తులు అభివృద్ధి గురించి మాట్లాడినప్పుడల్లా, దుకాణాలు పరిశ్రమలు మూసివేయటం ప్రజలు చూస్తారు, అందుకే వారు బీహార్ యువత హృదయాల్లో ఎప్పటికీ స్థానం సంపాదించుకోలేరన్నారు. "మేము సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని అంటాము, కానీ లాంతర్లు ఉన్నవారు పరివార్ కా సాథ్, పరివార్ కా వికాస్ అని అంటారు " అని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు

## ఏడెకరాల వరకు రైతుభరోసా నిధులు జమ - మంత్రి తుమ్మల

### - మరో ౯౦౫.౮౯ కోట్లు విడుదల



తొమ్మిది రోజుల్లో వానాకాలం రైతుభరోసా సహాయానికి పూర్తి నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా 5 వ రోజు 7 ఎకరాల వరకు రైతుభరోసా నిధులను విడుదల చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం మరో 905.89 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసామని, దీని ద్వారా 2.64 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని మంత్రి పేర్కొన్నారు. కేవలం 5 రోజుల లోనే 7310.59 కోట్లు విడుదల చేసామని, ఇప్పటివరకు 65.12 లక్షల మంది రైతులు రైతు భరోసా సహాయాన్ని అందుకున్నారని అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన రైతులకు కూడా రైతుభరోసా సహాయని అందచేస్తామని ఈ సందర్భముగా మంత్రి తెలిపారు.

## వ్యవసాయరంగంలో ఏఐ సాంకేతికత వాడుకొనే దిశగా తెలంగాణ ప్రభుత్వం

### రోజువారి సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల

### ఈ రోజు మరో రెండు సంస్థలతో చర్చలు

### సాగులో ఉన్న భూమి, పంటల వారి విస్తీర్ణం

### ముందుగానే పంట చీడల గుర్తింపు

### ౧-నివారణలో ఏఐ పరిజానాన్ని వాడుకొనే యోచనలో ప్రభుత్వం

వ్యవసాయ రంగంలో ఏఐ సాంకేతికతను వాడుకునే దిశలో భాగంగా వివిధ ఏఐ సంస్థల ప్రతినిధులతో గత రెండు, మూడు రోజులుగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమి, సీజన్ల వారిగా పంటల విస్తీర్ణము, పంట చీడ పీడల గుర్తింపులో మనుషుల వాడకాన్ని తగ్గించి ఏఐ సాంకేతికత వాడాలని రాష్ట్ర ప్రభుత్వము కృత నిశ్చయముతో ఉన్నదని, తద్వారా రైతాంగానికి సత్వర సేవలందించడానికి అవకాశాలు ఏర్పడుతాయని భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ దిశగా ప%౫

## జీవో 49 ను కొమరంభీం ట్కెగర్ కారిడర్‌ను రద్దు చేయాలి సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని

శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లా పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. ట్కెగర్ కారిడర్ పేరుతో ఆదివాసీలు సాగుచేస్తున్న భూముల నుండి, వారు నివసిస్తున్న ప్రాంతాలనుండి దూరం చేసి కార్పొరేట్ కంపెనీలకు అడవులను కట్టబెట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 49 జీవోను తీసుకొచ్చింది. దీన్ని తక్షణమే రద్దు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం షెడ్యూల్ ప్రాంతాల్లోని షెడ్యూల్ హక్కులను కాలరాసి అటవీ ఖనిజా సంపదలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తున్నదని తమ్మినేని పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలోని 4 లక్షల ఎకరాలను ఆదానికి అప్పజెప్పింది. అటవీ ప్రాంతంలోని ఆదివాసీలను అక్కడి నుండి వెళ్లగొట్టి ట్కెగర్ కారిడర్‌ల పేరుతో భూములను తీసుకొంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు వస్తే, కేవలం 4 లక్షల ఎకరాలకు మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిచ్చింది. మిగిలిన 8 లక్షల ఎకరాల సాగు భూమికి కూడా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పింది. సంవత్సరం దాటినా హామీ అమలు చేయలేదు. పైగా పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయించి, కేసులు పెడుతున్నది. తక్షణమే ఇలాంటి దుర్మార్గాలను విడనాడి, మిగిలినవారికి కూడా పోడు హక్కు పత్రాలివ్వాలని, వారిపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సౌకర్యాలు లేవు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, ల్యాబ్ టెక్నీషన్, నర్సుల పోస్టులను భర్తీ చేయాలనీ తమ్మినేని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పి.ఆశయ్య, ఉడుత రవీందర్, పూసం సచిన్, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కుంరం భీం జిల్లాల కార్యదర్శి కె రాజన్న, మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, నిర్మల్ జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ, నాలుగు జిల్లాల పార్టీ కార్యకర్తలు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాబలం

21 జూన్ 2025 శనివారం


## కులగణనతో కొత్త ప్రయాణం

మార్చి 1, 2027 నుండి జరిగే జనగణనతోపాటు కులగణన చేపట్టేందుకు కేంద్రం అంగీకరించింది. భారతదేశంలో కులగణన చేపట్టాలని చాలా కాలంనుండి, వివిధ వర్గాలనుండి బిసి సంఘాల డిమాండు వస్తున్నప్పటికీ కేంద్రం ఎస్‌సి, ఎస్‌టి వరకు మాత్రమే జనగణనలో చేర్చటం జరిగింది. ఇప్పుడు ఎత్తులు పైఎత్తులతో నిర్ణయాలు తీసుకోవటం రాజకీయాల్లో సహజం. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. హిందూ సమాజ ఏకీకరణకు, హిందూ సంస్కృతిపై ఆధారపడే జాతీయవాదానికి కులభావాలు, మమకారాలు అడ్డంకిగా ఉన్నాయన్నది సంఘ్ పరివార్ సైద్ధాంతిక అవగాహనగా ఇప్పటివరకు చలామణి అయింది. అందుకే కాంగ్రెస్ వైపు నుండి కులగణనకు సంబంధించి ఎన్ని సవాళ్లు ఎదురైనా బిజెపి నుంచి గాని, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి గాని తమ విధానం ఇది అంటూ స్పష్టమైన ప్రకటనలు రాలేదు. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ బిజెపి వైపు నుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ లోక్‌సభలోని వ్యతిరేకించారంటూ విమర్శలు కురిపించారు. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరా గాంధీయే తొక్కిపెట్టారని ఆరోపణలు ఎక్కుపెట్టారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సమయ, సందర్భాలను బట్టి అలాంటి ప్రకటనలు చేయలేదని చెప్పలేం. 2011లో జనగణనతోపాటు కులగణన చేస్తామని ఆనాడు కాంగ్రెస్ ప్రకటించి, ఆ తర్వాత సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామని చెప్పి, కులగణనను పక్కకు పెట్టింది. ఒకప్పటి విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలుచుకుని నాలుగేళ్ల నుంచి కాంగ్రెసు పార్టీ కార్యాచరణ అంతా దాని చుట్టూనే తిప్పుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా ఆధిక్యతను సాధించకుండా చేయడంలో కాంగ్రెస్ ప్రచారం బాగానే తోడ్పడింది. మోడీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రచారానికి ఉధృతిని ఉరవడిని తీసుకొచ్చారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశామని, దాన్ని మోడీ విమర్శించలేరని రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు చెప్పారు. ఒక రకంగా ఇప్పుడు అదే నిజమైంది. అయితే కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రం భవిష్యత్తులో రాజకీయంగా మళ్ళీ ఇబ్బంది పెట్టకుండా దీన్ని ఒడుపుగా అందుకొని తనకు ఉపకరించే రీతిలో ప్రయోగించుకోవటానికి బిజెపి సిద్ధమైంది. దీంతో ఎంతవరకు సఫలం అవుతుందో ఇప్పుడే చెప్పలేం. కానీ కులగణనపై కాంగ్రెస్ అనుకున్నంత స్థాయిలో రాజకీయంగా మరింత విజృంభించకుండా బిజెపి పావులు కదిపిందని అర్థం.

వ్యూహ ప్రతివ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ కుల జనాభాను ఎలా సేకరిస్తారు అన్న దానిపైనే భవిష్యత్తు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కులంతోపాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావాల్సి వస్తుంది. కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. అందుకోసం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతున్నది. నిజానికి కాంగ్రెసుతోపాటు ప్రాంతీయ పార్టీలు కూడా అదే డిమాండ్‌ను ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. తెలంగాణలో చేపట్టిన కులగణనతో బిజెపి వర్గాలలో ప్రకంపనలు మొదలైనవి. 2027 మార్చి 1వ తేదీనుంచి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అంతర్భాగంగా కులాలవారీగా జనాభా గణాంకాలు కూడా సేకరించాలని నిర్ణయించడం దేశంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈసారి రెండు దశల్లో జనగణన నిర్వహిస్తున్నారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేసింది. జూన్ 16 న గజిట్ విడుదల చేస్తున్నట్టు పేర్కొంది. భారతదేశంలో జనాభా లెక్కలను మొదటిసారిగా బ్రిటిష్ కాలంలో 1872లో చేపట్టడం జరిగింది. ఆ తర్వాత 1881 నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి దేశజనాభాను లెక్కించడం జరుగుతున్నది. మన దేశంలో జనాభా పెరుగుదల రేటు ఏకరీతిగా కనపడదు. 1901 నుండి 1921 మధ్య కాలంలో జనాభా వార్షిక పెరుగుదల రేటు కేవలం 0.2 శాతం మాత్రం ఉండగా, 1921- 51 మధ్యకాలంలో 1.2 శాతానికి పెరగడం జరిగింది. ఇక 1951- 81 కాలంలో 2.3 శాతంగా ఉన్న వార్షిక పెరుగుదల రేటు వల్ల 32 కోట్ల జనాభా అదనంగా పెరిగింది. 1951లో 36 కోట్ల ఉన్న దేశజనాభా 2001 నాటికి 102 కోట్లకు పెరగడాన్ని బట్టి మన దేశంలో 1.9 శాతం ఉన్నది. అయితే 1981 నుండి మాత్రం జనాభా పెరుగుదల రేటు తగ్గుతూ వస్తుండడం ఒక రకంగా శుభపరిణామమే.

కానీ, అధిక జనాభా కలిగి ఉన్న మధ్య భారత రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల సమస్య తీవ్రతను గ్రహించాలి. 2021లో జనగణన నిర్వహించాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత జనగణన జరుగుతున్నది. ఈసారి జరిగే జనగణనకు విశేషమైన ప్రాధాన్యం ఉంది. కులాల జనాభా లెక్కలు కూడా సేకరించబోతున్నారు. కులగణన కోసం ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కులసంఘాలు కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచారు. ఇప్పటికే బీహార్, తెలంగాణలో రాష్ట్రప్రభుత్వాలు సొంతంగా కులగణన నిర్వహించాయి. దీంతో దేశమంతటా ఈ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్లు ఊపందుకున్నాయి. కులగణన వివరాల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని మేధావులు, నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కులగణనకు ఆమోదం తెలిపింది. కులగణన సేకరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదా: తెలంగాణలో 134 కులాలు బిసి లిస్టులో ఉన్నాయి. కానీ కేంద్ర ఒబిసి లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి. సెన్సెస్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతున్నది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతున్నది. కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. సమగ్రంగా పారదర్శక విధానాలతో కులగణన చేపట్టాలి. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో ముఖ్యంగా విద్య, ఆరోగ్యాలలో ఘన స్థానాన్ని మెరుగుపరచుకోవచ్చు.

## ఐదు పోలవరం ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలి

**ఈ నెల 25న ప్రధాని ప్రగతి ఎజెండా సమావేశంలో దీనిపై చర్చించాలి**

**ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి తేవాలి**

**పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలి**

**పోలవరం స్పిల్ వే సామర్థ్యం పెంపుతో భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదం**

**పోలవరం ముంపుపై రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**






హైదరాబాద్ : పోలవరం ప్రాజెక్టు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన ఐదు ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రగతి ఎజెండా పేరిట ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించబోయే సమావేశంలో ఈ అంశంపై చర్చించాలని సూచించారు. పోలవరం ముంపుపై, ఏపీలో కలిపిన భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలన్న అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... ఏపీలో కలిపిన గ్రామాల్లోని పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య వివక్షకు గురవుతూ ఏ ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్నారని వివరించారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని, లేదంటే ఏ ఒక్క ఏడాదిలో కూడా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందని తెలిపారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాముడి భూమి వెయ్యి ఎకరాలు ఉందని, వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకి పోయింది... దేవుడేమో తెలంగాణలో ఉన్నాడు అని తెలిపారు. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్త సర్వే నిర్వహించాలని సూచించారు. ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందని గుర్తు చేశారు. 2014లో ప్రధాని మోదీ మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలో లో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్ ను ఆమోదించి అన్యాయం చేశారని విమర్శించారు. ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారని, లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీ అప్పజెప్పారని మండిపడ్డారు. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని ఆరోపించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో తాము గళమెత్తామని, బీఆర్ఎస్ పార్టీ సభ్యులం పార్లమెంటులో మాట్లాడాము కానీ కాంగ్రెస్ సభ్యులు మాత్రం ఆ నాడు కూడా పట్టనట్టు వ్యవహరించారని తెలియజేశారు. సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ మాట్లాడుతూ, కేంద్రంలో చంద్రబాబు కీలకంగా ఉండటంతోనే 2014లో అవసరం లేకపోయినా తెలంగాణలోని ఏడు మండలాలను నరేంద్రమోదీ ప్రభుత్వం ఆంధ్రలో విలీనం చేసిందన్నారు. భద్రాచల రాముడికి మోదీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. పోలవరం ముంపులో భాగం కాని ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలుపుతూ ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేశారు. భద్రాచలంతో తెలంగాణ ప్రజలకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. భద్రాచలం లేని తెలంగాణను ఊహించడం కష్టమన్నారు. ఈ నెల 25వ తేదీన ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో జరిగే సీఎంల మీటింగ్ లోఐదు గ్రామ పంచాయతీలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఐదు గ్రామ పంచాయతీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భద్రాచలం డెవలప్మెంట్ ఫోరం, ఐదు గ్రామ పంచాయతీల హక్కుల సాధన సమితి నాయకులు జంగిలి సంపత్, ఆవులూరి సత్యనారాయణ, దాసరి బాలకృష్ణ, రాసాల నర్సయ్య, గొల్లపల్లి శివ, కాటిబోయిన ఆనంద్, వివిధ ప్రజాసంఘాల నాయకులు వీరన్న, రూప్ సింగ్, లోకిని రాజు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. రౌండ్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను ఈనెల 25న నిర్వహించే ప్రగతి ఎజెండా సమావేశంలో ప్రధాని ముందు పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాలు

1) పోలవరం ప్రాజెక్టు ముంపుతో సంబంధం లేని భద్రాచలం పట్టణంలోని పురుషోత్తమ పట్నం, గుండాల, భద్రాచలం సమీపంలోని ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేస్తూ ఈనెల 25న ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన నిర్వహించే 'ప్రగతి' సమావేశంలో డిమాండ్ చేయాలి.

2) పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణ లో తలెత్తే ముంపుపై జాయింట్ సర్వే చేసి ముంపు బాధితులకు మెరుగైన పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించాలి.

3) పోలవరం ప్రాజెక్టు డిశ్చార్జి కెపాసిటీని ఏపీ ప్రభుత్వం అక్రమంగా 50 లక్షల క్యూసెక్కులకు పెంచే ప్రయత్నం చేస్తోంది.. పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆ ప్రయత్నాలను అడ్డుకోవాలి.

4) పోలవరం ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత వర్షాకాలం మొత్తం స్పిల్ వే గేట్లు తెరిచి పెట్టేలా ఒత్తిడి తేవాలి

5) పోలవరం ప్రాజెక్టులో భద్రాచలం శ్రీ సీతారాముల ఆలయం, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ మ్యునిగిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.

6) భద్రాచలం నుంచి దుమ్ముగూడెం వరకు, ఇతర ముంపు ప్రాంతాల రక్షణ కోసం గోదావరికి ఇరువైపులా పటిష్టమైన కరకట్టలు నిర్మించాలి.

7) పోలవరం నుంచి ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టును వెంటనే నిలిపి వేసేలా కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలి.. అపెక్స్ కౌన్సిల్ సమావేశం వెంటనే ఏర్పాటు చేసేలా కేంద్రాన్ని డిమాండ్ చేయాలి.

8) పోలవరం ప్రాజెక్టు కట్ట ఎత్తు పెంచి అక్రమంగా గోదావరి నీళ్లను ఉపయోగించుకునే ప్రయత్నాలను కట్టడి చేసేలా ప్రధాని పై ఒత్తిడి పెట్టాలి.

## థాయ్‌లాండ్‌లో కొడుకు పెళ్లి.. ఏసీబీ కస్టడీకి నూనె శ్రీధర్..

హైదరాబాద్, జూన్ 20,కాళేశ్వరం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ను కస్టడీకి తీసుకొని విచారించనున్నారు ఏసీబీ అధికారులు. కరీంనగర్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నటువంటి శ్రీధర్ నివాసం కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు పది రోజుల క్రితం సోదాలు నిర్వహించి రూ.200 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించారు. అంతేకాకుండా కుమారుడి వివాహం థాయిలాండ్‌లో చేయగా రిసెప్షన్ హాల్దీ ఫంక్షన్స్ రిసార్ట్లల్లో పలు హోటల్స్ లలో నిర్వహించారు.అధికారులు గుర్తించినటువంటి ఆస్తుల్లో తెల్లాపూర్ లోని విల్లా షేక్పేట్ లో గేటెడ్ కమ్యూనిటీ హాల్లో ప్లాట్, అమీర్‌పేట్‌లో కమర్షియల్, కాంప్లెక్స్ కరీంనగర్‌లో మూడు ప్లాట్లు, హైదరాబాద్ వరంగల్ కరీంనగర్లలో మూడు భవనాలు, 16 ఎకరాల భూమి, 19 ఇళ్ల స్థలాలు, రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించారు. ఈ విధంగా పెద్ద మొత్తంలో ఆస్తులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శ్రీధర్‌ను కస్టడీకి తీసుకొని విచారిస్తే చాలా అంశాలు బయటపడే అవకాశం ఉంటుందని భావించిన అధికారులు ఏసీబీ కోర్టులో ఐదు రోజులపాటు కస్టడీ పిటీషన్ను దాఖలు చేశారు. ఏసీబీ కోర్టు అందుకుగాను ఐదు రోజుల పాటు కస్టడీని అధికారులకు ఇచ్చింది. ఈ రోజు ఉదయం శ్రీధర్ను కస్టడీకి తీసుకొని ఐదు రోజులు పాటు విచారించరున్నారు ఏసీబీ అధికారులు. కాలేశ్వరంలో కీలక బాధ్యతలు చూసినటువంటి నూనె శ్రీధర్ సంవత్సరం పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసిన అక్కడే ఉండి పనిచేయడం, అందుకుగాను కాలేశ్వరంలో పనిచేస్తున్న ఈఎంసి అనిల్ ఆదేశాల మేరకే అక్కడ ఉండి పనిచేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే అనిల్‌కు ఎవరు ఆదేశాలు జారీ చేశారు? ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసినా ఎందుకు అక్కడే పని చేశారు? ఎవరి ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని కోణంలో ఏసీబీ అధికారులు విచారించబోతున్నారు. మరోవైపు బ్యాంకు లాకర్ సైతం కూడా తెరిచి శ్రీధర్ ఆస్తుల చిట్టాను బయటపెట్టే అవకాశం కనిపిస్తోంది.

## కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదు

ఇస్లామాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్ భారతదేశం తర్వాత, ఇప్పుడు పాకిస్తాన్ కూడా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ తీసుకురావడంలో అమెరికా పాత్రను ఖండించింది. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు సౌదీ అరేబియా కాల్పుల విరమణ కోసం భారతదేశంతో మాట్లాడిందని పేర్కొంది. పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఒక పాకిస్తాన్ వార్తా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన విషయాలు బయటపెట్టారు.పాకిస్తాన్‌లోని రెండు ప్రధాన వైమానిక స్థావరాలు, నూర్ ఖాన్ మరియు షోర్కోట్‌లపై భారతదేశం దాడి చేసిందని ఇషాక్ దార్ ఇంటర్వ్యూలో అంగీకరించాడు. మే 6-7 తేదీల మధ్య రాత్రి, పాకిస్తాన్ ఎదురుదాడికి సిద్ధమవుతున్నప్పుడు, భారతదేశం వైమానిక దాడి చేసి నూర్ ఖాన్-షోర్కోట్ వైమానిక స్థావరాన్ని దెబ్బతీసిందని ఆయన వెల్లడించారు.రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ తీసుకురావడంలో సౌదీ అరేబియా చొరవను ఇషాక్ దార్ అంగీకరించారు. భారత దాడుల తర్వాత, సౌదీ అరేబియా యువరాజు భారతదేశంతో ఫోన్‌లో మాట్లాడాలని ప్రతిపాదించారని, ఆపై పాకిస్తాన్ సమ్మతి తర్వాత, సౌదీ అరేబియా భారతదేశంతో మాట్లాడిందని ఆయన అన్నారు.'భారత దాడుల తర్వాత దాదాపు 45 నిమిషాల తర్వాత, సౌదీ అరేబియా యువరాజు ఫైసల్ ఫోన్‌లో మాట్లాడారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో మాట్లాడాలా అని యువరాజు అడిగారు. పాకిస్తాన్ ఆపడానికి సిద్ధంగా ఉంటే, భారతదేశం కూడా ఆపవచ్చు. దీనికి అవును అని చెప్పాను. కొంత సమయం తర్వాత యువరాజు మళ్ళీ ఫోన్ చేసి జైశంకర్‌తో అన్నీ చెప్పానని చెప్పాడు' అని ఇషాక్ దార్ అన్నారు. ఇషాక్ దార్ వాదనతో, భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను శాంతింపజేయడంలో సౌదీ అరేబియా ముఖ్యమైన పాత్ర పోషించిందని ఇప్పుడు స్పష్టమైంది.ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ కింద, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (ఖూఐ), పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించి, 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చింది. దీని తరువాత, పాకిస్తాన్ దాడుల విఫలమైన కారణంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతూనే ఉంది. తరువాత, పాకిస్తాన్ అభ్యర్థన మేరకు కాల్పుల విరమణ జరిగింది. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ తీసుకురావాలని అంతర్జాతీయ వేదికలపై అనేకసార్లు చెప్పగా, భారతదేశం దానిని ఖండిస్తూనే ఉంది. రెండు పొరుగు దేశాల మధ్య అమెరికా మధ్యవర్తి పాత్రను పాకిస్తాన్ తిరస్కరించడం ఇదే మొదటిసారి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను తగ్గించడానికి సౌదీ అరేబియా ముందుకు వచ్చిందని స్పష్టమవుతోంది.

# సుస్వర సంగీతాన్ని ఆస్వాదించని వారుంటారా ?

‘శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః’ అని ఆర్యోక్తి. అనగా శిశువులు, పశువులు, పాములు కూడా సంగీతాన్ని ఆస్వాదిస్తాయి. మానసిక స్థితిని నియంత్రించడానికి సంగీతం ఒక గొప్ప మార్గం. ఆది ప్రణవనాదమైన “ఓంకారం” నుంచి సంగీతం ఉద్భవించింది. సంగీత సాధన ద్వారా ఏకాగ్రత, మేధో వికాసం పెరుగుతాయి. సంగీతం ఓ విశ్వ భాష. సంగీతానికి పేద ధనిక, కుల మతాల, ప్రాంత, సరిహద్దులు, సాంస్కృతులు, వర్ణ-వర్గ వివక్షలు, భాషా బేధాలు ఉండవు. సుస్వర సంగీతం అందరినీ అలరిస్తుంది. సంగీత సాధన ఓ దివ్య తపస్సు. సంగీత సాగరంలో ఈదిన వారికి శారీరక, మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, సామాజిక సమతుల్యత సిద్ధిస్తుంది. కష్టాల నుంచి సుఖాలకు, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత వైపుకు, చీకటి నుంచి వెలుతురు వైపుకు నడిపించే పవిత్ర మాధ్యమమే సంగీతం అవుతుంది. సంగీత విద్వాంసులు, సంగీతాన్ని వృత్తిగా చేపట్టిన వారు, సంగీత పాఠశాలలు, ఆర్కెస్ట్రా సమూహాలు, సంగీతాభిమానులను ఏకం చేసే కార్యక్రమాలు నిరంతరం జరగాలి. ఓ భాషకంటూ లేని మహాద్భుత మాధ్యమంగా సంగీతం మనసును ఉల్లాస పరిచి మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుంది. ప్రపంచ మానవాళిని ఏకం చేస్తున్న శక్తివంతమైన సాధనం అయిన సంగీతం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, సంగీత సాధనకు ప్రోత్సహించడం, సంగీత విద్వాంసులను సన్మానించుకోవడం లాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహించడానికి 1982 నుంచి ప్రతి ఏట 21 జూన్ రోజున “ప్రపంచ సంగీత దినోత్సవం (వరల్డ్ మ్యూజిక్ డే)” నిర్వహించడం సముచితంగా ఉన్నది. శాస్త్రీయ సంగీత స్వరాలు తెలియకపోయినా దానిని ఆస్వాదించడం మనకు తెలుసు. ప్రపంచ సంగీత దినోత్సవ వేదికగా సంగీత పోటీలను నిర్వహించడం, సంగీత విద్వాంసుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, సామాన్యులకు సంగీత శక్తిని వివరించడం, సరి కొత్త సంగీత ప్రయోగాలు చేయడం, సంగీత నైపుణ్యాలను వినిమయం చేసుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ప్రపంచ సంగీత దినోత్సవం-2025 ఇతివృత్తంగా “సామరస్యం ద్వారా ఉపశమనం (హీలింగ్ త్రూ హార్మొనీ)” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారతీయ సంగీత ప్రపంచంలో స్వరాల అమరికలను రాగాల రూపంలో వ్యక్తం చేస్తారు. సప్తస్వరాలైన స,రి,గ,మ,ప,ద,ని ఆధారంగా మన సంగీతం సుసంపన్నం అవుతున్నది. భారతీయ సంగీతంలో 72 మేళకర్త రాగాలు ప్రాథమికమైనవి. వీటి నుంచే అనేక జన్య రాగాలు ఉద్భవించాయి. బైరవి, భైరవ్, యమన్, భూపాలి, ఖమాజ్, దేస్, దుర్గ, బృందావనిసారంగ్ లాంటి పలు ముఖ్య రాగాలు ఉన్నాయి. భారతీయ శాస్త్రీయ సంగీతం హిందూస్తానీ, కర్ణాటక అనబడే రెండు ప్రధాన రకాలుగా విభజించబడింది. వీటికి తోడుగా ఆధునిక భారతం జానపద, భక్తి, భాంగ్రా, సినీ సంగీతం, రాక్, పాప్, బ్లూస్, జజ్ లాంటిఅనేక సంగీత రకాలు పుట్టుకు వస్తున్నాయి. ప్రముఖ భారతీయ సంగీతాన్ని సుసంపన్నం చేసిన విద్యాంసుల జాబితాలో పండిట్ రవిశంకర్, లతా మంగేష్కర్, ఏ ఆర్ రహెమాన్, ఆర్డీ బర్మన్, పండిట్ భీంసేన్ జోషి, హరిప్రసాద్? చౌరాసియా, ఉస్తాద్? బిస్మిల్లా ఖాన్, వినాయకరామ్, పండిట్ శివకుమార్ శర్మ లాంటి ఎందరో ఉన్నారు. భారతీయ మహిళా సంగీత విద్వాంసుల జాబితాలో ఎం ఎస్ సుబ్బలక్ష్మి, గంగూబాయి హంగల్, అన్నపూర్ణ దేవి, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే, శ్రేయ ఘోషల్, సన్నిధి చౌహాన్ లాంటి వారితో పాటు సంగీత మార్గదర్శకులుగా అనుష్క శంకర్, బాంబే జయశ్రీ లాంటి పలువురు ఉన్నారు. సంగీతం ప్రజలను ఏకం చేస్తుంది. వివిధ సంస్కృతులను ఒక దగ్గరకు చేర్చుతుంది. ప్రపంచ మానవాళికి ప్రశాంతతను బహుకరిస్తుంది. విశ్వ మానవాళి అవగాహనను పెంచుతుంది. సామరస్యాన్ని పరిచయం చేస్తుంది. సంగీత కళాకారులకు జీవనోపాధిని, ప్రత్యేక గుర్తింపును కలిగిస్తుంది. సంగీత వైవిధ్యాలను పరిచయం చేస్తుంది.

# ఆరోగ్యం కోసం యోగాభ్యాసం

అష్టఐశ్వర్యాలు, విలాసవంతమైన సౌకర్యాలు ఎన్ని ఉన్నా ఆరోగ్యం జతకూడని జీవితాలు దుర్భరమే కదా. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం ప్రాధాన్యత అవగతం అవుతుంది. లక్షల ఖరీదైన మంచం, పరుపులు ఉన్నప్పటికీ పడుకోగానే నిద్రరాని వారు అభాగ్య నిరుపేదలే అవుతారు. ఔషధాలు కొనవచ్చు కాని, ఆరోగ్యాన్ని కొనలేము అన్నటికీ. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య సంరక్షణకు గొడుగులు పట్టాలి. నిత్యం ఓ గంట లేదా అరగంట ఆరోగ్య భాగ్యానికి కేటాయించాలి. జ్వరం లేకపోవడం ఆరోగ్యంగా ఉన్నట్లు కాదని తెలుసుకోవాలి. ‘యోగా’ అనే పదానికి అర్థం ‘ఐక్యత’ లేదా ‘కలయిక’ అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, భావోద్వేగభరితంగా, సామాజికంగా, సాంస్కృతికంగా సమతుల్యంగా ఉన్నపుడే పూర్తి ఆరోగ్యం, శ్రేయస్సు (వెల్-బీయింగ్) ఒనగూడుతుందని ఐరాస - డబ్ల్యూహెచ్ఓ నిర్వచించింది. సనాతన భవ్య భారతానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుకరిస్తున్న యోగా నినాదంగా “సర్వే సంతు నిరామయ (రోగాలకు దూరంగా ప్రజానీకం)” ధ్వనిస్తున్నది. సనాతనం భారత నాగరికత ప్రపంచ మానవాళికి అందించిన దివ్య ఆరోగ్య అస్త్రంగా “యోగా ప్రక్రియ” నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారం పొందుతున్నది. శాస్త్రీయ పద్దతుల్లో శరీర అవయవాల కదలికలు, శ్వాస క్రియలు, ఏకాగ్రతకు ఉపకరించే శారీరక-మానసిక శ్రేయస్సు కోసం పాటించే అభ్యాసాలను వివరించే శాస్త్రమే “యోగా ప్రక్రియ” అని అర్థం చేసుకోవాలి. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 21 జూన్న “అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఇంటర్నేషనల్ యోగా డే)” పాటించుట 21 జూన్ 2015 నుంచి ఆనవాయితీగా మారింది. అనారోగ్యాల నుంచి ఆరోగ్యం వైపు, ఆరోగ్యాన్ని ఆలింగనం చేసుకోవడం, మానసిక వికాసం పొందడం, పూర్తి మానవ శ్రేయస్సుకు ఉపకరించడమే లక్ష్యంగా యోగా వినియోగపడుతున్నది. అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 ఇతివృత్తంగా “ఒకే ధరణి, ఒకే ఆరోగ్యం కోసం యోగాభ్యాసం (యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్)” అనబడే అంశాన్ని ఎంపిక చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఆరోగ్యంతో మానవాళి ఆరోగ్యం ఆధారపడి ఉందని, భూమాతను పరిశుభ్రంగా ఉంచినపుడే జీవకోటి ఆరోగ్యం సిద్ధిస్తుందని మనకు తెలుసు. యోగాభాస్యం చేసుకుంటూ, భూగ్రహం కాలుష్యన్ని కట్టడి చేసుకుంటూ మానవాళి ఆయురారోగ్యాలతో జీవితాలను కొనసాగించాలని ఈ వేదిక ప్రచారం చేస్తున్నది. యోగాభ్యాసం ఆచరించిన వారికి శరీర అవయవాలు తేలికగా కదలడం, శరీరం దృఢ పడడం, కండరాలు-కీళ్లు బలపడడం, అవయవ సమతుల్యత/సమన్వయం పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం, శ్వాస క్రియ గాడిన పడడం, పలు రకాల నొప్పులు తగ్గడం, జీవనశైలి రుగ్మతలైన బీపీ-షుగర్లు అదుపులో ఉండడం లాంటి శారీరక ప్రయోజనాలు కలుగుతాయి. వీటికి తోడుగా ఒత్తిడి-ఆందోళన-ఆవేదనలు తగ్గడం, మూడ్ స్థిరంగా ఉండడం, నాణ్యమైన నిద్ర రావడం, ఏకాగ్రత-స్పష్టత పెరగడం, భావోద్వేగ నియంత్రణ ఫలించడం, మానసిక ప్రశాంతత ఒనగూడడం లాంటి మానసిక ప్రయోజనాలు యోగాభ్యాసం వల్ల కలుగుతాయి. ఇలా శారీరక సమతుల్యతతో మానసిక సమన్వయం కూడా జతకూడితే పూర్తి శ్రేయస్సు కలుగుతుందనితెలుసుకోవాలి. వీటికి తోడుగా యోగా బోధనలో భాగంగా కాలుష్యరహిత జీవన విధానం కూడా పరిచయం చేయడం జరుగుతుందని తెలుసుకోవాలి. ఎముకలకు సంబంధించిన చికిత్సలు, స్ట్రోక్ రికవరీ, దీర్ఘకాలిక బెడ్ రెస్ట్ తీసుకోవడం, నొప్పులకు వైద్యం, క్యాన్సర్ రికవరీ, ప్రసవం అయిన అనారోగ్య తల్లులు లాంటి వారు పరిమిత స్థాయిలో నిపుణుల సమక్షంలో యోగా పాటిస్తే ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలుసుకోవాలి. తొలిసారి యోగా చేస్తున్న వ్యక్తులకు పరిచయం చేసే యోగాసన ప్రక్రియల్లో తాడాసనా, బాలాసనా, భుజంగాసనా, మార్జరియాసన-బిటిలాసనా, సుఖాసనా, సేతుబంధాసనా లాంటివని బహుళ ప్రచారం పొందాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేదికగా స్థానికంగా యోగా శిబిరాల నిర్వహణ, ఆన్‌లైన్ తరగతులు, హరిత యోగా, మాస్ యోగా, శ్వాసక్రియ అభ్యాసాలు, యోగా ప్రయోజనాల పట్ల అవగాహనలు-కార్యశాలలు-సదస్సులు, యోగా ప్రక్రియలో దాగిన అనంత శక్తిని వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రోజూ గంట తరబడి సమయం వెచ్చించాల్సిన పని లేదని, కనీసం 30 నిమిషాల యోగా ఏకాగ్రత సరిపోతుందని మనందరం తెలుసుకోవాలి. ఒకే సారి ఒక భంగిమ, ఒక శ్వాస, ఒక కదలిక చేయడమే యోగా ప్రక్రియకు పునాది.ఆరోగ్యకర ధరిణితో మానవుడు స్నేహం చేసినపుడే జీవకోటి సంపూర్ణ ఆరోగ్యం ఫలిస్తుందని తెలుసు కోవాలి. యోగాకు మన జీవనశైలిలో తగు సమయాన్ని ఇవ్వాలి, సంపూర్ణ శ్రేయస్సును పొందాలి.

# మిడిల్ ఈస్ట్ మరో అగ్నిపర్వతం

ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న సుదీర్ఘ శత్రుత్వం తాజాగా మరోసారి మిడిల్ ఈస్ట్ భౌగోళిక, రాజకీయ సమీకరణాలను వణికించే స్థాయికి చేరింది. 2024 ఏప్రిల్‌లో ఇరాన్ తన భూభాగం నుండి నేరుగా ఇజ్రాయిల్‌పై భారీ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడటం, అనంతరం ఇజ్రాయిల్ కౌంటర్‌స్ట్రైక్స్ చేయడం ద్వారా ఈ ఉద్రిక్తత క్షణాల్లోనే ప్రాదేశిక యుద్ధమవుతుందని ప్రపంచాన్ని కలవర పెట్టింది. ఇజ్రాయిల్‌కి చెందిన అత్యంత కీలకమైన రక్షణ సమాఖ్య అయిన మోసాద్ మాజీ అధికారి ఇలా అన్నారు: “ఇది మిడిల్ ఈస్ట్‌లో రెండో వరల్డ్ వార్‌కి సంకేతం కావొచ్చు. కానీ ఇప్పుడు జరిగేది బాంబులతో కాదు - సంచలనాలతో, మిత్ర శత్రువుల మార్పులతో.” ఈ సంఘటనకు తలదన్నేలా 2024 ఏప్రిల్ 13న ఇరాన్ దాదాపు 300కి పైగా డ్రోన్‌లు, క్రూజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయిల్‌పై నేరుగా దాడికి దిగింది. ఇదే మొదటిసారి ఇరాన్ తాము అటాక్ చేస్తున్నట్లు ఓపెన్‌గా ప్రకటించి, తాము ప్రత్యక్ష యుద్ధంలో ఉన్నామంటూ ప్రపంచం ముందుకు వచ్చింది. ఇది అంతకుముందు ఏ దేశం చేసిన ధైర్యం కాదు. ఎందుకంటే ఇజ్రాయిల్ ఎప్పుడూ తన ప్రాధాన్యత ఉన్న లక్ష్యాలను విచక్షణ లేకుండా ధ్వంసం చేయడంలో పేరొందింది. అయితే ఈ దాడికి తలకాయగా నిలిచింది ఏప్రిల్ 1న ఇజ్రాయిల్ బెరుత్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయం (డిప్లోమాటిక్ మిషన్) పై జరిపిన గూఢచర్య దాడి. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కి చెందిన కీలక సైనికాధికారులు హతమయ్యారు. దానికే ప్రతీకారంగా ఈ పెద్ద ఎత్తున దాడిని ఇరాన్ ప్రారంభించింది. ఇజ్రాయిల్ దీనికి తక్షణమే సమాధానంగా ఎదురుదాడి చేసి, అంతరిక్షం లోనే వాటిలో 99% క్షిపణులను అడ్డుకోవడంలో విజయ వంతమైంది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాల సహకారంతో ఇజ్రాయిల్ ఆ ఎదురు దాడిని మరింత దృఢతతో తిప్పికొట్టింది. ఇరాన్ దాడి తర్వాత మళ్లీ ఇజ్రాయిల్ మరోసారి ఇరాన్ లోపలున్న ఆయుధ ఉత్పత్తి కేంద్రాలపై పలు బాంబుల దాడులు నిర్వహించింది. ఇప్పుడు ప్రశ్న - ఈ దాడులకు కారణాలు ఏమిటి? ఇది కేవలం ఒక దౌత్య సంస్థపై జరిపిన హత్యకు ప్రతీకారమేనా? లేక దీనికంటే లోతైన రాజకీయ, మతపరమైన అంశాలున్నాయా? ఇజ్రాయిల్-ఇరాన్ ద్వంద్వం కొత్తది కాదు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం జరిగిన తర్వాత ఆ దేశం పూర్తి స్థాయిలో అమెరికా-ఇజ్రాయిల్ వ్యతిరేక శిబిరంలో చేరిపోయింది. షియా మతాధిపత్యాన్ని రక్షించడమే లక్ష్యంగా హిజ్బుల్లా, హమాస్ వంటి సంస్థలకు ఇరాన్ అందిస్తున్న మద్దతు ద్వారా ఈ పరిణామాలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇరాన్ అణుశక్తిని అభివృద్ధి చేస్తూ, బాంబు తయారీ దశకు చేరుతున్నదన్న అనుమానాలు గత పదేళ్లుగా ప్రపంచాన్ని కలవర. పెడుతున్నాయి. ఇజ్రాయిల్‌కి ఇది గుండెల్లో రాయి. గతంలో కొన్ని సార్లు మోసాద్ గూఢచారులు ఇరాన్‌లోని అణు శాస్త్రవేత్తలను హత్య చేసిన దాఖలాలు ఉన్నాయి. ఇరాన్ తాము తక్కువ స్థాయిలో ఉన్నామని భావించడమే కాకుండా, తాము శక్తివంతంగా ఉన్నామన్న సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలనుకుంది. అదే సమయంలో దేశంలో పెరుగుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేకత, ఆర్థిక సంక్షోభం, యువతలో వ్యతిరేక భావాలను భద్రత దృష్టితో బయటకువచ్చిన ఆవేశాన్ని యుద్ధ సంచలనం ద్వారా మూలగానే పరిష్కరించాలన్న ఉద్దేశమూ ఉంది. ఇరాన్ దాడిపై అమెరికా స్పందన అనేక ఆశ్చర్యాలను కలిగించింది. అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టం చేశారు - “ఇజ్రాయిల్‌పై దాడిని మేము ఖండిస్తున్నాం. కానీ ఇది యుద్ధానికి దారి తీసేలా కాకుండా నియంత్రణ అవసరం.” అంటే అమెరికా తన సంప్రదాయ మిత్రుడికి మద్దతిస్తూనే, ప్రాదేశిక యుద్ధాన్ని నివారించాలన్న నిబద్ధతను ప్రదర్శించింది. అదే సమయంలో యుఎన్ భద్రతామండలి అత్యవసర సమావేశం నిర్వహించి, ఇరాన్ దాడిని ఖండిస్తూ తీర్మానం చేసింది. భారతదేశం సహా ప్రపంచ దేశాలన్నీ ఈ ఘటనపై చింతన వ్యక్తం చేశాయి. చైనా, రష్యా తదితరులు మౌనంగా స్పందించగా, అరబ్ దేశాలు - సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ - ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేసి మళ్లీ చర్చల ద్వారా పరిష్కారం కోరాయి. ఈ ఘటన ఫలితాలు కొన్ని కీలక ప్రాతినిధ్యాలు సూచిస్తున్నాయి. మొదటిగా, ఈ దాడులు మిడిల్ ఈస్ట్‌లో స్తబ్దంగా ఉన్న శక్తుల పోరాటానికి మళ్లీ నిప్పంటించాయి. రెండవది, ఇజ్రాయిల్‌కి నేరుగా దాడికి దిగడం ద్వారా ఇరాన్ తన భయపడే మనస్తత్వాన్ని పక్కనపెట్టి కొత్త దారిలో అడుగుపెట్టింది. మూడవది, ఈ దాడుల వల్ల ఖతార్, లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో సున్నీ-షియా ఘర్షణలు మళ్లీ భయంకరంగా మారే అవకాశముంది. అంతేకాదు, గాజా యుద్ధం ఇప్పటికీ కొనసాగుతుండగా, ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నేరుగా ఘర్షణ జరగడం ఫలితంగా పశ్చిమ ఆసియా లో మానవీయ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఆయిల్ ధరలు పెరగడం, షిప్పింగ్ మార్గాల్లో అంతరాయాలు రావడం వంటి ప్రపంచ ఆర్థిక ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇది కేవలం రెండు దేశాల మధ్య మిలిటరీ కాంక్షల పోరాటం కాదు. ఇది మతం, రాజకీయ స్వాధీనం, భద్రతా ఆందోళన, ప్రపంచ శక్తుల ప్రయోజనాల మిశ్రమ సమీకరణ. ఈ మినీ యుద్ధం ఇక మౌలికంగా మార్చుకునే ప్రమాదమున్నది. చరిత్ర గమనాన్ని చూసినట్లయితే, 2006 హిజ్బుల్లా-ఇజ్రాయిల్ యుద్ధం, 2019 సౌదీ అరాంకోపై డ్రోన్ దాడి, 2021 గాజా సంక్షోభం వంటి ఉదాహరణలు మిడిల్ ఈస్ట్‌లో ఎప్పుడెప్పుడు మంటలు చెలరేగే అవకాశం ఉందని స్పష్టం చేస్తాయి. ఈ నేపథ్యంలో, శాంతి కోరిక కేవలం మాటలకే పరిమితమై పోకుండా, ప్రాతినిధ్య సమూహాల నడుమ చర్చల వేదికలు ఏర్పాటు చేయాలి. ఇజ్రాయిల్‌కు భద్రతా హామీ, ఇరాన్‌కు అణు అభివృద్ధిపై పారదర్శకత - ఈ రెండు అంశాలు ఒకే సమయంలో సాధ్యమవ్వాలి. లేకపోతే మిడిల్ ఈస్ట్‌లోని అగ్ని పర్వతం మళ్లీ బద్దలయ్యే ప్రమాదం తప్పదు.

# సందడిగా మారిన విశాఖ

విశాఖపట్టణం, జూన్ 20, విశాఖపట్నం నగరం ఇప్పుడు పండగలా మారిపోయింది. నగరమంతా సందడిగా మారనుండటంతో రెండు రోజుల పాటు అధికారిక సెలవులు ప్రకటించారు. ఒకవైపు ఆరోగ్య చైతన్యాన్ని మిళితం చేస్తూ యోగా దినోత్సవం జరిగేందుకు సిద్ధమవుతుండగా, మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు ఊపందుకున్నాయి. బీచ్ రోడ్ నుంచి భీమిలి వరకు చేపలవేట ఆపేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఆంక్షలు విధించింది. మొత్తానికి విశాఖ వాసులకు ఇది ఓ ప్రత్యేకమైన అనుభూతిగా మిగిలిపోనుంది! విశాఖపట్నం.. అందమైన బీచ్‌లు, ఆహ్లాదకర వాతావరణం, ఇప్పుడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కేంద్రంగా మారుతోంది. జూన్ 21న జరగనున్న యోగా డే వేడుకలు విశాఖను మరోసారి దేశవ్యాప్తంగా దృష్టిలోకి తెస్తున్నాయి. ఈ వేడుకలు చిన్న మట్టిలో కాదు.. ప్రధాన వేదికగా ఆర్కే బీచ్ రోడ్డునే మలుస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో యోగా ప్రదర్శన జరగడం ఇదే తొలిసారి కావొచ్చు! ఈ వేడుకల్లో ప్రత్యేకతేమిటంటే ? దాదాపు 25,000 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేయబోతున్నారు. ఇది నమ్మలేని విషయం లాగే ఉంటుంది కానీ నిజం! ఒకే సమయంలో వేలాది మంది విద్యార్థులు విశాఖ బీచ్ మీద సూర్యుడికి నమస్కారం చేస్తూ యోగా చేస్తే.. ఆ దృశ్యం చూడడానికి దేశమంతా ఎదురు చూస్తోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రుల బృందం కూడా హాజరుకానుంది. ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా యోగా దినోత్సవ సందర్భంగా విశాఖకు రానున్నారు. ఆయన పర్యటన నేపథ్యంలో నగరంలో భద్రతా ఏర్పాట్లు చాలా కట్టుదిట్టంగా చేపట్టారు. ముఖ్యంగా బీచ్ రోడ్ పరిసరాల్లో పోలీసులు, నేవీ, కోస్టల్ సెక్యూరిటీ, ఇంటలిజెన్స్ విభాగాలు కలిసి పటిష్టంగా గస్తీలు పెడుతున్నాయి. ఈ రెండు రోజులు.. జూన్ 20, 21 తేదీల్లో విశాఖపట్నం నగరంలో సెలవులు ప్రకటించడం ద్వారా ట్రాఫిక్, జనసంద్రం వంటి సమస్యలను నివారించేందుకు చర్యలు తీసుకున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా, ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించారు. అంటే ఈ రెండు రోజులు సముద్రంలో పడవలు కనిపించవు. ఎందుకంటే భద్రతే ముఖ్యం. ఇది మత్స్యకారులకు తాత్కాలిక అసౌకర్యంగా కనిపించినా, దేశ భద్రత పరంగా చూస్తే, అవసరమైన జాగ్రత్తే. ఈ కార్యక్రమాల్లో భాగంగా మరో ప్రాధాన్యత ఇచ్చిన అంశం.. ప్రత్యామ్నాయ వేదికగా ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌లో కూడా ఏర్పాట్లు. అంటే మోదీ పర్యటన, వాతావరణ పరిస్థితులను బట్టి వేడుకల వేదికను మార్చే అవకాశం కూడా ఉంటుంది. అధికారులు ఎలాంటి అవాంతరం లేకుండా వేడుకలు సజావుగా జరిగేలా అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఈ వేడుకలు కేవలం యోగా ప్రదర్శనలు మాత్రమే కాదు. ఇది మన సంప్రదాయం, ఆరోగ్య జీవనశైలి, దేశ గౌరవం అన్నీ కలిసొచ్చే సందర్భం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రభుత్వం వారి సామాజిక ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది. యోగా వంటి సంప్రదాయాన్ని అందరికీ చేరువ చేయడంలో ఇది ఒక చారిత్రక ముందడుగు అని చెప్పొచ్చు. విశాఖ నగరం ప్రస్తుతం పూర్తిగా యోగా మూడ్‌లోకి వెళ్లిపోయింది. రోడ్డులన్నీ శుభ్రంగా మెరిసిపోతున్నాయి. ఫ్లెక్సీలు, డెకరేషన్లు, బీచ్ రోడ్ వెంట ప్రత్యేక ఏర్పాట్లు నగరాన్ని మరోసారి వేడుకల నగరంగా మార్చాయి. అంతే కాదు, కేంద్రం నుండి పలువురు ఉన్నతాధికారులు, యోగా గురువులు, ఆయుర్వేద, నాటురోపతి రంగాల నిపుణులు కూడా విశాఖకు రానున్నారు. సారాంశంగా చూస్తే, ఈ యోగా డే వేడుకలు విశాఖను మరోసారి జాతీయ వార్తలకీ, ప్రపంచ దృష్టికీ తెస్తున్నాయి. బీచ్ సిటీగా మాత్రమే కాకుండా, ఆధ్యాత్మికత, ఆరోగ్య చైతన్యానికి కేంద్రంగా మారుతోన్న విశాఖకు ఇది ఒక పెద్ద గుర్తింపు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, అధికారుల సమర్థ కార్యాచరణ, ప్రజల సహకారం.. ఇవన్నీ కలిసొస్తే విశాఖ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం ఖాయం. ఇప్పుడైతే చెప్పాలి.. విశాఖలో ఇప్పుడు ప్రతి శ్వాస యోగా శ్వాసే!

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం పెద్ద అంబర్పేట్ వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న రామావత్ మాన్ సింగ్ (43) మృతి చెందాడు. విధులు ముగించుకుని తొర్రూర్ లోని తన నివాసానికి వెళ్తుండగా, పెద్ద అంబర్పేట్ వద్ద ముందు వెళ్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం జరిగింది.

దీంతో మాన్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు డెడ్ బాడీని ఉస్మానియా హాస్పిటల్ తరలించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు

# ఏపీలో మావోల కదలికలు

విశాఖపట్టణం, జూన్ 20, ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల అంతమే లక్ష్యంగా చేపట్టిన ఆపనేషన్లలో మావోయిస్తులకు ద్బైమీద దెబ్బతగులుతూనే ఉంది. వరుస ఆపరేషన్లలో మావోయిస్టు పార్టీ కీలక సెంట్రల్ నేతలు ఒక్కొరు హతమవుతున్నారు. ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం నుంచి రంపచోడవరం డివిజన్‌వైపు మావోనేతలు ఇటువైపుగా వరుస కట్టడం వారి ఉనికికే ప్రమాదాన్ని తీసుకొస్తుందా అంటే అవుననే అంటున్నారు. పోలీసులు చేపడుతున్న కూంబింగ్‌లో వరుసగా మావోల కీలక నేతలు హతమవుతున్న నేపథ్యంలో జూన్ 18 మావోలకు మరింత పెద్దదెబ్బ తగిలినట్లయ్యింది.. రంపచోడవరానికి 26 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవిపట్నం మండలం కించకూరు కాకవాడ గండి దట్టమైన అటవీప్రాంతతంలో పోలీసులకు, మావోలకు జరిగిన ఎదురుకాల్పుల్లో కీలక నేతలు మృత్యువాత పడడం సంచలనంగా మారింది.చాలా రోజులుగా రంపచోడవరం పరిసర ప్రాంతాల్లో మావోల కదలిక కూడా అంతంత మాత్రంగా మారిందని అయితే తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ప్రాంతంలో మావోయిస్టులు కదలికలు ఉన్నాయనే తెలుస్తోంది. పోలీసులు, మావోల మధ్య జరిగి ఎదురు కాల్పుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రావి వెంకట హరిచైతన్య అలియాస్ అరుణ(మావోయిస్టు నేత చలపతి సతీమణి), ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అంజు మృతి చెందారు. దీంతో రంపచోడవరంలో మావో కదలికలున్నాయన్న విషయం బాహ్య ప్రపంచానికి తెలిసింది.. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతో పోలీసులు పనిచేస్తుండగా వరుస సంఘటనలతో కీలక సెంట్రల్‌కమిటీ నేతలు దుర్మరణం చెంది పార్టీ కోలుకోలేని స్థితిలోకి వెళ్లింది.. ఈక్రమంలోనే ఏవీబీ నుంచి ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి వచ్చే రంపచోడవరం డివిజన్‌లోకి మావోయిస్టు పార్టీ కీలక నేతలు వరుస కడుతున్నారని పోలీసలు గుర్తించారు. ఈక్రమంలోనే ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు కీలక నాయకుడిగా ఉన్న చలపతిరావు అలియాస్ చలపతి కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం డివిజన్ చింతూరు ఏజెన్సీ ప్రాంతం ముక్కాళి అటవీప్రాంతంలో జరిగింది. ఆ తరువాత ఇదే జిల్లాలోని వై.రామవరం ఏజెన్సీ ప్రాంతంలోని యార్లగడ్డ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఈప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది.. కగార్ ఆపరేషన్‌లో భాగంగా గ్రేహౌండ్స్ బలగాలు రంపచోడవరం డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తుండడానికి కారణం ప్రధానంగా ఈ ప్రాంతంలోకి గత కొంతకాలంగా మావోయిస్తులు వస్తుండడం కారణంగా నిలుస్తోందంటున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతి పరిజ్ఞానంతో మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా పెట్టిన పోలీసులు దట్టమైన అడవుల్లో మావోల ప్రతీ కదలికను ఇట్టే పసిగడుతున్నట్లు తెలుస్తోంది. దట్టమైన అడవుల్లో సైతం థర్మల్ డ్రోన్ల సాయంతో మావోల కదలికలను పసిగట్టగలుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం నుంచి అల్లూరి జిల్లాలోని రంపచోడవరం డివిజన్‌లోకి అటవీమార్గం ద్వారా ఇటీవల కాలంలో వచ్చిన పలువురు మావోయిస్టు పార్టీ కీలకనేతలు ఎదురు కాల్పుల్లో మృతిచెందారు. రంపచోడవరం సమీపంలోని మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు ఇద్దరు మృతి చెందడం కూడా మావోలు మరో మార్గంలేని స్థితిలోనే రంపచోడవరం డివిజన్‌లో తలదాచుకుని మృత్యువాతపడ్డారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# పాదయాత్రకు రిహార్సల్స్...

విజయవాడ, జూన్ 20, వైసీపీ అధినేత జగన్ మరొకసారి పాదయాత్ర చేయడానికి సిద్ధమయ్యారు. అందుకోసమే ట్రయల్ గా ఇప్పుడు జిల్లాలను పర్యటిస్తున్నారట. ప్రజల్లో తనకు ఉన్న ఇమేజ్ తగ్గిందా? లేదా? అన్న అంచనాలను వేసుకోవడానికే జగన్ ఈ రకమైన పర్యటనలు చేపట్టినట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అన్ని ప్రాంతాల్లో తాను పర్యటించిన తర్వాత పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని జగన్ భావిస్తున్నారని తెలిసింది. 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన యాత్ర సక్సెస్ అయి అధికారం దక్కడంతో ఈసారి కూడా అదే ఫార్ములాతో వెళ్లాలన్నది జగన్ అభిప్రాయంగా ఉంది. అయితే ఏ సమయంలో పాదయత్ర నిర్వహిచాలన్నది ఇంకా నిర్ణయించకపోయినా 2027 లో యాత్రకు శ్రీకారం చుట్టే అవకాశముందని సీనియర్ నేతలు ఒకరు తెలిపారు. వైఎస్ జగన్ మళ్లీ పాదయాత్రతో జనంలోకి వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. రాయలసీమలో తన గ్రాఫ్ పెరిగిందని జగన్ భావిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరికి వెళ్లినప్పుడు చివరకు తాను ప్రయాణించే హెలికాప్టర్ కూడా ధ్వంసమయింది. అలాగే తిరుపతిలో తొక్కిసలాట జరిగి మరణించినప్పుడు పార్టీ కార్యకర్తలు విపరీతంగా వచ్చారు. ఇక కడప తన సొంత జిల్లా కావడంతో ఈసారి తనకు ప్రజలు అండగా నిలబడతారని భావిస్తున్నారు. కర్నూలు జిల్లాకు వెళ్లినప్పుడు నంద్యాల ప్రాంతంలో కూడా జనం పోటెత్తారు. దీంతో రాయలసీమలో ఇక తనకు ఇబ్బంది లేదని, తిరిగి తన ఇమేజ్ బిల్డప్ అయిందని జగన్ పూర్తిగా విశ్వసిస్తున్నారు. తన పాలనకు, ప్రస్తుతకూటమి పాలనకు బేరీజు వేసుకున్న ప్రజలు క్రమంగా తనవైపునకు సీమలో తిరుగుతున్నారని భావిస్తున్నారు. పొదిలి, పల్నాడు పర్యటనలు సక్సెస్ కావడంతో ఇక ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో అనూహ్య స్పందన లభించింది. చివరకు పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ కూడా జరిగింది. జనం హెలికాప్టర్ ల్యాండ్ అయిన దగ్గరనుంచితిరిగి టేకాఫ్ అయ్యేంత వరకూ తన వెంటే ఉండటంతో ఆ జిల్లాపై కూడా భరోసా వచ్చింది. తెనాలి పర్యటనకు వెళ్లినప్పుడు కూడా నం పోటెత్తారు. తాజాగా పల్నాడు జిల్లాలో పర్యటన కూడా ఫుల్లు సక్సెస్ అయిందని వైసీపీ వర్గాలే కాదు అందరూ ఒప్పుకుంటున్నారు. రెంటపాళ్ల గ్రామానికి చేరుకోవాలంటే ఆరు గంటల సమయం పట్టిందంటే అడుగడుగునా జగన్ ను కార్యకర్తలు ఎలా కాళ్లకు అడ్డంపడ్డారన్నది అర్థం అవుతుంది. రాజధాని అమరావతి పక్కన ఉన్న గుంటూరు జిల్లాలో తన పర్యటన గ్రాండ్ సక్సెస్ కావడంతో ఇక జగన్ ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించాల్సి ఉంది. శ్రీకాకుళం, విశాఖపట్నంలో పార్టీ బలహీనంగా ఉందని జగన్ వివిధ నివేదికల ద్వారా తెప్పించుకుని దానిని సెట్ రైట్ చేసి అక్కడ బలమైన నాయకత్వాన్ని ఏర్పాటుచేసిన తర్వాత ఆ జిల్లాలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారని తెలిసింది. ఇక గెలుపునకు ఖచ్చితంగా అత్యధిక స్థానాలు సాధించాల్సిన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల్లో కూడా జగన్ వివిధ దశల్లో పర్యటించిన తర్వాత పాదయాత్ర మొదలు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. పాదయాత్ర ద్వారా అయితేనే తాను ప్రజల్లోకి సులువుగా వెళ్లగలనని, వారిని కలుసుకోవడంతో పాటు నేరుగా కనెక్ట్ అయి వారితో ఇంటరాక్ట్ అయితే వచ్చే ఫలితం అనుకూలంగా వస్తుందని జగన్ అంచనా వేస్తున్నారు. దీంతో పాటు పార్టీలో ఎక్కడెక్కడ ఏ రకమైన లోపాలున్నాయన్నది కూడా గుర్తించేందుకు పాదయాత్ర ఉపయోగపడుతుందని జగన్ భావిస్తున్నారు. అయితే ప్రభుత్వంపై ఇంకా బాగా వ్యతిరేకత పెరిగిన తర్వాత మాత్రమే పాదయాత్ర చేపడితే మంచి ఊపు లభిస్తుందని ఆయన భావిస్తున్నారు. అందుకోసమే ముందుగా అన్ని జిల్లాల్లో పర్యటనలు చేసిన తర్వాత మంచి ముహూర్తం చూసుకుని 2027లో పాదయాత్ర మొదలుపెట్టి ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్న ఆలోచనలో ఉన్నారని తెలిసింది. ఈసారి కూడా గతంలో మాదిరిగా తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాతనే పాదయాత్ర ప్రారంభించాలని ఆయన భావిస్తున్నారు. పాదయాత్ర రోడ్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదు కానీ బహుశ ఈసారి ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకూ జగన్ పాదయాత్ర చేస్తారన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. మరి పాదయాత్ర మరోసారి అధికారాన్ని తెచ్చిపెడుతుందా? లేదా? అన్నది మాత్రంచూడాల్సి ఉంది.

## జూలై 1 నుంచి అంగన్వాడీలో మార్పులు

తిరుపతి, జూన్ 20 ఆంధ్రప్రదేశ్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణీ విధానంలో మార్పులు రానున్నాయి. కేంద్రం ఫేస్ రికగ్నిషన్ గుర్తింపును తప్పనిసరి చేసింది. జూలై 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. 3-6 ఏళ్ల పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఇది వర్తిస్తుంది. పౌష్టికాహారం పంపిణీలో మరింత పారదర్శకత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారం తీసుకునే పిల్లల వివరాలను నమోదు చేస్తారు. ఆగస్టు 1 నుంచి గర్భిణులు, పిల్లల నమోదులో కూడా ముఖ గుర్తింపు తప్పనిసరి. ఈ మేరకు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది.పోషణ ట్రాకర్‌లో ఫేస్ రికగ్నిషన్ ఆధారిత సేవలను అమలు చేయనున్నారు. ఈ నెల 30 నుంచి లబ్ధిదారుల ప్రొఫైల్‌లో ఫేస్ అథెంటికేషన్ ఫీచర్ అందుబాటులోకి వస్తుంది. దీంతో పౌష్టికాహారం పంపిణీ సమయంలో ఈఖీూ (ఫోటో క్యాప్చరింగ్, ఈ-కేవైసీ) తప్పనిసరి అవుతుంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కొత్త విధానం వల్ల ఆహార పంపిణీలో మరింత కచ్చితత్వం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం మరో వినూత్నమైన ఆలోచన చేసింది.. అంగన్‌వాడీ సెంటర్ల కోసం కంటెయినర్లను వాడుకలోకి తీసుకొస్తోంది. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల కోసం పక్కా భవనం కట్టాలంటే ఎక్కువ సమయం పడుతోంది. అందుకేప్రభుత్వం కంటెయినర్లలో సెంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే పార్వతీపురం మన్యంలోని గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలను కంటెయినర్లలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా అంగన్‌వాడీ కేంద్రాల కోసం కంటెయినర్లను సిద్ధం చేశారు అధికారులు. వీటిలో రెండు గదులు, బాత్రూమ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. దీని కోసం రూ.10 లక్షలు అవుతోందని అధికారులు చెబుతున్నారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే ఆహారం గురించి కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి మరింత రుచికరమైన, ఎక్కువ పోషకాలుండే ఆహారం అందించాలని నిర్ణయించారు.. ఈ మేరకు 3-6 ఏళ్ల వయసున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేస్తున్నారు. ప్రతివారం రెండు రోజులు మధ్యాహ్నం వేళ ఎగ్ ఫ్రైడ్‌రైస్‌తో పాటుగా అదేరోజు ఉదయం టిఫిన్‌లో ఉడికించిన శనగలు అందిస్తారు. అన్ని కూరలు, పప్పులో మునగ పొడిని వినియోగిస్తారు.. బాలామృతంలోనూ చక్కెర స్థాయిని తగ్గించి కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించారు. అంతేకాదు బాలామృతంలో మార్పులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. పిల్లలకు అందించాల్సిన పోషకాలతో బాలామృతంలో మార్పులు చేసే బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో అంగన్‌వాడీలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.

## టోలి చౌకిలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

హైదరాబాద్ నగర సిపి సివి ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారా అమౌంట్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి,4 ఏసీపీలు, 15 సీఐ,18 ఎస్ఐల తో పాటు 300 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 300 ఇండ్లను తనిఖీ చేసిన పిమ్మట 28 మంది ఆఫ్రికాకు చెందిన వారి పాస్పోర్ట్స్ తనిఖీ కోసం పోలీస్ స్టేషన్కు తీసుకొని వెళ్లారు. సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను కూడా పోలీసులు జప్తు చేశారు. మరో ఇంట్లో అక్రమంగా పెట్టుకున్న సిలిండర్లు కూడా జప్తు చేశారు. పాస్పోర్ట్ వ్యాలిడిటీ సరిగ్గా లేని వారిపై కేసులు చేస్తామని గోల్కొండ ఏసిపి ఫయాజ్ తెలిపారు

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దా పీట

**గ్రామీణ క్రీడాకారులను వేలికి తీయడానికే సీఎం కప్**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల లో ఆర్చరీ అకాడమీ ప్రారంభించిన ప్రభుత్వ విప్, శాప్ ఛైర్మెన్**

**వేములవాడ మినీ స్టేడియం పనులు ముడాపల్లి లో స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన విప్, శాప్ ఛైర్మెన్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 20 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో ఆర్చరీ అకాడమీ ప్రారంభించారు...వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం పనులు,సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ ఘాట్ వద్ద, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు..వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు...మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియంలో నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడ%శీ% జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్చరీ అకాడమీనీ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.. ప్రజా ప్రభుత్వంలో కోరుట్ల,వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో 5 ఎకరాలు స్టేడియం నిర్మాణం కోసంమంజూరి చేయడం జరిగిందన్నారు.ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు.. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.క్రీడాకారులు జీవితంలో



ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు

శివ సేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి అన్నారు.గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు. వారు 10 సంవత్సరాల కాలంల క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్టు తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అభ్యర్దుల అందోళన

రంగారెడ్డి రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు అసిస్టెంట్ వార్డెన్ పోస్టులకు అప్లై చేసుకున్న అభ్యర్థులు ఆందోళన కు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టళ్లకు సంబంధించి ఇంటర్వ్యూలు వర్సిటీ నిర్వహించనుంది. మహిళలకు 10 , పురుషులకు 10 అసిస్టెంట్ వార్డెన్ ఉద్యోగాలకు వర్సిటీ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇంటర్వ్యూ వాయిదా వేశారని ఆరోపిస్తూ అభ్యర్దులు ... ఆందోళనకు దిగారు.

# ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు

విజయవాడ, జూన్ 20, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం శుభవార్త తెలిపింది. పీఎం ఈ-బస్ సేవా పథకం కింద ఏపీఎస్ఆర్టీసీకి 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. రాష్ట్రంలోని 11 నగరాల్లో ఈ బస్సులు తిరుగుతాయి. పుణెకు చెందిన పినాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ వీటిని నడుపుతుంది. ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆర్టీసీ సిద్ధమైంది. మూడు నెలల్లో బస్సులను రోడ్డెక్కించాలని ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. డీజిల్, సీఎన్జీ బస్సులకు బదులు ఎలక్ట్రిక్ బస్సులనే కొనాలని ప్రభుత్వం యోచిస్తోంది.కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు తీపికబురు చెప్పింది.. పీఎం ఈ-బస్ సేవా పథకం కింద ఏపీఎస్ఆర్టీసీ 750 ఎలక్ట్రిక్ బస్సులు తీసుకోనుంది. ఈ బస్సుల కోసం రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సీఎస్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు.. రాష్ట్రంలోని 11 నగరాల్లో ఈ బస్సులు తిరుగుతాయి. పుణెకు చెందిన పినాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ వీటిని నడుపుతుంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ బస్సుల కోసం ఎస్ఎల్ఎస్సీ ద్వారా ప్రతిపాదనలు పంపాలి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో విద్యుత్తు, రవాణా, ఆర్థిక, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులు ఉంటారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి కూడా సభ్యుడిగా ఉంటారు. ఆర్టీసీ ఎండీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) ధరలతో నడుపుతారు.రాష్ట్రంలోని 11 నగరాల్లో ఎలక్ట్రిక్ బస్సుల కోసం గతేడాది సెప్టెంబర్ 26న ప్రతిపాదనలు పంపారు. దీనిని కేంద్రం ఆమోదించింది. కేంద్రం మొదటి దశలో 750 బస్సులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయింది.. కాంట్రాక్టర్ కూడా ఎంపికయ్యారు. నగరాల్లో 12 మీటర్లు, 9 మీటర్లు పొడవు ఉన్న రెండు రకాల ఏసీ సిటీ బస్సులు తిరిగేలా ప్లాన్ చేశారు. మొదటి దశలో 750 బస్సుల్లో 9 మీటర్ల పొడవున్న ఏసీ బస్సులు 129 ఉంటే.. వీటికి కిలోమీటరుకు రూ.62.17 చొప్పున అద్దె చెల్లిస్తారు. అలాగే 12 మీటర్ల పొడవున్న ఏసీ బస్సులు 621 ఉంటే.. వీటికి కిలోమీటరుకు రూ.72.55 చెల్లిస్తారు. ంఖూఖీఅ 11 నగరాల్లోని 12 డిపోల వద్ద ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సిద్ధమైంది.విశాఖపట్నానికి 100 సిటీ బస్సులు, సింహపురి డిపోకు 50, గాజువాక డిపోకు 50 బస్సులు కేటాయించారు. విజయవాడకు 100 బస్సులు రానున్నాయి. ఇవన్నీ విద్యాధరపురం డిపోకు కేటాయించారు. కాకినాడ, రాజమహేంద్రవరం, కడప, అనంతపురం డిపోలకు 50 బస్సుల చొప్పున కేటాయించారు. గుంటూరు నగరంలో గుంటూరు -2 డిపోకు 100 బస్సులు రానున్నాయి. అమరావతి కోసం 50 సిటీ బస్సులు కేటాయించారు. నెల్లూరు టౌన్లో నెల్లూరు -2 డిపోకు 100 బస్సులు, కర్నూలు - 2 డిపోకు 50 బస్సులు వస్తాయి.రాజధాని అమరావతిలో తిరిగేందుకు మంగళగిరి డిపోకు 50 సిటీ బస్సులు ఇస్తారు. తిరుపతిలో మంగళం డిపోకు 50 బస్సులు రానున్నాయి.కొత్త బస్సులు వస్తుండటంతో సిబ్బంది అవసరం అవుతుంది.. అందుకే ఆర్టీసీ సిబ్బంది నియామకంపై ఫోకస్ పెట్టింది. డిపోల్లో సిబ్బందిని ఏ విధంగా నియమించాలో నిర్ణయిస్తారు. ఈ విషయంపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటారు. దానిని అమలు చేస్తారు. మూడు నెలల్లో అన్ని ఏర్పాట్లు చేసి, బస్సులను రోడ్డెక్కించాలని ఆర్టీసీ నిర్ణయించింది. అంతేకాదు రాష్ట్రంలో కొత్త డిపోలను సిద్ధం చేసే పనిలో ఉన్నారు. డీజిల్, సీఎన్జీ బస్సుల్ని కొనడం ఆపేసి.. అన్ని ఎలక్ట్రిక్ బస్సులనే కొనాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

## యోగాతో ఒత్తిడి



నందికొట్కూరు యోగాతో మానసిక ఆరోగ్యం సాధ్యమని సచివాలయం సిబ్బంది. అశోక్ మరియు లోకేష్ అన్నారు. నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ మేజర్ పంచాయతీ పరిధిలో పొదుపు మహిళసంఘాలను భాగస్వాములను చేసి వారితో యోగాసనాలు చేయించారు. అనంతరం మహిళా సంఘాలతోమాట్లాడుతూ ఎనిమిది అంగాలు కలిగిన యోగ సాధానాను అష్టాంగ యోగం అంటారు. వాటిలో మొదటి ఐదు బహిరంగ సాధనాలని, మిగిలిన మూడు అంతరనీగ సాధానాలని పేర్కొంటారు. యమ నియమాలు సాధకులకు నైతిక క్రమశిక్షణ చేకూర్చితే ఆసన్న ప్రాణాయామాలు సాధకుల శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆసనం అంటే శరీరాన్ని ఒకే స్థితిలో నిశ్చలంగా వంచగలగడం. ప్రాణామయ సాధన అంటే మనం పిలిచే ప్రాణవాయువులను వివిధ విధాలుగా బిగబట్టి, వదులుతూ చేసే ఆయామం ప్రత్యహారం, అంటే సాధకుల తమ పంచేంద్రియాలను మనసును విషయ వాంఛలకు దూరంగా ఉంచడం. మనసును నిరంతరం ఒకే విషయం మీద లగ్నం చేయడాన్ని ధ్యానం అని పిలుస్తారు. ఈ సందర్భంగా యోగాతో కలిగే లాభాలను వివరించారు.

# జగన్ టీజింగ్ ఇలా...

విజయవాడ, జూన్ 20, రాజకీయ నాయకులు విమర్శలు నేరుగా చేసుకుంటారు. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత.. మీడియా ప్రాబల్యం పెరిగిపోయిన తర్వాత.. రాజకీయ నాయకులు పరోక్షంగా విమర్శలు చేసుకుంటున్నారు. జనాలకు కాస్త వినోదాన్ని అందివ్వడానికి దానికి సెటైర్లు కూడా జోడిస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేరిపోయారు.అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే వచ్చిన తర్వాత.. వైసిపి పై ఒత్తిడి పెరిగిపోయింది. అంతస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ ఇలాంటి తీర్పు ఏమిటని జగన్ మోహన్ రెడ్డి లోను ఆగ్రహం పెరిగిపోయింది. ఈ క్రమంలోనే జగన్మోహన్ రెడ్డి 2.0 ను ప్రజలకు చూపిస్తున్నారు. కాకపోతే అది శాంపిల్ మాత్రమే నట. అసలు సినిమా మునుముందు ఉంటుందట. అదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి ఇటీవల జరిగిన సభలలో ప్రస్తావించారు. బాబు నాయుడు పై నేరుగానే విమర్శలు చేశారు. అయితే ఆయన విమర్శలు చేస్తున్నప్పుడు పవన్ కళ్యాణ్ లేదా భారతీయ జనతా పార్టీ ప్రస్తావన తీసుకురాకపోవడం విశేషం. కేవలం చంద్రబాబు నాయుడు, రెడ్ బుక్ రాజ్యాంగం మీద మాత్రమే ఆయన విమర్శలు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యటన తర్వాత.. జగన్మోహన్ రెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పై ఓపెన్ గానే విమర్శ చేసిన జగన్మోహన్ రెడ్డి.. ఒక సందర్భంలో మాత్రం పరోక్షమైన దారిని ఎంచుకున్నారు.జగన్మోహన్ రెడ్డి తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చంద్రబాబు నాయుడు మీద కొన్ని సందర్భాలలో ఓపెన్ గానే విమర్శలు చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేదు.. తెలుగుదేశం పార్టీ నాయకుల వ్యవహారాలు అడ్డగోలుగా కొనసాగుతున్నాయని.. రాజ్యాంగం బదులుగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. తన పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారని.. నాయకులను పోలీస్ స్టేషన్లో వేసి ఇబ్బంది పెడుతున్నారని.. ఇలాంటి వ్యవహారాలు ప్రభుత్వానికి ఎంత మాత్రం మంచివి కావని జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇక పాఠశాలల విషయంలో, అమ్మ ఒడి విషయంలో, జగన్మోహన్ రెడ్డి వేరే లెవెల్లో విమర్శలు చేశారు.." చంద్రబాబు చేసిన పనిని మనం అభినందించి తీరాలి. ఎందుకంటే అమ్మ ఒడి లో 2000 తగ్గించినాడు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తగ్గించి.. వాటి స్థానంలో ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలను పెంచినాడు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసుకోమని చెప్పినాడు. ఇక విద్యుత్ చార్జీల విషయంలో చెప్పాల్సిన పనిలేదు. ప్రజలనుంచి 16 వేల కోట్లను వసూలు చేసినాడు. అడ్డగోలుగా అప్పులు తెచ్చినాడు. ఈ విషయంలో చంద్రబాబును కచ్చితంగా మనం అభినందించాలని" జగన్మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా విమర్శలు చేశారు. సాధారణంగా ఆగ్రహంతో.. దూకుడుతనంతో చంద్రబాబును విమర్శించే జగన్మోహన్ రెడ్డి.. తన తీరుకు వ్యతిరేకంగా.. ఇలా వ్యూహాత్మకంగా విమర్శలు చేయడానికి వైసిపి శ్రేణులు స్వాగతిస్తున్నాయి. అంతేకాదు జగన్మోహన్ రెడ్డిలో కొత్త కోణాన్ని చూస్తున్నామని వ్యాఖ్యానిస్తున్నాయి. చంద్రబాబుపై జగన్మోహన్ రెడ్డి చేసిన విమర్శలతాలూకూ సంబంధించిన వీడియోలను వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నాయి.

# ఇమడలేకపోతున్న ఈటెల



హైదరాబాద్, జూన్ 20,ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆయన అందులో ఇమడలేకపోతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఇప్పుడే ఆ పనిచేయకపోవచ్చు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడే ఛాన్స్ ఉందని అంటున్నారు. నిజానికి బీజేపీ సిద్ధాంతాలకు ఈటల ఆలోచనలకు అసలు పొంతన లేదు. ఈటల రాజేందర్ మావోయిస్టు ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రి కాగలిగారు. బీఆర్ఎస్ లో ఉద్యమకాలం నుంచి పనిచేసి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు కూడా కేసీఆర్ ఈటల రాజేందర్ కు ప్రయారిటీ ఇచ్చారు. శాసనసభలో పార్టీ నేతగా అవకాశం కల్పించారు తర్వాత కేసీఆర్ వైఖరి వల్లనో, తనకు మంత్రి పదవి ఇచ్చినా తన మాటలు చెల్లుబాటు కావడం లేదన్న అక్కసుతోనే ఈటల రాజేందర్ గులాబీ పార్టీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. కేసీఆర్ కు కాలేలా మాటలు మాట్టాడటంతో కేబినెట్ నుంచి బయటకు పంపారు. దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరాలనుకున్నప్పటికీ అక్కడ తనకు రక్షణ లేదని భావించి ఈటల రాజేందర్ బీజేపీలో అనివార్యంగా చేరాల్సి వచ్చింది. బీజేపీ కేంద్రంలో ఉండటం, తనపై భూముల ఆక్రమణల కేసులు నమోదు కావడంతో ఊపిరి సలపని పరిస్థితుల్లో కమలం పార్టీలో సేద తీరేందుకు సిద్ధమయ్యారు. బీజేపీలో రాను రాను తన పరిస్థితి ఏంటో తెలిసిపోయింది. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి సీనియర్ నేతలను దాటి తనకు అందే అవకాశాలు అంతంత మాత్రమేనన్న అంచనాకు వచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలిచినప్పుడు కూడా ఈటల రాజేందర్ అప్పటి ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడారంటున్నారు. అంతటితో ఆగకుండా తనతో బీఆర్ఎస్ నేతలకు మంచి సంబంధాలున్నాయన్నఈటల, కేసీఆర్ మినహా తనతో అందరూ మాట్లాడుతున్నారని ఒక ఛానెల్ ఇంటర్వ్యూలో చెబుతూ బీజేపీకి సిగ్నల్స్ పరోక్షంగా పంపినట్లయిందని అంటున్నారు. తనకు ప్రాధాన్యత దక్కకుంటే పార్టీ వీడతానని కూడా చెప్పకనే ఆయనచెప్పినట్లు స్పష్టమవుతుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా తనకు రానివ్వకుండా కొందరు అడ్డంపడ్డారని అందుకే బీజేపీలో ఉండి కేవలం పార్లమెంటు సభ్యుడిగానే మిగిలి పోవాల్సి ఉంటుందని ఆయన ఒక అభిప్రాయానికి వచ్చినట్లుచెబుతున్నారు. 2024లో జరిగినలోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్థిగా బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో తన వల్లనే ఎనిమిది పార్లమెంటు స్థానాలు తెలంగాణలో బీజేపీకి వచ్చాయన్న నమ్మకంతో ఉన్న ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి పదవిపై ఆశలు పెంచుకున్నారు. కానీ మోదీ ఈటల వైపు చూడలేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవి వరించింది. బీజేపీలో ఉంటే తన రాజకీయ ఎదుగుదల ఉండదని భావిస్తున్న ఈటల రాజేందర్ ఎంపీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో కూడా తాను ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు అర్థమయింది. బీజేపీలో కొనసాగితే తనకు భవిష్యత్ లోనూ పదవియోగం లభించదని భావించి ఆయన బీజేపీ నుంచి బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అంటున్నారు. ఈటల రాకను బీఆర్ఎస్ నేతలు కూడా కోరుకుంటుండటంతో ఆయన చేరిక ఎంతో దూరం లేదంటున్నారు.

# పైసలు రాని శాఖ సురేఖది...

# కొండా మురళీ హాట్ కామెంట్స్

వరంగల్, జూన్ 20, మంత్రులకు ఆదాయం ఉండదా? ముఖ్యంగా దేవాదాయ శాఖ, అటవీ శాఖ, పర్యావరణ శాఖలను పర్యవేక్షించే మంత్రికి ఇన్ కం అసలే ఉండదా? ఒకవేళ ఆ శాఖను గనుక ఒక మహిళ పర్యవేక్షిస్తే.. ఆమెకు డబ్బు భర్తనే పంపాలా? అంటే ఈ ప్రశ్నలకు అవును అనే సమాధానం చెబుతున్నారు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా తెరపైకి వచ్చారు కొండా మురళి. అంతకుముందు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాయంపేట నియోజకవర్గ రాజకీయాలను ఆయన శాసించారు. కాలక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో ఆయనకు విరోధం ఏర్పడింది. అది కాస్త తారాస్థాయి దాకా వెళ్ళింది. ఒకానొక దశలో కొండా మురళి ఇబ్బంది పడుతున్న క్రమంలో.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆయన భార్య కొండా సురేఖ శాయంపేట ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో కొండా మురళి ఎమ్మెల్సీ అయ్యారు. డిసిసిబి చైర్మన్ గా కూడా పనిచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డితో కొంత కాలం పాటు కొండా సురేఖ ప్రయాణం చేశారు. ఆ తర్వాత బయటకు వచ్చారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో మురళి, సురేఖ గులాబీ కండువా కప్పుకున్నారు.2018లో జన ఎన్నికల్లో కొండా సురేఖకు టికెట్ దక్కకపోవడంతో ఆమె తన రాజకీయ ప్రయాణాన్ని మళ్ళీ కాంగ్రెస్ పార్టీతో కొనసాగించాల్సి వచ్చింది. ఇక ఇటీవల ఎన్నికల్లో కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. ప్రస్తుతం ఆమె పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఆమధ్య భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పై కొండ సురేఖ చేసిన ఆరోపణలు తీవ్రస్థాయిలో దుమారం రేపాయి. తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. ఆ తర్వాత ఇటీవల మంత్రులు డబ్బులు తీసుకుంటారని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కూడా ప్రకంపనలను సృష్టించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతంగా ఆమెకు ఇబ్బంది తీసుకొస్తున్న క్రమంలో.. ఇటీవల కాలంలో ఆమె కాస్త నిశ్శబ్దంగా ఉన్నారు. వరంగల్ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో సురేఖ భర్త మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చాలా రోజుల తర్వాత మురళి ఉత్సాహంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు." మంత్రి పదవి పోతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. రేవంతన్న ఉండంగా, పైన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఉండంగా కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోతుంది.. ఎక్కడికీ పోదు. అసలు ఆమెకు పైసలు వచ్చే శాఖలు లేవు. దేవాదా శాఖలో డబ్బులు రావు. పర్యావరణ శాఖలో పైసలు వచ్చే మార్గం లేదు. అటవీ శాఖ పూర్తిగా కేంద్రం ఆధీనంలో ఉంటుంది.కెసిఆర్ ఉన్నప్పుడు పర్యావరణ శాఖ పచ్చగా ఉన్నట్టు కనపడేది. ఆ తర్వాత అది మాయమైంది. కెసిఆర్ ఏదో భ్రమ కల్పించిండు. కొండా సురేఖకు నేనే నెలకు 5 లక్షల పంపిస్తా. ఆమె ఖర్చులకోసం ఉంటాయని డబ్బులు ఇచ్చేస్తా." అని మురళి వ్యాఖ్యానించారు. ఇటీవల సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచిన కొండా సురేఖ ఇప్పుడు సైలెంట్ కాగా.. ఆమె భర్త కొండా మురళి మాత్రం ఒక్కసారిగా కీలక వ్యాఖ్యలు చేశారు. తన భార్యను ఉద్దేశించి, ఆమె మంత్రి పదవిని ఉద్దేశించి ఓపెన్ గా మాట్లాడేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను గులాబీ అనుకూల సోషల్ మీడియా విపరీతంగా వైరల్ చేస్తోంది. ఇటీవల సురేఖ.. ఇప్పుడు మురళి కేవలం డబ్బులు గురించి

# బనకచర్ల ప్రాజెక్టు చుట్టూ రాజకీయం

హైదరాబాద్, జూన్ 20, బనకచర్ల ప్రాజెక్టు అనగానే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద ప్రాజెక్టుగా చర్చల్లో నలుగుతోంది. అయితే ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టే రాజకీయాస్త్రంగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రాజెక్టు విషయంలో తమ వైఖరిపై కుండబద్దలు కొట్టినట్లు వ్యవహరిస్తున్నాయో, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు కూడా అదే పట్టుదలతో వ్యవహారం నడుపుతున్నాయి. ఈ ప్రాజెక్టు అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వర్సెస్ జగన్మోహన్ రెడ్డి మధ్య, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ మధ్య పొలిటికల్ వార్‌గా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతర్గతంగా రాజకీయ దుమారం రేపుతోన్న బనకచర్ల ప్రాజెక్టును రాజకీయంగా ఎలా ఉపయోగపడుతుందా అన్న కోణంలోనే నేతలు ఆలోచన ఉన్నట్టు స్పష్టమవుతోంది.బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రేవంత్ రెడ్డి, ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు తీరని నష్టంగా అభివర్ణిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ అని పదే పదే చెబుతున్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చేసిన ద్రోహంగా చిత్రీకరించి, ప్రజల్లో కేసీఆర్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆరోపణలే కాకుండా, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో గోదావరి జలాలపై రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 2017, 2019లో జరిగిన సమావేశాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అంగీకరించారన్నది రేవంత్ రెడ్డి ప్రధాన ఆరోపణ. ఇది తెలంగాణ ప్రయోజనాలను కాలరాయడమే కాకుండా, తెలంగాణను వెన్నుపోటు పొడవడమే అని కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను చిత్రీకరించి రాజకీయంగా దెబ్బకొట్టే వ్యూహంతో రేవంత్ ముందుకు సాగుతున్నారు.బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గోదావరి జలాలు తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. గతంలో ఓ మాట, ఇప్పుడు ఓ మాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని రేవంత్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు అనుమతులు రాకుండా చూస్తామని ప్రకటించారు. టెక్నికల్‌గా, పొలిటికల్‌గా, లీగల్‌గా అడ్డుకుంటామని చెబుతున్నారు. తద్వారా తెలంగాణ పరిరక్షకుడిని తానేనని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తాను తెలంగాణ పరిరక్షకుడిగా, కేసీఆర్‌ను తెలంగాణ ద్రోహిగా చిత్రీకరించడమన్నది రేవంత్ రెడ్డి వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందాన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తమ ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తూనే, అటు జాతీయ స్థాయిలో బీజేపీని కూడా ఈ ప్రాజెక్టు విషయంలో దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అడ్డుకునే విషయంలో అఖిలపక్ష సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఆహ్వానిస్తే హాజరు కాలేదని రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పట్ల చిత్తశుద్ధి లేదని ఆక్షేపించారు. ఈ సమావేశం జరుగుతున్నప్పుడే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను రహస్యంగా కలవడం వెనుక మతలబేంటని ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ ప్రయోజనాలకు కిషన్ రెడ్డి ఆటంకంగా మారారన్న విమర్శలు చేశారు. మోదీ-చంద్రబాబు బంధం కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ఆంధ్రాకు వత్తాసు పలుకుతున్నట్లు రేవంత్ విమర్శలు చేశారు. తద్వారా బీజేపీ కూడా తెలంగాణ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం గమనార్హం.తెలంగాణలో బనకచర్ల ప్రాజెక్టు రాజకీయ మంటలు రేపుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ప్రాజెక్టు రాజకీయాస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుందని చెబుతోన్న చంద్రబాబు, తానే రాయలసీమ పరిరక్షకుడిగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత వై.ఎస్. జగన్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిందని చంద్రబాబు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు పొందే విషయంలో జగన్ ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. జగన్ ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రయోజనాలను విస్మరించారని చెబుతున్నారు. జగన్ తన సొంత జిల్లా కడపకే ఏం చేయలేనిది, రాయలసీమ ప్రాంతానికి ఏం చేస్తారన్నది చంద్రబాబు ప్రశ్న. తద్వారా జగన్ రాయలసీమకు ద్రోహిగా జగన్‌ను ఎత్తిచూపే ప్రయత్నాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రారంభించారు. తమ ప్రభుత్వం రాగానే రాయలసీమ ప్రయోజనాలను పరిరక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో దూకుడుగా తాము ముందుకు వెళుతున్నామనే సంకేతాలు ఇచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు.

ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ప్రయోజనాలు ఇవే .తాము అధికారం చేపట్టగానే తెలంగాణ ప్రయోజనాలను రక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకే బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరతామని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పుకుని రాజకీయంగా ప్రజల మన్ననలు పొందే అవకాశం కలిగింది.అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపి కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను కాలరాసే పద్ధతిలో వ్యవహరించారని, తెలంగాణ వ్యతిరేకిగా అభివర్ణించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించింది. కేసీఆర్‌తో ఉన్న స్నేహ బంధం వల్లే జగన్ రాయలసీమ ప్రయోజనాలు మరిచిపోయి, ఈ ప్రాజెక్టు కట్టే విషయంలో అలసత్వం ప్రదర్శించారని, రాయలసీమ ద్రోహిగా జగన్‌ను చిత్రీకరించే అవకాశం చంద్రబాబుకు ఈ ప్రాజెక్టు కల్పించింది.రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తమ రాష్ట్రాల్లో సెంటిమెంట్ రేపే ఉత్ప్రేరకంగా బనకచర్ల ప్రాజెక్టు మారింది. ప్రాంతీయ సెంటిమెంట్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఇరు రాష్ట్రాల సీఎంలకు కలగడానికి కారణం బనకచర్ల ప్రాజెక్టే. బనకచర్ల ప్రాజెక్టుపై నిరంతరం చర్చ పెట్టడం ద్వారా అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలపై ప్రజలు విశ్వాసం కోల్పోయేలా చేసే అవకాశం కల్పించిందీ ప్రాజెక్టు. ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ప్రజలను తమ వైపు తిప్పుకునే అవకాశం ఈ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు అవకాశం కల్పించిందనడంలో సందేహం లేదు.బనకచర్ల ప్రాజెక్టును రెండు రాష్ట్రాల సీఎంలు ప్రధాన రాజకీయ అంశంగా మార్చడం ద్వారా రాజకీయ అజెండాను వారే డిసైడ్ చేస్తున్నారు. ఈ ఉచ్చులో ప్రతిపక్షాలు పడిపోవడం వల్ల పాలనా వైఫల్యాలు, హామీల అమలు వంటివి చర్చకు రాకుండా చూసే వ్యూహాన్ని అమలు చేసే అవకాశం కల్పించిందీ బనకచర్ల ప్రాజెక్టు. ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలను ఆత్మరక్షణలోకి పడవేసేలా చేసిందీ బనకచర్ల.

# బనకచర్లపై తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ



హైదరాబాద్, జూన్ 20, తెలుగు రాష్ట్రాల సీఎంల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్ట వ్యతిరేకమని అభివర్ణించారు. కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌కు ఢిల్లీలో అభ్యంతరాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని ఈ ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతుల ఆందోళనలు పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా రావాలని కోరారు. ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధమన్నారు. ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి పాటిల్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు, మూసీ పునరుజ్జీవానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు చట్ట వ్యతిరేకమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రజలు, రైతుల ఆందోళనలను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌కు ఢిల్లీలో వివరించిన అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. తమ అభ్యంతరాలను కేంద్ర మంత్రి పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారని.. ఇది తెలంగాణ నదీ జలాల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు గోదావరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ 1980 అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 నిబంధనలను ఉల్లంఘిస్తుందని తెలంగాణ ప్రభుత్వం బలంగా వాదిస్తోంది.బనకచర్ల ప్రాజెక్టు గోదావరి జలాలను పోలవరం నుంచి రాయలసీమకు తరలించే లక్ష్యంతో ఉంది. ఇది తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి వినియోగానికి ఆటంకం కలిగిస్తుందని తెలంగాణ వాదన. ఈ చర్య గోదావరి నది దిగువ ప్రాంతాలైన భద్రాచలం వంటి వాటిలో వరదల ప్రమాదాన్ని పెంచుతుందని, తద్వారా భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రాజెక్టులు చేపట్టే ముందు నదీ జలాల పంపకంపై స్పష్టమైన అవగాహన, ట్రైబ్యునల్ అవార్డుల ఆధారంగా అనుమతులు ఇవ్వాలని తెలంగాణ కోరుతోంది.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా చూడాలని కేంద్రాన్ని కోరారు. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదాన్ని పరిష్కరిస్తుంది. అంతేకాకుండా... ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ లింక్ ద్వారా పెన్నా బేసిన్‌కు నీటిని తీసుకెళ్లవచ్చని.. ఇచ్చంపల్లి-సాగర్ అనుసంధాన అంశంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్రానికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడమే కాకుండా.. నదీ జలాల వినియోగంపై తెలంగాణకు ఉన్న దీర్ఘకాలిక వ్యూహాన్ని తెలియజేస్తుంది. ఈ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీని త్వరలో ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ ఇచ్చారని మంత్రి తెలియజేశారుతెలంగాణలోని పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఇంకా అనుమతులు లభించలేదని.. అయితే ఏపీ ప్రాజెక్టులకే త్వరగా అనుమతులిస్తున్నారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇది తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందనే భావనను రాష్ట్రంలో పెంచుతోంది. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రాజెక్టులైన పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మడిహట్టి వంటి వాటికి నీటి కేటాయింపులు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టులు తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, రైతుల సాగునీటి అవసరాలకు అత్యంత కీలకమైనవి. ఈ సమావేశం కేవలం బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలను తెలియజేయడానికే కాకుండా.. తెలంగాణ ఎదుర్కొంటున్న ఇతర నదీ జలాల సమస్యలను, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులను కూడా చర్చించడానికి ఒక వేదికగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం, న్యాయబద్ధమైన పంపకాలు మాత్రమే నదీ జలాల వివాదాలకు శాశ్వత పరిష్కారాన్ని అందిస్తాయి. తెలంగాణ తన నీటి హక్కులను పరిరక్షించుకోవడంలో ఎలాంటి రాజీ పడదని.. అవసరమైతే న్యాయపోరాటానికి కూడా సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ విషయం గురించి మాట్లాడిన సంగతి విధితమే

# అణుయుద్ధం మొదలైనట్టేనా

ప్రపంచం అణు యుద్ధానికి చేరువలో ఉందా? తాజా పరిణామాలు చూస్తే అదే భయం కలుగుతోంది. మాట్లాడితే తమ దగ్గర అణుబాంబులు ఉన్నాయని మాట్లాడుతున్నారు. ఇరాన్ దగ్గర న్యూక్లియర్ బాంబ్స్ ఉన్నాయో లేవో తెలీదు గానీ.. పాకిస్తాన్ నుంచి తీసుకొచ్చి మరీ ఇజ్రాయెల్‌పై వేస్తాం అనేలా వార్నింగ్ ఇచ్చింది ఇరాన్.

మొన్న పాకిస్తాన్ కూడా అలాంటి బెదిరింపులకే దిగి సైలెంట్ అయింది. అంతకు ముందు ఉక్రెయిన్‌తో యుద్ధం సందర్భంగా అవసరమైతే అణుబాంబు తీస్తామన్నారు పుతిన్. దీన్ని బట్టి అర్థమవుతున్నదేంటంటే.. ముమ్మందు మిస్సైల్స్, డ్రోన్స్, ఫైటర్ జెట్స్‌తో కాదు అణుబాంబులతో యుద్ధం జరిగేది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధ తీవ్రత రోజురోజుకీ పెరుగుతుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తూ రెచ్చిపోతుంది. అయితే టెల్అవీవ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివశించే పౌరులు తక్షణమే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని తెలిపింది. ప్రజల భద్రత కోసం ఈ చెబుతున్నామని వెల్లడించింది.ఆయుధ తయారీ కేంద్రాల సమీపంలో నివశించే ప్రజలు అందరూ కూడా దయచేసి వెంటనే ఆ ప్రదేశాలను ఖాళీ చేయండి. మళ్లీ చెప్పే వరకు ఆ ప్రదేశాల దగ్గరకు రావద్దు. ఇక్కడ ఉండటం చాలా ప్రమాకరమని తెలిపింది.

అయితే టెహ్రాన్‌తో పాటు ఆయుధాలు ఉన్న ప్రతీ చోట కూడా దాడులు జరుగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఖట్జ్ వార్నింగ్ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయంతో రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడుతుందని, పశ్చిమాసియా కల్లోలం నివారించబడుతుందని ప్రపంచ దేశాలు భావిస్తున్న తరుణంలో ఒక్క రోజులోనే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించి మంగళవారం నాటికి సరిగ్గా 1000 రోజులు పూర్తి కాగా, రష్యాపై అమాంతంగా అమెరికా దీర్ఘశ్రేణి ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టం (ఎటిఎసిఎంఎస్) బాలిస్టిక్ క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించి దాడులు ముమ్మరం చేయడం విస్మయం కలిగిస్తోంది.

ఈ క్షిపణులను ఉక్రెయిన్ యుద్ధంలో వినియోగించడం ఇదే మొదటిసారి. వీటిని వినియోగించుకోడానికి అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనుమతించిన స్వల్ప కాలంలోనే ఉక్రెయిన్ అమెరికా క్షిపణులతో రష్యాపై దాడికి పాల్పడింది.ఈ క్షిపణులు రష్యాలోని 300 కిమీ దూరం వరకు లక్ష్యాన్ని సాధించగలవు.

1962 క్యూబా క్షిపణి సంక్షోభం తరువాత ఇంతవరకు అణువివాదం తలెత్తలేదు. మళ్లీ ఇప్పుడు అణువివాదం ముంచుకొస్తోంది.ఈ దాడులకు రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ దేశంపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల దాడికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడమంటే యుద్ధానికి మరింత ఆజ్యం పోయడమేనని ఆయన మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అణ్వస్త్ర వినియోగానికి సిద్ధమవుతున్నారు.

పశ్చిమ దేశాలు తమ దేశంపైకి నేరుగా దాడికి పాల్పడితే అణ్వాయుధాలు ప్రయోగించడానికి వీలుగా అణుముసాయిదాను సవరించారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏదేశమైనా తమపై దాడికి పాల్పడితే దాన్ని ఆ కూటమి దాడిగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు.

రష్యా వద్ద వేలాదిగా అణ్వాయుధాలు పోగుపడి ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో అణువార్ హెడ్స్ ఉన్న దేశం రష్యాయే. 1994లో సోవియెట్ నుంచి విడిపోయే సమయానికి ఉక్రెయిన్ వద్ద కూడా భారీగానే అణ్వాయుధాలు ఉండేవి.కానీ రష్యాతో ఒప్పందంలో భాగంగా తన అణ్వాయుధాలన్నిటినీ ఉక్రెయిన్ నాశనం చేసింది. అందుకనే అమెరికాతో పాటు అణ్వాయుధాలు ఉన్న అనేక దేశాల సాయాన్ని ఉక్రెయిన్ ఆకాంక్షిస్తోంది.

ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ అండదండలతో రష్యాపై ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని ప్రయోగించింది. ఇందులో ఐదింటిని రష్యా కూల్చేసినట్టు, మరో క్షిపణిని నాశనం చేసినట్టు రష్యా ప్రకటించింది.

ఇదిలా ఉండగా రష్యా సేనల దూకుడును తగ్గించడానికి ఉక్రెయిన్‌కు మరో ప్రమాదకర ఆయుధాన్ని అందించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. తాజాగా యాంటీ పర్సనల్ మైన్స్‌ను ఉక్రెయిన్‌కు ఇవ్వాలని బైడెన్ నిర్ణయించారు. ఇవి ఒక విధంగా మందుపాతరలు అని చెప్పవచ్చు. కీవ్ తమ భూభాగాలను కాపాడుకోవడానికి ఈ యాంటీ పర్సనల్ మైన్స్ బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు.యుద్ధం ముగిసిన తరువాత కూడా వీటిని భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడం కానీ, అవయవాలు కోల్పోవడం కానీ జరుగుతుంది. ఇలాంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా ఈ మైన్స్‌ను తయారు చేసినట్టు అమెరికా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ మందుపాతరల తయారీనే తాము నిలిపివేసినట్టు అమెరికా ప్రకటించినా ఇప్పుడు ఉక్రెయిన్‌కు వాటిని అందివ్వడానికి సిద్ధపడడం చెప్పుకోదగిన విషయం. బైడెన్ ఇలాంటి నిర్ణయాలు అకస్మాత్తుగా తీసుకున్నారన్నది ప్రశ్న. చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాకుండా అన్ని మార్గాలు మూసివేయడానికే ఈ ప్రయత్నం అన్న అభిప్రాయం ఒకటి వినిపిస్తోంది. బైడెన్ బాధ్యతల నుంచి వైదొలగక ముందే శాంతి ఒప్పందానికి విఘాతం కలిగించడం మరో అభిప్రాయం.తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉక్రెయిన్‌కు సాయం నిలిపివేస్తానని, యుద్ధం ఆపివేస్తానని ట్రంప్ ప్రకటించారు. ఇప్పుడు ఎదురవుతున్న పరిస్థితుల్లో ట్రంప్‌కు తప్పనిసరిగా ఉక్రెయిన్ పక్షాన నిలబడవలసిన పరిస్థితి ఏర్పడేలా బైడెన్ వ్యూహం రూపొందించినట్టు తెలుస్తోంది. అమెరికా తయారీ క్షిపణులను రష్యాపై దాడికి ఉక్రెయిన్ పంపించడంతో రష్యాకు సాయంగా ఉన్న ఉత్తర కొరియా రష్యాకు మరిన్ని ఆయుధాలను పంపించింది. తాజాగా 170 గన్‌లు, 240 రాకెట్లను రష్యాకు ఉత్తర కొరియా తరలించింది. అయితే ఈ ఆయుధాలను వినియోగించే సామర్థం రష్యాకు లేకపోవడంతో వారికి శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర కొరియా నుంచి సిబ్బంది అక్కడికి వెళ్లింది.తాజా పరిణామాలతో మూడో ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం పొంచి ఉందని యూరప్ దేశాలు భయపడుతున్నాయి. అలాంటి పరిస్థితి తలెత్తితే ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని స్వీడన్, ఫిన్లాండ్, నార్వే, డెన్మార్క్ తదితర దేశాలు తమ ప్రజలను హెచ్చరించాయి. స్వీడన్ ఇంటింటికీ హెచ్చరికలతో కూడిన 52 లక్షల కరపత్రాలను పంచడం ప్రారంభించింది. ఎవరైనా దాడికి పాల్పడితే దేశ పరిరక్షణకు మనమంతా సమష్టిగా, ధైర్యంగా పోరాడుదాం అన్న నినాదంతో ప్రజలకు పిలుపునిచ్చింది. ఆహారం, మంచి నీళ్లు, ఇతర అవసరాలు నిల్వచేసుకుని ఉంచుకోవాలని ప్రజలను అప్రమత్తం చేశాయి.

## అవినీతితో నిండిన ఐదు శాఖలు

హైదరాబాద్, జూన్ 20, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఉద్యోగం వస్తే బాగా లంచాలు తీసుకుని సంపాదించుకోవచ్చు అని భావిస్తున్నారు. అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ఇదే ధోరణితో ఉన్నారు. రాబోయే అవినీతి విస్పృంకల రూపం దాల్చే ప్రమాదం ఉంది. : లంచం.. అవినీతి.. ఇవి దేశాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత ప్రమాదకరమైన జబ్బు. ఇది ఉగ్రవాదం కన్నా భయంకరమైనది. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగి అంటే.. ప్రజలకు సేవ చేయాలని అనుకునేవారు. కానీ నేడు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఉద్యోగం వస్తే బాగా లంచాలు తీసుకుని సంపాదించుకోవచ్చు అని భావిస్తున్నారు. అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ఇదే ధోరణితో ఉన్నారు. రాబోయే అవినీతి విస్పృంకల రూపం దాల్చే ప్రమాదం ఉంది. ఇక ప్రజలు కూడా లంచం ఇస్తేనే ప్రభుత్వ శాఖల్లో పని అవుతుంది అన్న భావన పెరుతోంది.ప్రభుత్వ శాఖల్లో ఏ పని కావాలన్నా లంచం ఇవ్వాల్సిందే. డబ్బులు ఇస్తేనే అధికారులు పని చేస్తున్నారు. కొన్ని శాఖల్లో ఈ లంచం వందల రూపాయల్లో ఉంటే కొన్ని శాఖల్లో వేలు, తర్వాత లక్షలు, కోట్లలో కూడా ఉంది. ఇక ప్రజలు కూడా లంచాలు ఇస్తేనే పని అవుతంది అన్న బావనలో ఉన్నారు. కొందరు ధైర్యంగా ఏసీబీకి పట్టిస్తున్నారు. కఠిన శిక్షలు లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగుల తీరులో మార్పు రావడం లేదు.ఇక తెలంగాణలో అన్ని శాఖల్లో అవినీతి జరుగుతోంది. ఆ శాఖ ఈ శాఖ అనే తేడా లేకుండా ఎందెందు వెతికినా అవినీతి విస్తరించింది. అయితే కొన్ని శాఖల్లో విపరీతంగా ఉంది. ఎక్కువ అవినీతి జరిగే ఐదు శాఖలు ఇలా ఉన్నాయి.

రెవెన్యూ శాఖ..

భూమి రిజిస్ట్రేషన్, ఆస్తి బదిలీలు, భూ సంబంధిత సమస్యలలో అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తాయి. భూ రికార్డుల సవరణలు, లైసెన్స్‌లు, క్లియరెన్స్‌లలో లంచాలు ఇవ్వడం లేదా అక్రమ లావాదేవీలు జరగడం వంటి ఫిర్యాదులు ఉంటాయి.

పౌర సరఫరాల శాఖ:

రేషన్ కార్డుల పంపిణీ, సబ్సిడీ పథకాలు మరియు ఆహార ధాన్యాల సరఫరా వంటి కార్యకలాపాలలో అవినీతి ఆరోపణలు ఎదురవుతాయి. సబ్సిడీల దుర్వినియోగం లేదా నకిలీ లబ్ధిదారుల సష్టి వంటి సమస్యలు తలెత్తవచ్చు.

ఎక్సైజ్ శాఖ..

మద్యం లైసెన్స్‌లు, చట్టవిరుద్ధమైన మద్యం వ్యాపారం, ఎక్సైజ్ రెవెన్యూ సేకరణలో అవినీతి ఆరోపణలు ఉంటాయి. ఈ శాఖ మద్యం, మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలను అమలు చేస్తుంది, ఇక్కడ లంచాలు లేదా అక్రమ కార్యకలాపాలు జరిగే అవకాశం ఉంది.

రవాణా శాఖ..

వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ, రోడ్ టాక్స్ సేకరణలో అవినీతి ఆరోపణలు సాధారణం. అక్రమ రవాణా లేదా నిబంధనలను ఉల్లంఘించడానికి లంచాలు ఇవ్వడం వంటి సంఘటనలు నమోదవుతాయి.

మున్సిపల్ శాఖ:

భవన నిర్మాణ అనుమతులు, జోనింగ్ క్లియరెన్స్, మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులలో అవినీతి ఆరోపణలు తలెత్తుతాయి. కాంట్రాక్ట్‌లు, టెండర్‌లలో అవకతవకలు జరిగే అవకాశం ఉంది.

## 650 ఫోన్ల ట్యాపింగ్... జెట్ స్పీడ్ లా విచారణ

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్) ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 ప్రభాకర్ రావు అమెరికా నుంచి భారత్‌కు రావడంతో.. విచారణ జెట్ స్పీడ్‌లో కొనసాగుతుంది. ఇప్పటికే పలుమార్లు సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు.. గురువారం మరోసారి విచారణకు వెళ్లారు. దాదాపు 8 గంటలపాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు సిట్ అధికారులు. మావోయిస్టుల సానుభూతిపరులని వందల మంది ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టు గుర్తించారు. అయితే ఆ లిస్ట్ లో ఒక్కరిపై కూడా కేసులు నమోదు కాలేదు. అప్పుడు మావోయిస్టు సానుభూతిపరులు ఎలా అవుతారంటూ ప్రభాకర్ రావును సిట్ ప్రశ్నించింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు బాధితుల నుంచి సిట్ అధికారులు వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. మరికొంతమందిని విచారించారు. ఈ క్రమంలో ఇవాళ మరోసారి సిట్ ముందుకు వెళ్లనున్నారు ప్రభాకర్ రావు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు. 2023 నవంబర్ 15న 650 మంది ఫోన్లు ట్యాప్ చేసిన వ్యవహారంపై ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మావోయిస్ట్ సానుభూతిపరుల పేరుతో రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. పదవీ విరమణ పొందిన తర్వాత.. ఓఎస్డీగా ఉన్న ప్రభాకర్ రావును.. గత ప్రభుత్వ హయాంలో.. ఫోన్ లీగల్ ఇంటర్ సెప్షన్ డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడంపైనా సిట్ విచారిస్తోంది. డిజిగ్నేటెడ్ అథారిటీ హోదాలో కేవలం.. 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్లపై నిఘా పెట్టాలి. 7 రోజుల తర్వాత ఫోన్ కాల్స్‌పై నిఘా పెట్టాలంటే.. రివ్యూ కమిటీ అనుమతి పొందాలి. కానీ గడువు ముగిసినా.. ఎలాంటి అనుమతులు లేకుండా.. ఇష్టమొచ్చినట్లుగా.. చట్ట విరుద్ధంగా ఫోన్ల ట్యాపింగ్‌కు పాల్పడినట్లు గుర్తించారు. నిందితులు, బాధితుల వాంగ్మూలాల ఆధారంగా విచారణ. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులు, బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ప్రభాకర్ రావును విచారిస్తున్నారు. ఇప్పటికే.. 650 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరుపై ఆయనేం చెబుతారన్నది నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పని ప్రభాకర్ రావు. ప్రభాకర్ రావు విషయంలో సిట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన విచారణకు సహకరించక పోవడం వల్ల.. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నారు. ఆయనకు ఇచ్చిన రిలీఫ్‌ని రద్దు చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది. త్వరలోనే.. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ స్టేట్‌మెంట్‌ని కూడా పోలీసులు నమోదు చేయనున్నారు. ప్రభాకర్ రావు టీం వందల పెన్ డ్రైవ్స్ కొనుగోలు చేసి.. ప్రభాకర్ రావు టీం వందల పెన్ డ్రైవ్స్ కొనుగోలు చేసి కాల్స్ రికార్డ్ చేసి వాటిని కాపీ చేసి కావలసిన వారికి ఇచ్చినట్టు సిట్ గుర్తించింది. ఆ పెన్ డ్రైవ్ లు ఎవరెవరికి ఇచ్చారనే దానిపై ప్రభాకరావ్ ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో ఆ పెన్ డ్రైవ్ లు దొరికితే కీలక సాక్ష్యాలుగా మారనున్నాయి. ప్రభాకర్‌రావు విచారణకు సహకరించకపోతే సుప్రీంను ఆశ్రయించనున్న సిట్. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావుకున్న రిలీఫ్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్ట్‌ను కోరనున్నారు సిట్ అధికారులు. ఇప్పటికే ప్రభాకర్ రావు వాంగ్మూలాన్ని రికార్డ్ చేసిన అధికారులు ఆయన ఇచ్చిన కీ డీటెయిల్స్ ఆధారంగా ప్రణీత్ రావును విచారించారు. కొట్టివేయాలని కోరనున్న సిట్ బృందం. అటు ఫోన్ ట్యాపింగ్ మంటలు ఏపీని చుట్టేశాయి. వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉందని బాంబు పేల్చారు షర్మిల. ఈ విషయం నిజమో కాదో తన కుటుంబసభ్యుల మీద ప్రమాణం చేసి చెప్పాలని డిమాండ్ చేశారు. వైవీ చేతికి ఆ ఆడియో ఎలా వచ్చింది? వైవీని విచారణకు పిలిస్తే అసలు విషయాలు వెలుగుచూస్తాయని షర్మిల డిమాండ్ చేశారు

## అరెస్ట్ చేద్దామా... వద్దా... మధనంలో రేవంత్ సర్కార్



హైదరాబాద్, జూన్ 20, ఫార్ములా ఈ రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ రెండోసారి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించింది. కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా సాగుతోంది. అయితే ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా బీఆర్ఎస్ పార్టీ చెబుతుంటే; అవినీతిని వెలికి తీసి, పారదర్శక ప్రభుత్వం తమదని, అందులో భాగమే ఈ విచారణలని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం వాస్తవం. లండన్‌కు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. మొదటి రేసు 2023 ఫిబ్రవరి 11న జరిగింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 10న రెండో విడత రేసు జరగాల్సి ఉంది. కానీ 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రెండో రేసును ప్రభుత్వం రద్దు చేసింది. ఒప్పందంలోని షరతులను కాంగ్రెస్ సర్కార్ తప్పుబట్టింది. ఆర్థిక లావాదేవీలలో అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు చెల్లించారని ఈ రేసును రద్దు చేసింది. దీనికి కారణమైన అధికారులను, నాటి మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణకు పిలిపించిందిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా కేటీఆర్ ఈ మొత్తాన్ని హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు జరపాలని ఆదేశించారని, క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా ఈ లావాదేవీ జరిగిందన్నది ఆరోపణ. అంతే కాకుండా, ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నప్పుడు, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోలేదన్నది మరో ఆరోపణ. సరైన అనుమతులు తీసుకోకపోవడం వల్ల హెచ్ఎండీఏకు రూ. 8.06 కోట్లు అదనపు పన్నుల భారం పడిందని ఏసీబీ తన ఫిర్యాదు పత్రంలో పేర్కొంది. దీనిపై ఇప్పటికే ఏసీబీ రెండు సార్లు మాజీ మంత్రి కేటీఆర్‌ను పిలిపించి విచారణ జరిపింది. అయితే ఈ కేసులో ఏ పార్టీకి ఏం లాభం, ఏం నష్టం జరుగుతుందో చూద్దాం.బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యులు భారీగా లబ్ధిపొందారని కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులపై విచారణ జరుపుతామని ప్రతీ వేదికపైనా చెప్పారు. అందుకు అనుగుణంగా, ఓ వైపు కాళేశ్వరం ప్రాజెక్టుపైన, విద్యుత్ కొనుగోళ్ల విషయంలో కేసీఆర్ పైన, హరీశ్ రావు పైన; ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్ పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటీసులు జారీ చేసి విచారణ జరిపింది. ఇది ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నామని చెప్పుకోవచ్చు.

తాము చెప్పినట్లే పారదర్శకమైన పాలన అందిస్తున్నామని ప్రజలకు చెప్పుకునే అవకాశం కలుగుతుంది. పాలనలో జరిగే లోపాలను ఈ రాజకీయపరమైన కేసుల ద్వారా కప్పి పుచ్చడమే కాకుండా, ఇతర అంశాలపై ప్రజల మనసులు మళ్లించే వెసులుబాటు ఉంటుంది. అంతే కాకుండా, ఓటుకు నోటు కేసు విషయంలో తనను జైల్లో పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకున్నట్లవుతుంది. తద్వారా తన రాజకీయ శత్రువులకు స్పష్టమైన సంకేతం పంపే వీలు కలుగుతుంది. దీని ద్వారా ప్రతిపక్ష నేతలను, పార్టీలో తనకు పోటీగా ఉండే నేతలపైన సీఎం రేవంత్ రెడ్డి పైచేయి సాధించే వీలుంటుంది.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, పార్టీలో ట్రబుల్ షూటర్ హరీశ్ రావుపై కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, అందులో అవినీతి జరిగిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు, మరోవైపు లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లి రావడం గులాబీ పార్టీని గుక్కతిప్పుకోలేకుండా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కార్ వ్యవహారంలో కేసు నమోదు కావడం పార్టీని తీవ్ర నిరాశలోకి నెడుతోంది. పార్టీలో నెంబర్ టూ నేతపై కేసులు, విచారణ పార్టీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తాయి. కేటీఆర్ ప్రతిష్ఠకు మచ్చగా మారవచ్చు. పార్టీ కార్యకర్తలు నైతికంగా దెబ్బతింటారు. ఇలాంటి కేసులు, న్యాయస్థానాల చుట్టూ తిరగడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, బలోపేతం చేసే వ్యూహాలకు పదునుపెట్టే సమయం ఉండదు. మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుంది. ఇవన్నీ వ్యక్తిగతంగా కేటీఆర్ కు, పార్టీ భవిష్యత్తుకు నష్టం కలిగించే అంశాలు.ఈ కేసుల నుంచి బయటపడితే కేటీఆర్ కు పెద్ద ఎత్తున ప్రజల సానుభూతి లభిస్తుంది. అన్యాయంగా కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపిందన్న ప్రజల సానుభూతి కేటీఆర్ పై వెల్లువెత్తుతుంది. కాంగ్రెస్ రాజకీయ వేధింపులు అని ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేక భావజాలాన్ని రేకెత్తించవచ్చు. "జైలుకెళతా" అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయన లీడర్‌షిప్‌ను బలోపేతం చేయవచ్చు. ఈ కేసులో తన తప్పు లేదని ఆధారాలు చూపి బయటపడితే ఆ పోరాట పటిమ వల్ల కేటీఆర్ పటిష్టమైన నాయకుడిగా మరింత ఎదిగే అవకాశం ఉంది. ఈ విచారణలను ఎదుర్కోవడం వల్ల బలమైన నాయకుడిగా రూపొందడం జరుగుతుంది.తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ అధికార మార్పిడి చోటు చేసుకున్న తర్వాత జరుగుతున్న రాజకీయాలివి. ఇందులో అవినీతి జరిగిందా లేదా అన్నది పక్కన పెడితే, ప్రతీకార రాజకీయాలకు మాత్రం ఇది మూలంగా చెప్పవచ్చు. ప్రతిపక్షాలను బలహీనపర్చడానికి అధికార పక్షం వాడే ఆయుధంగా రానున్న రోజుల్లో ఈ కేసులు మారవచ్చు. ఒకవేళ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఇలాంటి కేసులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ కీలక నేతలు సైతం సిద్ధపడాల్సి వస్తుంది. ఈ వ్యవహారం అంతా తెలంగాణ రాజకీయాలపైన, రాజకీయ నాయకుల భవిష్యత్తుపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం రానున్న రోజుల్లో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### ఆ ఆలయాలకు కూడా కల్తీ నెయ్యే సరఫరా

తిరుపతి. తిరుమలలోని లడ్డూ ప్రసాద తయారీకి కల్తీ నెయ్యిని సరఫరా చేసిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేస్తోన్న విచారణలో ఆశ్చర్యకర వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన ఉత్తరాఖండ్కు చెందిన భోలేబాబా డెయిరీ తిరుపతి నగరంలోని ఓ చిన్న డెయిరీని అడ్డం పెట్టుకుని రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు కల్తీ నెయ్యిని పంపినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.ప్రముఖ దేవాలయాలకూ కల్తీ విజయవాడ దుర్గమ్మ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, ద్వారకా తిరుమల వంటి పుణ్యక్షేత్రాలకూ భోలేబాబా సంస్థనే పరోక్షంగా నెయ్యిని సరఫరా

# హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

హైదరాబాద్, జూన్ 20, హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజెఆర్) పేరు పెట్టడం మరో విశేషం. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఈ నేత పేరు మీదుగా ఓ ప్రధాన మార్గాన్ని అభివృద్ధి చేయడం పీబీఎస్‌ఆర్ మిత్రులకు గర్వకారణంగా మారింది. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఇవే ఇది సుమారు 2 కిలోమీటర్ల పొడవునా నిర్మించబడింది. హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అమలు చేస్తున్న వ్యూహాత్మక రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ.172 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ క్లియర్‌గా సాగేందుకు ఇది కీలకం కానుంది. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే కాకుండా, దాని పరిసరాల్లో సుందరీకరణ పనులు, స్ట్రీట్ లైటింగ్, సోషల్ వాల్ ఆర్ట్ వంటి వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా అన్ని పనులను జూన్ 28కి ముందు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని ఫ్లైఓవర్లు ఉన్నాయంటే? ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 35కి పైగా ఫ్లైఓవర్లు ఉన్నాయి. వీటిలో చాలావరకు ఎస్ఆర్‌డీపీ కింద నిర్మించబడ్డవే. గత ఏడేళ్లలో హైదరాబాద్ ట్రాఫిక్ స్మార్ట్‌గా మారడానికి జీహెచ్‌ఎంసీ, ఎస్ఆర్‌డీపీ ఎంతో కీలకంగా పనిచేశాయి. 2024 చివరి నాటికి మరో 8-10 ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, అండర్‌పాస్‌లు పూర్తి కానున్నాయి. దీని ద్వారా ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. గచ్చిబౌలి మధ్య ప్రయాణ సమయం 20 నిమిషాల నుంచి 5 నిమిషాలకు తగ్గే అవకాశం ఉంది. రోజు ప్రయాణించే లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులకు ఊరట లభించనుంది. సమీప ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోకి రాకపోకలు సులభం కానున్నాయి. ట్రాఫిక్ వల్ల వృథా అయ్యే ఇంధనం, సమయాన్ని ఆదా చేస్తుంది. వాహనాల వేగాన్ని తగ్గించకుండా నిరీక్షణ లేకుండా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫ్యూచర్ హైదరాబాద్ ? ఫ్లైఓవర్ హబ్! హైదరాబాద్ ఇప్పుడు మెట్రో, మల్టీలెవల్ జంక్షన్, స్మార్ట్ ఫ్లైఓవర్‌ల నగరంగా పేరుగాంచుతోంది. రాబోయే రోజుల్లో మెట్రో రూట్లతో పాటు, రింగ్ రోడ్డు ప్రాజెక్టులతో పాటు మరిన్ని స్మార్ట్ కనెక్టివిటీలు వచ్చే అవకాశాలున్నాయి. ఫ్లైఓవర్‌లు వేగంగా పూర్తవుతున్న తీరును చూస్తే.. ట్రాఫిక్‌తో వేదన భరించాల్సిన రోజులు ముగిసినట్టే అనిపిస్తుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా అడుగులు వేస్తోంది జీహెచ్‌ఎంసీ. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రారంభంతో నగరంలోని ముఖ్య మార్గాల్లో రద్దీ తగ్గుతుంది.

ముఖ్యంగా ఐటీ హబ్ పరిధిలో ఇది కీలకమవుతుంది. హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ క్లాస్ మాడల్‌గా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న ఈ మార్పులు నిజంగా అభినందనీయమని నగరవాసులు అంటున్నారు.

# భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా టీడీపీ అధినేత , ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు. 'భువనేశ్వరి! మీ ప్రేమ.. బలం మా కుటుంబానికి పునాది. ప్రతి ఒడిదుడుకులలో మీరు నా పక్కనే ఉన్నారు.. జీవితంలో నా భాగస్వామిగా మిమ్మల్ని పొందినందుకు నేను నిజంగా కృతజ్ఞుడను.. మీరు మా జీవితాలకు వెలుగు. మీ దయ, ప్రజల పట్ల మీకున్న శ్రద్ధ, వ్యాపారం, ధాతృత్వం రెండింటిలోనూ మీ హృదయపూర్వక నాయకత్వం మా అందరికీ స్ఫూర్తినిస్తాయి' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

# యోగా దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

విశాఖపట్నం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 21న విశాఖ బీచ్రోడ్డులో నిర్వహిం చనున్న కార్యక్రమానికి సుమారు ఐదు లక్షల మందిని సమీకరించాల ని భావిస్తోంది. ఈ మేరకు మంత్రు లు, ఉన్నతాధికారులు నగరంలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు సమీక్ష లు నిర్వహిస్తున్నారు. మరోవైపు బీచ్రోడ్డులో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇప్పటికే పచ్చటి మ్యాట్లు వేయడం ప్రారంభించారు. కొన్ని చోట్ల ఇరువైపులా, మరికొన్నిచోట్ల ఒక వైపు మ్యాట్లు వేశారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ బీచ్రోడ్డు పొడవునా 268 కంపార్టుమెంట్లు ఏర్పాటుచేస్తున్నారు. ప్రతి కంపార్టుమెంటులో ఒక వేదిక నిర్మించారు. కంపార్టుమెంటులో ఉండే వారితో వేదికపైనుండే శిక్షకుడు యోగాసనాలు వేయిస్తారు.

# వృద్ధ దంపతులను బురిడీ కొట్టించిన కేటుగాడు

## గ్యాస్ ఇప్పిస్తానని రూ. 1500 కాజేసిన వైనం

## లబోదిబోమంటున్న బాధితులు.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

యాచారం: గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు గ్యాస్ ఏజెన్సీకి వెళ్లిన వృద్ధులను ఒక్కేటుగాడు బురిడీ కొట్టించాడు. వృద్ధ దంపతుల నుండి రూ. 1500 కాజేసీ పరారయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన నక్క పండరీ, పార్వతమ్మ దంపతులు యాచారం మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్దకు గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు వెళ్లారు. అయితే అప్పటికే భోజన సమయం కావడంతో సిబ్బంది షటర్ కిందికి తీసి లోపల భోజనం చేస్తున్నారు. దీంతో వృద్ధ దంపతులు ఏజెన్సీ బయటే ఉన్నారు. వారిని గమనించిన ఒకేటుగాడు వారి వద్దకు వచ్చి గ్యాస్ సిలిండర్ ఇప్పిస్తానని రూపాయలు 1500 వారి నుండి తీసుకున్నాడు. నేను మీ ఇంటికి పంపిస్తా మీరు వెళ్లిపోండి అని చెప్పారు. ఆయన వాళ్ళు వెళ్లిపోకుండా అతని చుట్టే గమనిస్తున్నారు అదే సమయంలో అగాధకుడు గ్యాస్ బండి తీసుకొస్తా అని బైక్ స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయాడు తర్వాత భోజనం అయిపోయినా సిబ్బంది ఆఫీస్ సెట్టర్ ఓపెన్ చేయగా ఆ వృద్ధులు గ్యాస్ సిబ్బంది దగ్గరికి వెళ్లి మీ సిబ్బంది గ్యాస్ ఇస్తానని 1500 తీసుకున్నారు ఇవ్వండి సార్ అని అడగగా మేము లంచ్ చేస్తున్నాము అందుకే షెటర్ బందు చేసినాము మేము తీసుకోలేదు ఎవరు తీసుకున్నారని సీసీ కెమెరా ఫుటేజీ చూడగా గుర్తుతెలియని వ్యక్తులు మోసం చేసి ముసలి వాళ్ళ వద్ద 1500 దోచుకెళ్లినట్లు గుర్తించారు దీంతో ఇండియన్ గ్యాస్ యజమాని.సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు దీనిపై విచారణ చేసి కేటుగాన్ని కొన్ని పట్టుకోవాలని వృద్ధదంపతులు. ఇండియన్ గ్యాస్ యజమాన్యం శ్రీకాంత్ రెడ్డి. కోరుతున్నారు. అదేవిధంగా ఇండియన్ గ్యాస్ వినియోదారులు ఎప్పుడైనా ఆఫీసు లోపల సిబ్బంది కి మాత్రమే డబ్బులు ఇవ్వాలని ఇతరులు ఎవరు గ్యాస్ ఇప్పిస్తానని అడిగిన నగదు ఇవ్వవద్దని లబ్ధిదారులందరికీ తెలియజేస్తున్నారు.

# కేబినెట్ చుట్టూ కాళేశ్వరం...

కరీంనగర్, జూన్ 20, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ...

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ వేదికపై తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇస్తూ, ఈ ఆరోపణలను ఖండించారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ?స్టేజ్ నీటిపారుదల పథకంగా గుర్తింపు పొందింది. గోదావరి నదిపై నిర్మితమైన ఈ ప్రాజెక్టు, తెలంగాణలో 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 టీఎంసీల తాగునీరు, 16 టీఎంసీల పారిశ్రామిక నీటిని అందించడానికి రూపొందించబడింది. 2016లో భూమి పూజతో ప్రారంభమై, 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని జాతికి అంకితం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.80 వేల నుంచి రూ.1.47 లక్షల కోట్లకు పెరగడం, అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాల ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి.

కేబినెట్ ఆమోదం.. వివాదం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందని ఆరోపించడం రాజకీయ రగడకు కారణమైంది. ఈ వ్యాఖ్యలు, అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకుందనే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి. దీనికి సమాధానంగా, ఈటెల రాజేందర్, కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం దేశంలో ఎక్కడా జరగలేదని, అలాంటి ఆరోపణలు నిరాధారమని వాదించారు. ఈటెల, అప్పటి కేబినెట్‌లో ఉన్న ముగ్గురు మంత్రులు (ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నవారు) స్పష్టత ఇవ్వగలరని సవాల్ విసిరారు. ఈటెల రాజేందర్, కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి నిర్ణయం కేబినెట్‌లో చర్చించబడిందని, ఆమోదం పొందిందని గట్టిగా చెప్పారు. ఈ వాదనలు, ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత ఉందని, అన్ని చట్టబద్ధమైన ప్రక్రియలు పాటించబడ్డాయని సూచిస్తున్నాయి. అయితే, ఈటెల సవాల్‌లోని "దేశంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటన ఉందా?" అనే ప్రశ్న, ఈ ఆరోపణల చుట్టూ రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని బలపరుస్తోంది.రేవంత్ రెడ్డి ఆరోపణలు, బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై అవినీతి, అక్రమ నిర్ణయాల ఆరోపణలను బలపరచడానికి భాగంగా కనిపిస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ, నిర్మాణ లోపాలు, అవినీతి ఆరోపణలతో కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు రాజకీయంగా బీఆర్‌ఎస్‌ను దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా అర్థమవుతోంది. అయితే, కేబినెట్ ఆమోదం లేని నిర్మాణం అనే ఆరోపణకు స్పష్టమైన ఆధారాలు లేని పక్షంలో, ఇది కేవలం రాజకీయ విమర్శగానే మిగిలే అవకాశం ఉంది.ప్రస్తుతం, జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, డిజైన్ లోపాలు, ఆర్థిక అంశాలపై విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ ఇప్పటికే ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి సాక్ష్యాలు సేకరించింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటెల రాజేందర్ వంటి రాజకీయ నాయకులను కూడా విచారించింది. ఈ విచారణ ఫలితాలు, కేబినెట్ ఆమోదం సహా ప్రాజెక్టు నిర్ణయ ప్రక్రియలోని సత్యాసత్యాలను వెల్లడి చేయవచ్చు.డిజైన్ మార్పులు: ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా రీడిజైన్ చేయడం, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీ స్థలం మార్చడం.ఆర్థిక అంశాలు: రూ.1.47 లక్షల కోట్ల వ్యయం, కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపు.నిర్మాణ లోపాలు: మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన బ్లాకులు, ఇసుక కొట్టుకుపోవడం వంటి సమస్యలు.

ఎవరికి లాభం?

కాళేశ్వరం వివాదం, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ మరియు బీఆర్‌ఎస్ మధ్య జరుగుతున్న శక్తి ప్రదర్శనలో ఒక భాగంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, ఈ ప్రాజెక్టును బీఆర్‌ఎస్ అవినీతికి ప్రతీకగా చిత్రీకరిస్తూ, ప్రజల్లో తమ పాలనా సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది.

మరోవైపు, బీఆర్‌ఎస్, కాళేశ్వరం ప్రాజెక్టును తమ పాలనలో సాధించిన గొప్ప విజయంగా చూపించి, ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా పేర్కొంటోంది. ఈటెల రాజేందర్, బీజేపీ నేతగా ఉంటూ బీఆర్‌ఎస్‌కు మద్దతుగా మాట్లాడటం, రాజకీయ సమీకరణాల్లో మరో కోణాన్ని జోడిస్తోంది.

# గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించండి...

## పంటపొలాలను, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోండి..

## అటవీశాఖ అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..



చిత్తూరు ఇటీవల కాలంలో.. చిత్తూరు పార్లమెంటు పరిధిలో.. గజరాజులు బీభత్సం సృష్టిస్తున్న నేపథ్యంలో.., అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.. వారి ప్రాణాలకు భద్రత కరువైంది. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు గ్రహించి, రైతుల రక్షణకు కల్పించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సంబంధిత అధికారులకు సూచించారు. అదే సమయంలో ఏనుగుల బారి నుండి పంట పొలాలు, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.,.

చిత్తూరు పార్లమెంటు పరిధిలో అడవులకు సమీపంలో ఉన్న పంట పొలాల పై గజరాజులు విరుచకపడుతూ... బీభత్సం సృష్టిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు... శుక్రవారం ఢిల్లీ నుంచి స్పందించారు. ఏనుగుల రాకను అడ్డుకునేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినా.., ఏదో మార్గాన అడవుల నుంచి ఏనుగులు జనావాసాల్లోకి వస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు కూడా ఆమేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నా.. గజరాజులు తమ ఉనికిని చాటుతూ రైతన్నలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొందరు రైతులైతే ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు తమ ప్రాణాలనే ఫణంగా పెడుతూ..,వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారని ఎంపీ దగ్గుమళ్ళ ఆవేధన వ్యక్తం చేశారు. ఏనుగుల దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు తనకు మొరపెట్టుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇదే అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.అటవీశాఖ అధికారులు కూడా గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎల్బీ స్టేడియంలో యోగా దినోత్సవానికి కౌంట్ డౌన్

హైదరాబాద్ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 24 గంటల కౌంట్డౌన్ అట్టహాసంగా ప్రారంభమైయింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హైదరాబాద్ వాసులు హాజరయక్యారు. ఎల్బీ స్టేడియం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో వెలుగులీనుతోంది. కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత మన భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన అద్భుత బహుమతి యోగా..ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు, ఆ దేశాధినేతలు, ఆ దేశాల ప్రభుత్వాల ఆధ్వర్యంలో యోగాను గుర్తించి, ఆచరిస్తున్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన అంశం. ప్రధాని నరేంద్ర మోదీ యోగాను ప్రపంచానికి పరిచయం చేసినందుకు తెలంగాణ గడ్డ నుంచి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వేడుకలు జరుపుకోవాలి. ఈరోజు యోగా 24 గంటల కౌంట్ డౌన్ వేడుకలను ఎల్బీ స్టేడియంలో నిర్వహించుకుంటున్నాం.రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలుగు నేల విశాఖపట్నంలో 5 లక్షల మందితో కలిసి యోగాలో పాల్గొనడం సంతోషకరం. తెలుగు ప్రజలు గర్వించాల్సిన విషయమని అన్నారు.యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి. యోగా ద్వారా మానసికంగా, శారీరకంగా బాగుంటే మన ఆరోగ్యం బాగుంటుంది.. మన కుటుంబం, సమాజం, ప్రపంచం బాగుంటుంది. యోగానే మనకు ప్రథమ డాక్టర్. యోగా సర్వరోగ నివారిణి. యోగా పాటించినట్లయితే జీవితంలో మెరుగైన ఫలితాలు వస్తాయి. యోగాను ప్రతిఒక్కరూ ఆచరించాలని కోరుతున్నానని అన్నారు.

# ఆ ఐదు గ్రామాలు ఇచ్చేయండి

హైదరాబాద్, జూన్ 20, పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురవుతున్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ నెల 25న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించ తలపెట్టిన 'ప్రగతి ఎజెండా' సమావేశంలో ఈ మేరకు ప్రకటన చేయాలని ఆమె కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడే తాము వ్యతిరేకించామని కవిత గుర్తుచేశారు. అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించి ప్రాజెక్టును ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించిందని ఆమె అన్నారు."2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆర్డినెన్స్ తీసుకొచ్చి తెలంగాణకు చెందిన ఏడు మండలాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించారు. దీంతోపాటు 460 మెగావాట్ల సామర్థ్యం ఉన్న లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టును కూడా ఏపీకే ఇచ్చేశారు" అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో పోరాటం చేశామని, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ఆమె విమర్శించారు.పోలవరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని 36 లక్షల క్యూసెక్కుల నుంచి 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడం వల్ల ముంపు సమస్య తీవ్రమవుతోందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచించి, తక్షణమే పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కిచెప్పారు.ముఖ్యంగా పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. "రాబోయే జూన్ 25వ తేదీన ప్రధాని మోదీ నాలుగు రాష్ట్రాల సీఎంలతో 'ప్రగతి ఎజెండా' పేరిట సమావేశం నిర్వహిస్తున్నారు. ఆ సమావేశంలో ఈ ఐదు పంచాయతీలను తెలంగాణకు తిరిగి ఇస్తున్నట్లు ప్రకటించాలి" అని కవిత స్పష్టం చేశారు.

# యోగీ సర్కార్ లిస్ట్ మాములుగా లేదే

లక్నో, జూన్ 20, (న్యూస్ పల్స్) 2017లో బీజేపీ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ అంతటా పోలీసు ఎన్‌కౌంటర్లలో గణనీయమైన పెరుగుదల ఉందని ఇటీవలి డేటా వెల్లడిస్తోంది. ఈ ఆపరేషన్లలో అనేక మంది నేరస్థులు హతమయ్యారు. అలాగే వేల సంఖ్యలో పలువురు గాయపడ్డారు. అయితే తాజాగా మొట్ట మొదటిసారి ఉత్తరప్రదేశ్ పోలీసులు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర నేర నిరోధక కార్యకలాపాలపై సమగ్ర డేటాను విడుదల చేశారు.యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) రాజీవ్ కృష్ణ విడుదల చేసిన డేటా ప్రకారం.. 2017 నుంచి 2024 మధ్య పోలీసు ఎన్‌కౌంటర్లలో మొత్తం 234 మంది కరడుగట్టిన నేరస్థులు హతమయ్యారు. అదనంగా ఈ ఘర్షణల్లో 9,202 మంది నేరస్థులు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నేరాలకు వ్యతిరేకంగా కఠినమైన జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేసింది. గత ఎనిమిది సంవత్సరాలలో ఉత్తరప్రదేశ్ అంతటా 14,741 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. ఈ ఆపరేషన్లలో 30,293 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. అయితే ఎన్‌కౌంటర్ ఆపరేషన్స్ సమయంలో పోలీసులు కూడా మరణించారు. విధి నిర్వహణలో నేరస్థులతో పోరాడుతున్నప్పుడు 18 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 1,700 మంది పోలీసులు గాయపడ్డారు.డేటా ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే మీరట్ జోన్‌లో అత్యధికంగా ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. మొత్తం 4,183 ఆపరేషన్లలో 7,871 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. 2,839 మంది గాయపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో 77 మంది భయంకరమైన నేరస్థులు మరణించారు. అలాగే ఇద్దరు పోలీసులు వీరమరణం పొందగా, 452 మంది గాయపడ్డారు.

# హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి

- నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి
- సమస్యల పరిష్కారానికి పాటు పడితేనే ప్రజల్లో విశ్వాసం
- ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్

ప్రముఖ సామాజిక వేత్త సబ్బని వెంకట్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కథనం

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూన్ 20** హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అందరికీ సుపరిచితమైన నాయకుడు.. ప్రజలలో రేపటి తరం నేతగా, యువవాది, సేవావాది, ప్రజా సేవకుడిగా పేరు తెచ్చుకున్న సామాజికవేత్త సబ్బని వెంకట్. నేడు ఆయన పుట్టినరోజు (జూన్ 21) వచ్చిందంటే చాలు.. ఆయన అనుచరులు అట్టహాసంగా రక్తదాన వైద్య శిబిరాలు నిర్వహించే వారు. గత 2-3 సంవత్సరాలుగా వెంకట్ బర్త్ డే సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా.. జూన్ 21న ఆయన హోర్డింగ్స్, వాల్ పోస్టర్స్‌తో అసెంబ్లీ సెగ్మెంట్ నిండిపోయేది. కానీ, ఈ ఏడాది నిరాడంబరంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉన్నారు. అందుకు గల కారణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని సమస్యల గురించి వెంకట్ ను సంప్రదించగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలేంటో ఆయన మాటల్లోనే తెలుసుకుందాం..

1.ఈసారి మీ పుట్టిన రోజున ఎలాంటి ప్రోగ్రామ్స్ నిర్వహించకపోవడానికి కారణమేమిటి?

గతేడాది కూడా నా పుట్టిన రోజున కార్యక్రమాలు చేయలేదు. ఒకే చోట వందల బ్లడ్ యూనిట్స్ సేకరించి రెడ్ క్రాస్ వాళ్లకు ఇవ్వడం ద్వారా, అది వారి ఆధీనంలో చాలా నియమ నిబంధనలతో అవసరమైన వారికి అందజేస్తారు. దానికి బదులుగా ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తికి ఎలాంటి శ్రమ లేకుండా రక్తం అందిస్తే బాగుంటుందనే ఆలోచనతో వాట్సాప్ ద్వారా ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా గ్రూప్స్ క్రియేట్ చేసి సేవలందిస్తున్నాం. ఈ సంవత్సరం నా నిర్ణయం మేరకు, నా తమ్ముళు , అనుచరులు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించట్లేదు. కారణం నేను నా టీం పహెల్గాం తీవ్ర వాద దాడికి నిరసనగా హుజురాబాద్ నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ తీయాలి అనుకున్నాం . కానీ, ఉద్యోగరీత్యా నేను అందుబాటులో లేను. ఆ కార్యక్రమం నిర్వహించని నేను, ఒక నాయుకుడిగా జవాబుదారీతనంతో దాడికి నిరసనగా, బాధ్యతగా హోర్డింగ్స్, వేరే ఇతర ఆడంబరాలకు తావు ఇవ్వద్దని నేనే నా అనుచరులకు చెప్పాను.

2. అగ్నిప్రమాద ఘటన సహాయం తర్వాత, క్రీడల నిర్వహణ, ఇతర సేవా కార్యక్రమాల ద్వారా రాజకీయ అరంగేట్రం చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తారని అందరూ భావించారు. చేయకపోవడానికి కారణమేమిటి?

అది అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదం, బాధితులకు అండగా నిలవాలని నిర్ణయించుకుని సాటి మనిషిగా స్పందించాను., సహాయం చేస్తాను అని మాట ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన సమయానికి వచ్చి చేశాను. క్రీడల నిర్వాహకులు నా నుంచి సహాయం ఆశించారు నేను సహాయం చేశాను, దానితో వారు గౌరవంగా నాకు అతిథి హోదా ఇచ్చారు ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి వారికీ కష్టం, అవసరం వస్తే తోడుగా నిలబడ్డాను. ఇక రాజకీయ అరంగేట్రానికి నేను చేసే సేవ కార్యక్రమాలకు సంబంధం లేదు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను పోటీ చేయాలని అనుకోలేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ 40 నియోజకవర్గాల పరిధిలోని నిరుద్యోగుల సమస్యలు, ఉపాధి అవకాశాల మీద, ప్రభుత్వంతో సమన్వయంతో కూడుకున్న అతిపెద్ద బాధ్యత కాబట్టి అవకాశం వచ్చినా కూడా.. నా దృష్టి అంత హుజురాబాద్ నియోజవర్గ అభివృద్ధి మీద ఉంది కాబట్టి పోటీ నుండి తప్పుకోవాల్సి వచ్చింది.

3. నియోజకవర్గ ఎమ్మెల్యే కాకుండా మీరు వైద్య సహాయం అభ్యర్థించిన వారికి %బాజ% ఇస్తున్నారు. అనధికార ఎమ్మెల్యే అవుదామని అనుకుంటున్నారా?

ఇప్పుడు నియోజకవర్గంలో %బాజ% లు ఇచ్చే వారందరు %మీరూ% స్థానంలో ఉన్న వ్యక్తులేనా? ఆపదలో ఉండి సహాయం కోరే వారు, వారికి పరిచయం ఉన్న వారి ద్వారా నన్ను చేరుకున్నప్పుడు వారి అత్యవసర పరిస్థితి దృష్ట్యా సహాయం చేస్తున్నాను. అంతేకానీ వేరే వారి స్థానం భర్తీ చేయాలని కాదు. %బాజ%లు ఇచ్చినంత మాత్రాన అసెంబ్లీలో అడుగు పెట్టలేను కదా! నాయకుడు అనే వాడు నమ్మి ఓటు వేసిన ప్రజలకు అందుబాటులో ఉండీ.. సమస్యల మీద ఫోకస్ పెడితే ఆ నాయకుడి మీదనే ప్రజలు విశ్వాసం చూపుతారు. అప్పుడు నా దగ్గరకు రారు.

4. ప్రజా సమస్యల మీద మాట్లాడే వెంకట్ హుజురాబాద్‌లో పెట్టబోయే డంపింగ్ యార్డు మీద ఎందుకు మాట్లాడట్లేదు?

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాభీష్టం మేరకు నడుచుకుంటామని అధికారంలోకి వచ్చింది. ఇక్కడ సమస్యలు సర్కారు దృష్టికి తీసుకెళ్లాల్సింది ఎవరు? అధికార పార్టీ నాయకులు, ఇప్పుడున్న ఎమ్మెల్యే. వారు సీఎం దృష్టికి తీసుకెళ్తేనే కదా సమస్య పరిష్కారం అవుతుంది. డంపింగ్ యార్డ్ స్థాపన నిర్ణయం జరిగిపోయింది. వేరే నియోజవర్గంలో పెట్టవలసినది, అక్కడ నేతల ప్రోద్బలంతో అక్కడ నుండి తరలి ఇక్కడికి వచ్చింది. కారణం అక్కడ బలమైన రాజకీయ నాయకత్వం ఉంది. ఇక్కడ లేదు! ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఈ సమస్య మీద అఖిలపక్షం ఏర్పాటు చేస్తే నేను తప్పకుండ పాల్గొంటాను లేదా నిరాహార దీక్ష ,ఉద్యమం చేద్దాం అంటే నేను తప్పకుండా నా మద్దతు తెలుపుతాను. నాతో పాటు కొన్ని వందల మందిని తీసుకుని వచ్చి శిబిరంలో కూర్చుంటాను.



5. జమ్మికుంట కేంద్రంగా ఏప్రిల్‌లో నిర్వహిస్తానన్న ఉద్యోగ మేళా నిర్వహించకపోవడానికి రీజన్ ఏంటి?

ఏప్రిల్ నెలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా నిర్వహించలేకపోయాం. జూన్ నెలలో నిర్వహిద్దాం అని ప్రణాళికలు రూపొందించుకున్నాం. కానీ, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, ఐటీ పరిశ్రమలో నెలకొన్న స్తబ్ధత కారణంగా ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గాయి. కొన్ని కంపెనీలు వారి ఆదాయం తగ్గడం వ్యాపారం లేకపోవడం వల్ల వివిధ కంపెనీలో అనుకున్న సంఖ్యలో టెక్నికల్ రోల్స్ అందుబాలులో లేవు. అందుచేత కొంత ఆలస్యం అవుతుంది. కానీ ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా త్వరలోనే జాబ్ మేళా నిర్వహిస్తాం.

6. 'స్థానిక' ఎన్నికల్లో మీ ప్రభావం ఉంటుందని ప్రధాన పార్టీలు, అభ్యర్థులు ఆలోచిస్తున్నారని వినికిడి. వారు మిమ్మల్ని సంప్రదిస్తే మీ మద్దతు కోరితే ఇస్తారా?..

ప్రస్తుతానికి నేను ఏ రాజకీయ పార్టీలో లేను. కాబట్టి ఫలానా పార్టీకి నా మద్దతు ఇస్తాను అని చెప్పలేను. కానీ, అన్ని పార్టీల్లో నా మద్దతుదారులు, శ్రేయోభిలాషులు ఉన్నారు. వాళ్లందరికీ టికెట్ తెచ్చుకునే సత్తా, గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పార్టీలు ఏవైనా వారికి వ్యక్తిగతంగా మంచిపేరుతో పాటు ప్రజా సేవలో ఉన్నారు. అలాంటి వారికి నా మద్దతు ఖచ్చితంగా ఉంటుంది. వారు గెలుస్తారు కూడా! వారంతా భవిష్యత్‌లో నాతో పాటు హుజురాబాద్ అభివృద్ధిలో భాగస్వాములవుతారు.

## టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టీటీడీ పై చేసిన ఆరోపణలు అవాస్తవాలు, అభూత కల్పనలే

తిరుమల టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టీటీడీ పై చేసిన ఆరోపణలపై టీటీడీ స్పందించింది. నిర్దిష్టమైన ఆధారాలు లేకుండా సంస్థ మీద బురద జల్లడం శోచనీయమని అభివర్ణించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీవారి ఆలయంలో తరతరాలుగా వస్తున్న వేద పారాయణానికి తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోందని, వేద పారాయణదారులతో అవహేళనగా మాట్లాడటం అన్నది పూర్తిగా అవాస్తవం.

ప్రస్తుతం శ్రీవారి ఆలయంలో వేద పారాయణాన్ని పఠించే సమయాన్ని గతం కన్నా మరింత పెంచడమే కాకుండా ప్రస్తుతం పూర్తిస్థాయిలో స్థిరీకరించడం కూడా జరిగింది.

శ్రీవారి ఆలయంలో గానీ, వెలుపల గానీ, ఉభయ కాలిబాట మార్గాల్లో, కళ్యాణ కట్ట, శ్రీవారి సేవ, బయట క్యూలైన్లు, వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం తదితర ప్రాంతాల్లో కూడా ఒక సంవత్సర కాలంగా ఓం నమో వేంకటేశాయ నామాన్ని అన్ని చోట్ల ప్రతిధ్వనించేలా ఏర్పాటు చేశాం.

వేద పాఠశాలల్లో వేద విద్యార్థులకు శారీరక - మానసిక దృఢత్వం పెంచే విధంగా కూడా చర్యలు చేపడుతున్నాం

.అర్చకులను తనిఖీ చేయడమన్నది పూర్తిగా వాస్తవ దూరం. అర్చకులకు ఇచ్చే గౌరవంలో ఎలాంటి లోటుపాట్లు లేవు. వారికి ఇచ్చే గౌరవం వారికి ఎప్పుడూ ఉంటుంది. అయితే ఆలయం లోపల ఇటీవల కాలంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది.

ఆలయం లోపల కూడా భక్తుల నుండి దర్శనాలు, తీర్థ ప్రసాదాలు, తదితర అంశాలపై అభిప్రాయ సేకరణ విధానాన్ని ప్రారంభించి పారదర్శకతకు పెద్దపీట వేశాం. ఈ విధానంపై భక్తుల నుండి ప్రశంసలు అందుతున్నాయి.

3.పలు పీఠాధిపతులకు నోటీసులు

ఇది కూడా పూర్తిగా అవాస్తవం. గతంలో టీటీడీ కేటాయించిన స్థలానికన్నా ఎక్కువ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టినందుకు కోర్టు ఆదేశాలు ప్రకారం విశాఖ శారదా పీఠం, మరో ఒకటి రెండు మఠాలపై నోటీసులు జారీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి.

గత సంవత్సర కాలంలో టీటీడీ తీసుకొచ్చినటువంటి అనేక సంస్కరణలకు అన్ని మఠాలు తమ సహకారాన్ని అందిస్తున్నాయి. టీటీడీ కూడా పలు మఠాలకు నిబంధనల ప్రకారం మరమ్మతులు, ఆధునీకరణ చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది.

5.ఏఐ టెక్నాలజీ

ఏఐ టెక్నాలజీతో దర్శనం చేయిస్తామని చెప్పి భక్తులను అడ్డుకుంటున్నారని అవాస్తవాలు పలికే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది.

గతంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషించి భక్తుల సౌకర్యార్థం శాస్త్రీయ పద్ధతిలో సమయ పాలన పాటిస్తూ, క్యూలైన్లను పకడ్బందీగా నిర్వహిస్తూ వస్తున్నాం.

బయట క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు 22 ఫుడ్ కౌంటర్లను అదనంగా ఏర్పాటు చేసి శ్రీవారి సేవకుల ద్వారా వారికి అన్న ప్రసాదాలు, పాలు, టీ, కాఫీ, మజ్జిగ, స్నాక్స్ ను విధిగా టైమ్ లైన్ ప్రకారం అందిస్తూ వస్తున్నాం.

చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అత్యధిక స్థాయిలో గురు, శుక్ర, శని, ఆది వారాల్లో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలను అందిస్తున్నాం.

టీటీడీ అందిస్తున్న వివిధ సౌకర్యాలపై మూడు విధాలుగా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయ సేకరణ చేస్తున్నాం.

ఎంఖీూ, చిఱఎయాంఖఖ, శ్రీవారి సేవకులు ద్వారా సేకరిస్తున్న అభిప్రాయాల్లో 90 శాతానికి పైగా భక్తులు టీటీడీ అందిస్తున్న అన్న ప్రసాద, వసతి, తాగునీరు, లడ్డూ ప్రసాదాలు, తదితర సేవలపై సంతృప్తిని వ్యక్తం చేయడం విశేషం.

ఇక ఏఐ ప్రాజెక్టు సాకారం కావడానికి టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటోంది.

6.పరకామణిలో తనిఖీ

2023 సంవత్సరం పరకామణిలో జరిగిన ఒక సంఘటన కారణంగా ఏర్పడిన అపవాదును తొలగించడానికి ఒక సంవత్సర కాలంగా ఒక పకడ్బందీ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగింది.

ఈ వ్యవస్థపై కోల్పోయిన నమ్మకాన్ని పున:స్థాపించేలా పరకామణిలో ాసీఖ తయారు చేశాం.

ఎవరైనా పరకామణిలో ప్రవేశించాలంటే ఈ ాసీఖ లో పేర్కొన్న విధంగా భద్రతా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇంతటి పకడ్బందీ వ్యవస్థ వల్ల గత సంవత్సర కాలంగా పరకామణిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలో పేర్కొంది.

వాస్తవాలు ఈ విధంగా వుండగా సదరు మాజీ ఛైర్మన్ ఆధ్యాత్మిక సంస్థపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని తెలియజేస్తున్నాం . వ్యవస్థపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని కోరుతున్నామని టీటీడీ పేర్కొంది. ఖ

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల, :విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలని అదేవిధంగా న్యాయ నిరూపణ జరగాలంటే సరైన,అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ ప్రారంభించారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిద విభాగాలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్లోజివ్ విభాగాల్లో, ఫోటో, వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం,కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానిక చక్కని వేదిక అన్నారు. ఈ యొక్క డ్యూటీ మీట్లో ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్దాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు వెంకటరమణ,రఘు చందర్,రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖాన్,శ్రీధర్,సుధాకర్,కరుణాకర్,రవి,సురేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు,సైదులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్ష్యం చెప్పడానికి రండి

హైదరాబాద్, జూన్ 20, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరింత విస్తరిస్తోంది. ఇది ఒకరిద్దరికే పరిమితం కాకుండా తెలుగు రాష్ట్రాల్లో కీలక నేతలంతా ఈ సర్వైలెన్స్‌లోకి వచ్చేశారా అనే అనుమానం కలుగుతోంది. కేంద్రమంత్రి బండి సంజయ్ సన్నిహితులు, సిబ్బంది ఫోన్లు ట్యాప్ అయినట్టు అధికారులు గుర్తించారట. ఇప్పుడు ఆ దిశగా దర్యాప్తు టర్న్ అవుతున్నట్టు తెలుస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సంబంధించిన వారి ఫోన్లు ట్యాప్ అయ్యాయాలేదా అనే విషయాన్ని గుర్తించేందుకు కరీంనగర్ బీజేపీ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావును సిట్ అధికారులు పిలిచారు. గతంలో జరిగిన ఘటనలు వివరించాలని ఆదేశించారు. ఇప్పుడు ఆయన చెప్పే సాక్ష్యం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లనున్నారు. బండి సంజయ్‌కు ప్రవీణ్‌రావు చాలా సన్నిహితుడు. టెన్త్‌పేపర్ లీక్, బైంసా అల్లర్లు, ఇతర కార్యక్రమాల్లో బండి సంజయ్‌తోపాటు ప్రవీణ్‌రావు పాల్గొన్నారు. ఎప్పుడూ వెన్నంటి ఉండే ప్రవీణ్‌రావు ఫోన్‌ను అప్పట్లో ట్యాప్ చేసినట్టు అధికారులు తేల్చారు. ఇప్పుడు వాటిపై నిగ్గు తేల్చే పనిలో ఉన్నారు. అందుకే ఆయనకు నోటీసులు పంపించి విచారణకు పిలుస్తున్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొందరు కాంగ్రెస్ నాయకులు సిట్ ముందు హాజరై తమ ఫోన్‌లు ట్యాప్ అయినట్టు వాంగ్మూలం ఇస్తున్నారు. అందుకు సాక్ష్యాలను కూడా సిట్ అధికారులు అందజేస్తున్నారు. ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ హాజరై సిట్‌కు స్టేట్మెంట్ ఇచ్చారు. ఇప్పుడు చెన్నూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ లీడర్లు సిట్ విచారణకు హాజరయ్యారు.

సాక్షులుగా స్టేట్మెంట్‌లు ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ నాయకుడు, తవక్కల్ విద్య సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, మందమర్రి కాంగ్రెస్ నాయకుడు ఎండీ ముజాహిద్ హాజరయ్యారు. గత ప్రభుత్వం హయాంలో చాలా ఇబ్బంది పడ్డట్టు చెప్పారు. బాల్క సుమన్ లాంటి వారు హింసించారని ఆరోపించారు. వివేక్‌కు మద్దతుగా ఉన్నందుకు ఫోన్‌లు ట్యాప్ చేసి బెదిరింపులకు పాల్పడినట్టు వివరించారు. పోలీసులు, కీలక నేతలు భయపెట్టారని అన్నారు. తమ ఫోన్ ట్యాప్ అయిన సంగతి సిట్ అధికారులు చెప్పే వరకు తెలియదని తర్వాత నాటి సంగతులు గుర్తుకు వచ్చాయని అన్నారు. దాదాపు ఆరు నెలల పాటు తమను వెంటాడినట్టు చెప్పుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావును కూడా సిట్ అధికారులు పిలిచి విచారించారు. సాక్షిగా వాంగ్మూలం తీసుకున్నారు. ఈ ఉదయం 10.30కి ఆయన తన స్టేట్మెంట్ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలోనే ఫోన్ ట్యాపింగ్ కుట్ర జరిగిందని ఆరోపించారు. అధికారులు కీలకమైన వ్యక్తుల ఫోన్‌లు ట్యాప్ చేసి సమాచారాన్ని కేసీఆర్, సంతోష్‌కు చేర్చేవారని అన్నారు. ఇలా చేయడం వల్లే ఓటుకు నోటుఅంశం వెలుగు చూసిందని తెలిపారు. కవిత, పైలెట్ రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు లాంటి వాళ్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని విమర్శించారు. రాజకీయ నాయకులతోపాటు సినిమా, బిజినెస్ వాళ్ల ఫోన్‌లు కూడా ట్యాపప్ చేశారని ఆరోపించారు.

సుప్రీం కోర్టుకు సిట్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ కొత్తకొత్త విషయాలు? విచారణ లోతుకు వెళ్లే కొద్దీ సరికొత్త అంశాలు వెలుగులోకొస్తున్నాయి. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావును ఇప్పటికే మూడుసార్లు ప్రశ్నించిన అధికారులు?ఆయన నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ఇవాళ నాలుగోసారి కూడా విచారించారు. పదుల సంఖ్యలో ప్రశ్నలు సంధించారు. అయితే ప్రభాకర్‌రావు వ్యవహారంలో సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సిట్ సిద్ధమవుతోంది. ప్రభాకర్‌రావుకు రిలీఫ్ రద్దు చేయాలని న్యాయస్థానాన్ని కోరనుంది. మరోవైపు కస్టోడియల్ విచారణ కోసం నాంపల్లి కోర్టులోనూ పిటిషన్ వేసే అవకాశం కనిపిస్తోంది.ట్యాపింగ్ కేసులో నిన్నటికి నిన్న సస్పెండెడ్ డీఎస్పీ ప్రణీత్‌రావునూ విచారించారు అధికారులు. ఎన్నికల ముందు ఎస్ఐబీలో స్పెషల్ ఆపరేషన్ టార్గెట్‌ను ప్రణీత్ రావు లీడ్ చేయడంతో పాటు రాజకీయ నేతలు, ప్రముఖుల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు గుర్తించిన అధికారులు? పలు ఆధారాలను ఆయన ముందుంచి ప్రశ్నించారు. అయితే ప్రణీత్‌రావు పలు కీలక డాక్యుమెంట్లు అధికారులకు సమర్పించినట్లు తెలుస్తోంది. మరోవైపు బాధితుల వాగ్మూలాలను రికార్డ్ చేస్తున్నారు అధికారులు.

## మీరు ఏం చెప్పాలనుకుంటున్నారు..

విశాఖపట్టణం, జూన్ 20, జగన్ రప్పా రప్పా కామెంట్స్‌పై ఫైర్ అయ్యారు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి.. వాటిని ఆచరణలో పెడతాము, ఆ డైలాగులకు అనుగుణంగా ప్రవర్తిస్తాము అంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని అన్నారు. ఎవరైనా చట్టం, నిబంధనలను పాటించాల్సిందే.. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించదన్నారు పవన్ కల్యాణ్. అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని పవన్ అన్నారు. కచ్చితంగా అలాంటివారిపై రౌడీషీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని స్పష్టం చేశారు. అశాంతిని పెంచడానికి, అభద్రతను కలిగించడానికి మద్దతుగా మాట్లాడుతున్నవారి పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. వారిని ఓ కంట కనిపెట్టాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయకపోగా వారిని సమర్థించేలా మాట్లాడేవారి నేరమయ ఆలోచనలను ప్రజలంతా గమనించాలని సూచించారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోవద్దని గుర్తు చేశారు పవన్.

## విశాఖలో రికార్డుల యోగ

విశాఖపట్టణం, జూన్ 20,చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025కు ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 26 కిలోమీటర్లు పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 28 మందికి జరిమానా, జైలు శిక్షలు.

**రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తికి 3 వేల జరిమానా, 10 రోజుల జైలు శిక్ష.**

**మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త.**

**వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**




**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 28 మంది మందుబాబులు పట్టుబడుగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 28 మంది మందుబాబులకు జైలు శిక్షలు, జరిమానాల విధిస్తూ వేములవాడ మెజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

జైలు శిక్ష, జరిమానా పడిన వారి వివరాలు.

1),13 మందికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల జరిమానా.

2) ఒక వ్యక్తి రెండు సార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన దానికి అతనికి 3000 రూపాయల జరిమానా మరియు పది రోజుల జైలు శిక్ష.

3) ముగ్గురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు మరియు మూడు రోజుల జైలు శిక్ష.

4) ఒక వ్యక్తికి మూడు వేల రూపాయల ఫైన్ మరియు ఐదు రోజుల జైలు శిక్ష.

5) ఆరుగురికి ఒక్కొక్కరికి 4000 రూపాయల జరిమానా మరియు నాలుగు రోజుల జైలు శిక్ష.

6) నలుగురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల జరిమానా మరియు రెండు రోజుల జైలు శిక్ష.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లిదండ్రులు లేదా, కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుపడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయి అని ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు 100 శాతం గ్రౌండింగ్ చూపించాలి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 20:** మేడ్చల్ జిల్లాకు మంజూరైన 1,409 ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ను నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లు ఇంటింటా తిరిగి గ్రౌండింగ్ జరిపించాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ఆ శాఖ అధికారులతో సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాకు మంజూరైన ఇళ్లను 10 రోజుల్లోగా వంద శాతం గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, జిల్లాకు 1409 ఇళ్లు మంజూరు కాగా అందులో 516 ఇళ్లు ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరిగాయని, ఇంకా 900 ఇళ్లు గ్రౌండింగ్ కావాల్సి ఉందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ మూర్తి కలెక్టర్ కు వివరించగా, కలెక్టర్ స్పందిస్తూ, గ్రౌండింగ్ కు మిగిలిన 900 ఇళ్లను 8 మంది ఏ.ఈ లు ఒక్కొక్కరికీ 125 ఇళ్ల చొప్పున బాధ్యత ఇచ్చి ఇంటింటికి తిరిగి వచ్చే వారంలోగా గ్రౌండింగ్ జరిపించేలా చూడాలని ఆదేశించారు. అలాగే, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న , స్థానిక కోటా కు సంబంధించిన వెయ్యి 2 - బి.హెచ్.కే ఇళ్లను కూడా ఎల్ - 2 జాబితాలో ఉన్న వారికి కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, డబ్బులు లేక ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం చేయలేక పోతున్న వారికి మహిళా సంఘాలలో చేర్పించి, వారికి లక్ష రూపాయల రుణాలు మంజూరు చేర్పించడం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకునేలా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మను చౌదరి గృహ నిర్మాణ సంస్థ అధికారులు లబ్ధిదారులు, ఇంజనీర్లకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్త, జిల్లా హౌసింగ్ పీ.డీ రమణ మూర్తి లు,డి ఇ లు,ఎయి ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమణల నుండి కాపాడాలి

## జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 20:** జిల్లాలోని ప్రభుత్వ భూములను గుర్తించి ఆక్రమణల నుండి కాపాడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లకు సూచించారు.

శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ లోరెవెన్యూ భూసమస్యల పై జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. మండలాల వారీగా భూ సమస్యల పై వివరంగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల భూ వివాదాం, ఆక్రమణలకు గురైన సమస్యల పై కోర్టులో ఉన్న కేసులు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నవని వివరంగా విచారించారు. ఒక్కొక్క కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తహసీల్దార్లతో అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలను, సూచనలకు కలెక్టరు అధికారులకు అందించారు.

ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసంతో నూతన విద్యా సంవత్సరానికి ఘన స్వాగతం.







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ లోని తిప్పాపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ విద్యా సంవత్సరానికి ఓ పూర్ణ సద్బుద్ధితో కూడిన ఆరంభం లభించింది. మొదటి తరగతిలో ఈ సంవత్సరం 13 మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో అభివృద్ధి పరచడం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడడం తమ ప్రధాన లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అక్షరాలను నేర్చుకునే ప్రమాణానికి తొలి అడుగులు వేయగా వారిని ఆశీర్వదించేందుకు పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి బన్నాజీ ఉపాధ్యాయులు అందర్నీ పేరుపేరునాభినందించారు. పిల్లల్లో విద్యా చైతన్యం పెంపొందించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, అమరేశ్వరి, పద్మ, వనజా తదిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థాయి విద్యాభివృద్ధికి చక్కటి ఉదాహరణగా నిలిచింది.

# సొంత ఖర్చులతో మొరంతో రహదారి ఏర్పాటు

## యువ నాయకుడు మద్దుల ప్రశాంత్



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 20** రుగాలం కష్టపడి శ్రమించే రైతన్నలు ప్రతినిత్యం పంట పొలాలకు వెళ్లేందుకు బురదమయమైన మార్గము గుండా వెళుతుండడంతో వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ ముందడుగు వేశాడు. వీణవంక మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు. ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురదమయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్ వెంకట్ రెడ్డి సమ్మిరెడ్డి కోమల్ రెడ్డి సంపత్ రాజిరెడ్డి కుమార్ కొండల్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు



# శ్రీసిటీకి మెరుగైన విద్యుత్ సరఫరా

## ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు




తిరుపతి, జూన్ 20 : సత్యవేడు సెజ్ పరిధిలోని శ్రీసిటీకి మెరుగైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామనిఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. శ్రీసిటీలోని విద్యుత్ విభాగపు అధికారులతో ఎపీఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా పరిశ్రమలకు 24 గంటలూ విద్యుత్ సరఫరాను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. శ్రీసిటీలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం బ్రేకర్స్ నిర్వహణా పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. విద్యుత్ అంతరాయాలను నిరోధించేందుకు వీలుగా కొత్త రిలేస్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇక పరిశ్రమ పరిధిలో అంతర్గత విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకున్నట్లయితే అంతరాయాలను పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అవకాశం వుంటుందన్నారు. అంతర్గత విద్యుత్ సమస్యల అంశాన్ని ఎపిఎస్పిడిసిఎల్ అధికారుల దృష్టికి కూడా తీసుకురావడం ద్వారా సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ డిఎస్ వరకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సురేంద్ర నాయుడు, డివిజనల్ ఇంజనీర్లు ఎన్. దేవాశీర్వాదం, పి. రవికుమార్, ఎపిట్రాన్స్కో డైరెక్టర్ జెవి రావు, చీఫ్ ఇంజనీర్ డివి కిషోర్ కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్, శ్రీసిటీ జనరల్ మేనేజర్ డి. నరసింహరెడ్డి. శ్రీసిటీ విద్యుత్ విభాగపు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో నేటి నుంచి

## భక్తులకు స్వామివారి హారతి, జలసంప్రోక్షణ

యాదాద్రి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దర్శించుకునే భక్తులకు శుక్రవారం నుంచి హారతితో పాటు జలసం ప్రోక్షణ నిర్వహించనున్నట్లు ఈవో వెంకట్రావు వెల్లడించారు. గురువారం ఆలయ అర్చకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన భక్తులను మాత్రమే గర్భాలయంలోకి అనుమతించే నిబంధన కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు. శని, ఆదివారాలు, పర్వదినాల్లో వీఐపీల ద్వారా వచ్చే సిఫార్సు లేఖలను అనుమతించబోమని, మిగతా రోజుల్లో మాత్రం తిరుపతి దేవస్థానం తరహాలో ప్రతి ఒక్కరికి టికెట్ ద్వారానే దర్శనం కల్పిస్తామని తెలిపారు.

## ప్రమాదం పొంచి ఉంది.... మొద్దు నిద్ర వీడండి సారు

### ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం



**ప్రజాబలం ప్రత్యేక కథనం... 2 అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జూన్ 20 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా, సింగూరు ప్రాజెక్టుకు, దిగువ బాగాన ఉన్నటువంటి బ్రిడ్జికి, ఒకవైపు సైడ్ రైలింగ్ కూలిపోయింది, అది గమనించిన (ప్రజాబలం ప్రతినిధి, ఆదమరిస్తే అనంత లోకాలకు అను శీర్షిక) సోమవారం నాడు ప్రత్యేక కథనం వచ్చినప్పటికీ, అధికారుల స్పందన కరువైంది, వర్షాకాలం కావడంతో హైదరాబాద్ మరియు ఇతర చుట్టూ పక్కల పర్యాటకుల తాకిడి ఎక్కువ ఉంటుంది, సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తినప్పుడు, పర్యాటకులు నిలబడి చూసే ప్రాంతంలో, బ్రిడ్జి సైడ్ రైలింగ్ దాదాపు రెండు మీటర్ల మేర కూలిపోయింది, చిన్నపిల్లలు తొంగి చూస్తే నీళ్లలో పడిపోయే ప్రమాదం ఎక్కువ ఉంది, ప్రతి సంవత్సరం ప్రాజెక్టు దగ్గర ఏదో రకంగా ప్రాణాలు పోతున్న, ప్రస్తుతం రైలింగ్ కూలిపోయిన పట్టించుకునే నాధుడు లేకపోవడంతో, ప్రజలు అధికారుల మీద మండిపడుతున్నారు, ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదం,ప్రాణనష్టం జరగకముందే, ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి అధికారులు, మొద్దు నిద్ర విడి ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.....

## ఉచిత కంటి వైద్య శిబిరం

### దామోదర్ రాజనర్సింహ త్రిష మణికంఠ పేరున వైద్య శిబిరం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 20 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం మండల పరిధిలోగల, గొల్ల కుంటతండా, గ్రామంలో మానవ శరీరంలో అతి ముఖ్యమైన అవయవం కంటి చూపు, అలాంటి కంటి చూపును అతి జాగ్రత్తగా కాపాడుకోవాలని, వైద్యులు సూచించారు, అల్లాదుర్గం మండలంలోని గొల్లకుంటతాండ గ్రామ పంచాయతీలో, క్లియర్ విజన్ కంటి ఆసుపత్రి, సంగారెడ్డి, వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు, కంటికి సంబంధించిన ఎలాంటి సమస్యకైనా, చక్కటి పరిష్కారం లభిస్తుందని, డాక్టర్ అమీర్, కంటి నిపుణులు తెలిపారు, ప్రజలందరూ పాల్గొని,ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్, డాక్టర్ జాన్ సాయి మార్కెటింగ్ మహమ్మద్ అలీ, ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రియాంక, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అలిన్ భాష, గొల్ల కుంటతండా గ్రామ మాజీ సర్పంచ్, రాథోడ్ సోనీ శివరాం, జయపాల్ నాయక్, శంకర్ నాయక్, బాలు,సుభాష్, సంతోష్, నాయక్, తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....

## రెస్క్యూ సూపరిండెంట్ రాజేందర్ రెడ్డిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 20** :రామగుండం డివిజన్ మైన్స్ రెస్క్యూ కార్యాలయంలో మైన్స్ రెస్క్యూ సూపరింటెండెంట్ గా రాజేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా శుక్రవారం మందమర్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ రెడ్డిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి లక్ష్మణ్ (రెస్క్యూ ఎం.వి డ్రైవర్) మంద తిరుమల్ రెడ్డి, ఎర్ర రాజు, రాచర్ల గణేష్, రాయబారపు కిరణ్ లు పాల్గొన్నారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో చేరుటకు స్పాట్ అడ్మిషన్ ప్రారంభం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 :** మహాత్మ జ్యోతి బాఫూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (పురుషులు) మంచిర్యాల 2025- 2026 విద్యా సంవత్సరానికి మంచిర్యాల లో గల మహాత్మ జ్యోతిబాఫూలే (పురుషుల) గురుకుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ సేరు శ్రీధర్ తెలిపారు.ఇంటర్మీడియట్ అర్హత పొందిన విద్యార్థులు జూన్ 20 నుంచి 24వ తేదీ వరకు లక్షెట్టిపేట లోని మహాత్మా జ్యోతి బాఫూలే కళాశాల లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.వివిధ కోర్సులలో ఉన్న ఖాళీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బట్టు విజయ్ కుమార్ తెలిపారు.విద్యార్థులకు ఉచిత భోజనం వసతితో పాటు యూనిఫామ్,టెక్ట్స్ బుక్స్,నోట్ పుస్తకాలు,షూస్,ట్రాక్ షూట్,బెడ్ షీట్స్ అందజేస్తామని తెలిపారు. మరింత సమాచారం కోసం , 9505520097, 9603705803 నెంబర్ల కు సంప్రదించాలన్నారు.

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసిన రివల్యూషన్ యూత్

### మునీర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 20:**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్ ఉపాధ్యక్షుడు అక్బర్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణను రామగుండంలో వీరు కలిసారు. ఈసందర్భంగా ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయులు ఎం.డి మునీర్ విగ్రహంను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సింగరేణి గని కార్మికులకు అందించే అవార్డులను మునీర్ పేరిట అందించాలని కోరారు. అలాగే కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యల పై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ అధ్వర్యంలో అందించాలని కోరారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని, మునీర్ విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కోల్ బెల్ట్ లో మునీర్ అబిమానులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అనిల్ భగత్ అక్బర్ లు తెలిపారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ మునీర్ తో తమ కుటుంబానికి మూడు తరాలుగా అనుబంధం ఉందని కాకా మునీర్ ను బేటా అంటూ సంబోధించేవారని గుర్తుచేసుకున్నారు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మునీర్ ఎంతో శ్రమించారని తన జీవితం మొత్తం త్యాగల దారిలో సాగిందని నల్ల నేల సింగరేణి నుండి ఢిల్లీ నోయిడా న్యూయార్క్ వరకు అంతర్జాతీయ అంశాలు పై అక్షరాలను సంధించి పాఠకులకు కనువిప్పు కలిగించారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల యోగక్షేమాల కోసం నిత్యం పరితపించే మునీర్ లేకపోవడం ప్రజలకు మాత్రమే కాదు తమకు వ్యక్తిగతంగా తీరని లోటు అని మునీర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని అలాగే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. యూత్ సభ్యులు పొట్నూరి వంశీకృష్ణ, వాసిం, మాజీ కౌన్సిలర్ సుధాకర్, శ్రీనాథ్, గణేష్ తదితరులు ఉన్నారు.

## నిధులు కేటాయించినా రంగథాముని చెరువు అభివృద్ధి లో జాప్యం

### ఎందుకు..మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 20** :కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావుతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ముందుగా కాముని చెరువు సుందరీకరణ పనులను స్వయంగా పరిశీలించి అవసరమైతే హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని సేకరించి అత్యంత సుంద రీకరణంగా తీర్చిదిద్దాలని కబ్జా అవుతున్న స్థలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే బతుకమ్మ కుంటలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు అనంతరం రంగదాముని (ఐడియల్) చెరువు వద్ద ఆ ప్రాంతాన్ని అంతటినీ పరిశీలించి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 19 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి సుందరీకరణ పనులు చేపట్టామని ఇందులో భాగంగానే ఇప్పటికే అత్యంత సుందరంగా కొంత ప్రాంతాన్ని తీర్చిదిద్దామని దాన్ని కూడా కనీసం పట్టించుకున్న పాపాన పోవట్లేదని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మిగిలిన అసంపూర్తిగా ఉన్న పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. అనంతరం వివేక్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు, అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యుల అందించిన వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను సంబంధిత అధికారులకు అందించారు శక్తి నగర్, హబీబ్ నగర్, రోడ్ నెంబర్ వన్ వద్ద త్వరలోనే డ్రైనేజ్ సమస్య పూర్తి చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. సేవాలాల్ నగర్ లోని సిసి రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ నేపద్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బాలాజీ నగర్ లో నూతన ధోభీ ఘాట్ కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అలాగే వీధిలైట్లు ఒక నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిధులు కొరత ఉంటే తనకు తెలపాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాలు బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ,అన్ని విభాగాల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఐ.ఎన్.టి.యూ.సి యూత్ వింగ్ బలోపేతం

### -ఐఎన్టీయూసీ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరుముల్ల రాజు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 20:**సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సమావేశాన్ని శుక్రవారం స్థానిక ఐ. ఎన్.టి.యూ.సి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, ఐ ఎన్ టి యు సి యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు జెసి డా. ఆరుముళ్ళ రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ యూత్ వింగ్ విభాగం భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా యువతలో కార్మిక హక్కులపై అవగాహన పెంపొందించేందుకు సంఘటిత శక్తితో యూనియన్‌ను బలోపేతం చేసేందుకు కార్యచరణ రూపొందించారు. సమస్యల పరిష్కారానికి పోరాటాత్మక కార్యాచరణ చేపట్టేందుకు ఐ ఎన్ టి యు సి యూత్ వింగ్ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని ఆరుముళ్ళ రాజు తెలిపారు.

ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు యువతే మార్గదర్శకులు కావాలని యువ నాయకులను ప్రోత్సహిస్థామన్నారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్, అనిల్ కుమార్ పలువురు యువ నాయకులు హాజరై తమ మద్దతును ప్రకటించారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 20 : పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై డి.సి.పి.భాస్కర్,జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల,బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు,హరికృష్ణ,జిల్లా ఆబ్కారీ-మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్,జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు వెంకటేశ్వర్లు,రవికుమార్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల ఉత్పత్తి,రవాణా, విక్రయం,వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు,గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు,వ్యాసరచన, చిత్రలేఖనం,క్లబ్ల ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ నెల 26న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 21న యోగా డేలో భాగంగా "సే నో టు డ్రగ్స్ - సే ఎస్ టు యోగా" నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన శిబిరాలు నిర్వహించాలని,22న హైరిస్క్ జోన్స్,పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు,23వ తేదీన మొక్కలు నాటడం,24, 25 తేదీలలో విద్యార్థినీ, విద్యార్థులు,యువతను భాగస్వామ్యులను చేస్తూ అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.26వ తేదీన జిల్లా స్థాయిలో మిషన్ పరివర్తన స్టాల్స్ ఏర్పాటు,రాజకీయ నాయకులు, విద్యార్థులు సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించి జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా చేపట్టే కార్యక్రమాల సంబంధిత ఫొటోలు,వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని,విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని,ఇన్-పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని,మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్,ఐ.టి.ఐ.డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ,విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని,గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహరీ,కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆబ్కారీ-మద్యనిషేధ శాఖ ఆధ్వర్యంలో 409 కేసులు నమోదు కాగా 334 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, బెల్టాపులు,గుడుంబా స్థావరాలపై పోలీసులు,రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని,అకస్మాత్తుగా కార్డన్ సర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం,గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు.మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు.అనంతరం కార్యక్రమం సంబంధిత కరపత్రాలు,గోడప్రతులను ఆవిష్కరించారు. డి.సి.పి. మాట్లాడుతూ...జిల్లాలో నమోదైన మాదకద్రవ్యాల సంబంధించి 2025 సంవత్సరంలో 33 కేసులు నమోదు కాగా 114 మంది అరెస్టు అయ్యారని, మాదకద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని తెలిపారు.ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ప్రధానంగా డ్రగ్స్ ఉత్పత్తి,రవాణాను అరికట్టడంలో టాస్క్ఫోర్స్ బృందాల ద్వారా చెక్పోస్ట వద్ద విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ జిల్లాలోని మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సరైన అనుమతులు లేని దుకాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన లేకుండా మందులువిక్రయించకుండాచర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శభాష్ పల్లి మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు.

## 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం.

## శభాష్ పల్లి మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నేతల ఆకాంక్ష.

## నంది కమాన్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు.





వేములవాడ టౌన్,( ప్రజాబలం ), వేములవాడ అర్బన్ మండలం కాంగ్రెస్ నాయకుల సమక్షంలో శభాష్ పల్లి తాజా మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్ జన్మదిన వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నంది కమాన్ వద్ద పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరిపారు. జన్మ దినమును పురస్కరించుకొని సామాజిక సేవలో భాగంగా 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పండుగ ప్రదీప్ సామాజిక సేవ పట్ల చూపుతున్న నిబద్ధత అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో రాజన్న దయతో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, అష్టైశ్వర్యాలు ఆయనకు సిద్ధించి ప్రజలకు సేవ చేయాలని ఆశిస్తున్నామని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం రాజు, నాయకులు ఊరడి రామ్ రెడ్డి, శ్రీనివాసరావు, రాజిరెడ్డి, సుదర్శన్, ఎర్రం సత్తయ్య, బోనాల రమేష్, బొమ్మ తిరుపతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా రైతు భరోసా

ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 20:రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతకు అండగా ఉంటూ ఆర్థిక చేయూతను నందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4624 మంది రైతుల ఖాతాలలో 3.18 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

## -ఇద్దరు నిందితుల అరెస్ట్

## నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## -పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 20:మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేని నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా రైతులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు, మందమర్రి పోలీసు సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ ముత్యం తిరుపతిలతో కూడిన బృందం ఊరు మందమర్రి గ్రామ సమీపంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తనిఖీలు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు మందమర్రి ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు.

శుక్రవారం మినీ ట్యాంకు బండ్ వద్ద తనిఖీలు చేస్తున్న సమయంలో, ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా, వారి వద్ద ఎలాంటి పత్రాలు, బిల్లులు, లేబుల్స్ లేని 40 కిలోల నకిలీ పత్తి విత్తనాల బస్తాను గుర్తించడం జరిగిందన్నారు. సుమారు రూ 1 లక్ష విలువ గల నకిలీ విత్తనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన నిందితులను మందమర్రి మండలంలోని బురదగూడెం గ్రామానికి చెందిన ముప్వ గౌతమ్, ముంద్రు మణి గా గుర్తించామన్నారు. విచారణలో వీరు నకిలీ విత్తనాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు అంగీకరించారన్నారు.

మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నకిలీ విత్తనాలను పట్టుకున్న మందమర్రి పోలీస్ బృందాన్ని, ముఖ్యంగా ఏఎస్ఐ కె. మల్లేష్, కానిస్టేబుళ్లు జె. విశ్వనాథ్, సురేందర్, చైతన్య కుమార్ లను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు, రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించిన తీరును ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ రైతాంగానికి ఈ క్రింది సూచనలు చేసారు. పత్తి విత్తనాలను ప్రభుత్వం గుర్తించిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్‌పై లాట్ నంబర్, కాలపరిమితి వంటి వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఎవరైనా తక్కువ ధరకు లూజు విత్తనాలు అమ్ముతామని వస్తే, వారిని నమ్మవద్దన్నారు. అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని రైతులను కోరారు.

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్.

## వేములవాడ పట్టణంలో మినీ స్టేడియం పరిశీలన.

వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ పట్టణంలో మినీ స్టేడియంను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. వేములవాడ ప్రాంతం అనేకమంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపెల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఎల్లప్పుడు క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు జిల్లా పరిధిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నరు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.



ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ తను స్పోర్ట్స్ చైర్మన్ గా నియమాకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గంలో మినీ స్టేడియం నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారని, ఆయన కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి. గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. వారి 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 11 నెలలలోనే 800 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాలలో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయనున్నట్లు తెలిపారు. బనకచర్ల పాపం బి ఆర్ఎస్ ప్రభుత్వానిదని రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోదావరి జలాల వాటా విషయంలో అడ్డుకున్నది తామే అన్నారు.

అబద్ధాలు ఆడడంలో హరీష్ రావు దిట్ట. ప్రజలను తికమక పెడుతున్నారు. వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బనకచర్ల పాపం ఆనాటి కేసిఆర్ దని 2016 సంవత్సరంలో కేంద్రంలో అపెక్స్ కమిటీ సమావేశానికి హాజరైంది కెసిఆర్, హరీష్ రావులే అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని అన్నది అబద్ధమా అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్, జగన్మోహన్ రెడ్డిలు గోదావరి జలాల విషయమై నాలుగు సార్లు సమావేశం ఏర్పాటు చేసి, గోదావరి జలాలను తీసుకెళ్లాలని చెప్పింది వాస్తవం కాదా అన్నారు.968 టీఎంసీలు గోదావరి జలాలు మా వాటా మాకు రావాలన్నారు.

కాళేశ్వరం ను కేవలం ఏటీఎం గా వాడుకొని, కాళేశ్వరం తో వారి కుటుంబ బాగుపడింది నీ కాళేశ్వరం ప్రాజెక్టు చుక్కనీరు వాడకుండానే దేశంలో అత్యధికంగా మన రాష్ట్రంలో మంచి పంటలు పండినాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై బిజెపి వైఖరి పై కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ ఎంపీ అరవింద్ కి బహిరంగ సవాల్ ముత్తినేని వీరయ్య

## రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం పెటిక కుల కార్పొరేషన్ సాధకులు




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**బీజేపీ ఎంపీ అరవింద్ కి బహిరంగ సవాల్... వికలాంగుల సంక్షేమం పై బహిరంగ చర్చ కి రా! తేల్చుకుందాం... కేంద్రం లో ఉన్న బీజేపీ ఏమి చేసిందో... కాంగ్రెస్ ఏమి చేసిందో....

బీజేపీఎంపీ అరవింద్ కి & బీజేపీ కకు ముత్తినేని వీరయ్య సూటి ప్రశ్నలు. గత 10 ఏళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వికలాంగులను. ఎంత అన్యాయం చేసిందో మీకు ఆధారాలతో సహా చూపిస్తాను.

కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం వికలాంగుల కి ఇస్తున్న పెన్షన్ ఎంతో తెలుసా? నీకు కేవలం 300 అది కూడా దేశం లో ఉన్న వికలాంగుల లో 1%మందికి కూడా ఇవ్వడం లేదు.... నీకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం ఇస్తున్న పెన్షన్ కనీసం 3000కి పెంచమని చెప్పు

1) నేషనల్ ట్రస్ట్ కి చైర్మన్ ని పెట్టలేదు.

2) వికలాంగుల యాక్ట్ కి కమిషనర్ను నియమించలేదు.

3) కేంద్ర సర్వీస్ ఉద్యోగాలకి వికలాంగులు పనికిరారని చట్టం చేశారు.

4) 9 జాతీయ వికలాంగుల సంస్థలని నాలుగు జాతీయ సంస్థలుగా విలీనం చేశారు

.5) ఒక్క జాతీయ సంస్థలలో కూడా నియమాకం చేయలేదు.

6) వికలాంగుల హక్కుల చట్టం సెక్షన్ 89, 92, 93 లను ఎత్తి వేయడానికి ప్రయత్నం చేశారు

.7) ఎంపీ నిధులు లో వికలాంగ నిధులు ఖర్చు చేయలేదు.

8) గత పది ఏళ్ల బడ్జెట్లో వికలాంగుల నిధులు ఖర్చు చేయలేదు.

9) 2017 మానసిక వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం జిల్లా కో వికలాంగుల కేంద్రం ఏర్పాటు చేయాలి కానీ బిజెపి చేయకపోవడం హైదరాబాదులో ఆరంగర్ లో ఉన్న మానసిక వికలాంగుల కేంద్రాన్ని ఎత్తేసే ప్రయత్నం చేశారు.

ఇలా ఎన్నో అన్యాయాలు చేస్తూ వికలాంగులను తీవ్రంగా మోసం చేసిన బీజేపీ

2023 తెలంగాణ అసెంబ్లీ ఎల0%వైకల్యం కే ఉచిత పరికరాలు (ట్రై మోటారైజ్డ్ స్కూటర్లు..... ఇతరత్రా పరికరాలు) అందించేలా %+ూ చీూ% 89తో పాటు వికలాంగుల ను వికలాంగులు పెండ్లి చేసుకుంటే లక్ష రూపాయలు అదనపు ప్రోత్సాహకం ఇవ్వాలని ఉత్తర్వులు ఇవ్వడం మొదటిసారి జరిగింది అని దీనితోనే వికలాంగుల సంక్షేమ ము లో తెలంగాణ లో స్వర్ణ యుగం ప్రారంభమైంది అని అన్నారు .... దమ్ముంటే అరవింద్ కేంద్రం లో %�Gది%బీజేపీ పాలిత రాష్ట్రం లలో అమలు చేయించి మాట్లాడు

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో

1)వికలాంగుల కి ఉన్నత విద్య లో 5%రిజర్వేషన్

2) కోర్టు ఉద్యోగాల లో 5%రిజర్వేషన్

3) నిరుద్యోగులు కి ప్రత్యేక జాబ్ పోర్టల్ ను

4) వికలాంగుల సహకార సంస్థ లో వికలాంగ ఉద్యోగులు కి 15 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న 2010,2015,2020%లా=జ% నీ

5) హైదరాబాద్ జిల్లాలో 7 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న 18 మంది వికలాంగుల కి బ్యాక్ లాగ్ ఉద్యోగాలను

6) 40% వైకల్యం బెంచ్ మార్క్ వైకల్యం కే వికలాంగుల ఉచిత పరికరాల తో పాటు అనేక పరికరాల్లో అర్హతల సడలింపు తో పాటు స్వయం సమృద్ధి సాధించేలా బిజినెస్ వెహికల్స్ నీ

7) వికలాంగుల ను వికలాంగులు పెండ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మి తో పాటు అదనంగా లక్ష రూపాయలు ప్రోత్సాహం నీ

8) ఇందిరమ్మ ఇళ్ల లో 5%రిజర్వేషన్

9) రాజీవ్ యువ వికాసం లో 5%రిజర్వేషన్

10) అన్ని పోలీస్ స్టేషన్లలో పకడ్బందీగా వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం రక్షణ కల్పించేలా ఉత్తర్వులతో

పాటు ఇప్పటికే అనేక అంశాల్లో వికలాంగుల సంక్షేమం కోసం జీఓ లు ఇచ్చి అమలు చేస్తున్నామని అన్నారు

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు వికలాంగుల సంక్షేమ ము లో అభివృద్ధి ప్రదాత అన్నారు...... గతం లో వికలాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన అన్ని విషయాలు చెపితే అరవింద్ నీ నోట మాటకూడా రాదు

ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రటరీ చారి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దేశ గాని సతీశ్ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సిరిగిరి రజినీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్యపాగ సురేష్, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులుపరమేష్, జోకు స్వామీ తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదిపై దాడికి నిరసనగా వేములవాడలో కోర్టు విధుల బహిష్కరణ.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన న్యాయవాదులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ కోశాధికారి పి. నారాయణ ను కొంతమంది వ్యక్తులు కిడ్నాప్ చేసి అమానుషంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, కిషోర్ రావు, పురుషోత్తం, పెంట రాజు, వేముల సుధాకర్ రెడ్డి, పర్లపల్లి అంజయ్య, నక్క దివాకర్, పిల్లి మధు, జంగం అంజయ్య, మాదాసు దేవయ్య, కమటం అంజయ్య, గోగికారి శ్రీనివాస్, నాగుల సంపత్, గొంటి శంకర్, సుంకపాక నవీన్, నడిగట్ల హరికృష్ణ, బీమా మహేష్, కనికరపు శ్రీనివాస్, జెట్టి శేఖర్, మారు మొఖం అనిల్ కుమార్, పొత్తూరు మల్లేష్, గుజ్జే మనోహర్, వడ్లకొండ శ్రీకాంత్, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా అనాధాశ్రమానికి లక్ష విరాళం అందజేసిన... టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్




**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 20 :**సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి చేయగలిగినంత కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు మూసాపేట హెచ్పి రోడ్ లోని సాయి సేవా సంఘం ఆహ్వానం మేరకు అనాధ పిల్లల ఆశ్రమంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు,కళలు, వివిధ నృత్యాల్లో తమ ప్రతిభ పాటవాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ చిన్నారుల క్రమశిక్షణ అహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సాయి సేవా సంఘం చిన్నారులను తీర్చిదిద్దుతున్న విధానాన్ని రమేష్ అభినందించారు. అనాధ పిల్లల పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పరిస్థితులపై చెల్లించిన రమేష్ తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అప్పటికప్పుడే ప్రకటించారు. దీనిపై ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. వారు రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ ప్రతినిధులు ప్రదీప్, అరుణ, సుశీల, నాయకులు లక్ష్మయ్య, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.


వీరి ఇరువురికి ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు.

కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వాదం చేశారు.

ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డిని చైర్మన్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ ఈవో రాధాబాయి.

## రాజన్న అనుబంధ ఆలయాలను సందర్శించిన ఈవో రాధాబాయి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయాలైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంను, భీమేశ్వర స్వామి ఆలయంను, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాలను శుక్రవారం రోజున రాజన్న ఆలయ ఈవో రాధా బాయ్ సందర్శించి, బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో రాబోయే ఆషాడ మాసం వేములవాడ పట్టణంలోని వివిధ కుల సంఘాలు జరుపబోయే బోనాల పండుగ జాతర ఏర్పాట్లను, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాన అధికారి గోవిందు అశోక్ కుమార్, అనుబంధాలయాల పర్యవేక్షకులు వి. వెంకట ప్రసాద్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన చేద్దాం....

### జూన్ 20-26 వరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలు.

### జిల్లాలో మాదక ద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి అన్ని శాఖలు కలిసి పనిచేయాలి.

### అదనపు. ఎస్పీ ఎ. సంజీవరావ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం శుక్రవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని అదనపు. ఎస్పీ ఎ. సంజీవరావ్ తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 20-26 జూన్ వరకు వారోత్సవాలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం,అక్రమ రవాణా కు వ్యతిరేకంగా అన్ని శాఖలు కలిసి పని చేయాలని అన్నారు. విధ్యా సంస్థలలో, ఇతర పని ప్రాంతాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, వాటి వలన జరిగే అనార్థల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు వారం రోజుల పాటు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్నీ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సూచించారు,ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్.డి.ఓ రవిందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి వెంకరేశ్వర్లు, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావ్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ లు, ఉద్యాణవన శాఖ, మున్సిపల్ శాఖకు చేందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ ఎక్కిన తాగుబోతు.. అందరూ చూస్తుండగానే.. కరెంట్ షాక్.. కాలు కట్..

నల్లగొండ పెద్దవూర మండలం, చింతపల్లి తండా లో మద్యం మత్తులో ఓ వ్యక్తి ఏకంగా కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఎక్కి హల్చల్ చేశాడు. గ్రామానికి చెందిన.. జాతావత్ ప్రదీప్ అనే యువకుడు, మద్యం మత్తులో గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వచ్చాడు. అందరూ చూస్తుండగానే చకచకా ట్రాన్స్ఫార్మర్ పైకి ఎక్కి కూర్చున్నాడు. అక్కడున్న వారంతా ట్రాన్స్ఫార్మర్ దిగమని ఎంత బ్రతిమిలాడినా వినలేదు. చుట్టుపక్కల ఉన్నవారు వెళ్లి రైస్ మిల్ బయట ఉన్న ట్రాన్స్ఫార్మర్ బందు చేద్దాం అనే లోపే.. ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ సరఫరా చేసే 11 కెవి వైర్లను పట్టుకున్నాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన యువకుడిని సమీపంలోని తులసి హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స అందించి అక్కడినుంచి . హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. యువకుడు ఎడమ కాలు పూర్తిగా కాలిపోవడంతో కాలు సగభాగం తొలగించినట్లు తెలుస్తుంది. ఈ సంఘటన అక్కడున్న వారిని షాక్ కు గురిచేసింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com